ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 178, పేజీలు : 10+4 వెల : 6.50

**ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక** 2లో

**సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ**

# పొంగుతున్న వాగులు, నదులు


అయితవరం వద్ద జాతీయరహదారిపై వరద ప్రవాహం

## జనజీవనం అస్తవ్యస్తం
## ఇంద్రకీలాద్రి వద్ద రోడ్డుపైకి జారిపడ్డ కొండచరియలు
## దారులన్నీ యేరులే
## నందిగామ 65వ జాతీయ రహదారిపైకి పొంగి ప్రవహిస్తున్న మున్నేరు, స్తంభించిన రవాణా

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తునే ఉన్నాయి.పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, నదులుపొంగి ప్రవహిస్తున్నాయి.వరద నీరు రోడ్లపై వచ్చి చేరడంతో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రాక పోకలు నిలిచిపోయాయి.వరి నారు మళ్లు నీటి మునిగాయి,లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు భారీగా చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు ఇళ్ళలోకి చేరింది.కొన్ని చోట్లు చెట్లు నెలకులాయి.ఈ పరిస్ధితుల్లో వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ప్రభుత్వం వర్షప్రభావం తీవ్రంగా ఉన్న జిల్లాల్లో పాఠశాలలకు,కళాశాలకు గురు, శుక్రవారాలు సెలవులు ప్రకటించారు. రాష్టంలో ఆరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం అధికంగా ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆ శాఖ తెలిపినట్లు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అల్లూరు సీతారామరాజు, పశ్చిమ గోదావరి తీర ప్రాంత పశ్చిమ గోదావరి,బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.తూర్పుగోదావరి,కాకినాడ,అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అనకాపల్లి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి. వైఎస్సార్ కడప జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి.ఇదే సందర్భంలో గంటలకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎగువ పశ్చిమగోదావరి జిల్లా రేపు కుడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

దక్షిణ ఒడిశా- ఉత్తరాంధ్రను అనుకుని స్థిరంగా తీవ్ర అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. నెమ్మదిగా కదులుతున్నందన రోజంతా భారీ వర్షాలకు అవకాశం ఉంది. ఈ సమయంలో తీరం వెంబడి గాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ శాఖ వివరించింది. సముద్రం అల్లకల్లోల స్థితిలో ఉంటుందని వాతావరణ శాఖ వివరించింది.భారీ వాన విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. దాదాపుగా నగరంలోని అన్ని ప్రధాన దారులన్ని వాననీటితో జలమయంగా మారాయి.వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. విశాఖ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, రాజమహేంద్రవరం, భీమ వరం, మచిలీపట్టణం తదితర నగరాలపై వాన ప్రభావం కన్పించింది.వాన ప్రభావంతో రాష్ట్ర మంతటా జనజీవనం స్ధంభించిందనే చెప్పాలి.రోజు వారి కూలీలు, సామాన్య వ్యాపారులు వానలు కారణంగా ఉపాధి దెబ్బతిని ఇబ్బంది పడ్డారు. వానలు వలన లోతట్టు ప్రాంతాలో ముంపు పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎక్కడిక్కడ అధికారులు సహాయక చర్యలు చేపడుతు న్నారు. ఇక రాష్టంలో వర్షాల ప్రభావం ≫2


ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మకు భారీ వరద

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం


జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్‌కు స్వాగతం చెబుతున్న సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,జులై27,ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ నేడు బాధ్యతలు స్వీకరించను న్నారు. ఇటీవల ఆయనను హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా రాష్టపతి ద్రౌపది ముర్మూ నియమించారు. ఆయన విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేస్తారు. ఆయనతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఈకార్యక్రమా నికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవు ≫2

# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

● విద్యాదీవెన కింద 357 మంది విద్యార్థులకు రూ. 45.53 కోట్లు ● బటన్ నొక్కి జమ చేసిన సిఎం జగన్ ● ప్రపంచంలోని 50 ప్రముఖ వర్సిటీల్లో పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం



కంప్యూటర్ బటన్‌నొక్కి లబ్దిదారుల ఖాతాలకు నిధులను జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్క రణలు తీసుకునిరావడంద్వారా పేదవర్గాలకు చెందిన విద్యార్ధులను ఉన్నత స్థాయి వ్యక్తులుగా,నాయకులుగా తీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. సామాన్య, మధ్యతరగతివర్గాలకు చెందినవిద్యార్ధులకు ప్రపంచం లోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యా లయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోం దన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 357 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో రూ.45.53కోట్లు జమ చేసారు.దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి కుడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ,ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్ని రకాలుగా తోడ్పాటు నిస్తుందన్నారు.వారికి ఒక భరోసా ఇస్తుందన్నారు.విదేశాల్లో ఉన్నత విద్య కోసం అటువంటి మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 367 మంది పిల్లలకు ఫీజులు కింద రూ.45.53 కోట్లు ఇవాళ పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. ఈ పథకాన్ని అత్యంతపారదర్శకంగా ఎక్కడా వివక్ష,లంచాలకుతావులేకుండా అమలు చేస్తున్నా మన్నారు. ఒక్కరికైనా క్యూఎస్‌లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలిచిన టాప్-50 విద్యాసంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చునన్నారు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా, అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుంద న్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు రూ.1.25 కోట్లు వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నామన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు, వారి విమాన చార్జీలు,వీసా చార్జీలు దగ్గర నుంచి మొదలు పెట్టి ప్రతి అడుగులోను వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నామన్నారు.చికాగో విశ్వవిద్యాలయం బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబిఏ రూ.1.32 ≫2

# రియాల్టీ షో 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

**విజయవాడ, జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** స్టార్ మా టీవీ రియాల్టి బిగ్‌బాస్‌కు హైకోర్టు షాకి చ్చింది. ఈ షో విషయంలో చాలా ఘాటైన వ్యాఖ్యలు చేసింది.ఈ రియాల్టీ షోకి ప్రసారం చేసే ముందు సెన్సార్‌షిప్ చేయాల్సిన అవస రాన్ని నొక్కిచెప్పింది.ఎందుకు ఈ ప్రసారాన్ని ముందు సెన్సార్ షిప్ చేయకపోతే ఎలాగని ప్రశ్నించింది.బిగ్‌బాస్ షో ప్రసారం అయ్యాక దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలయ్యే పిటిషన్లు పరిశీలించడం 'పోస్టుమార్టం' వంటిం దని తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బిగ్‌బాస్ షో అశ్లీలతను ప్రోత్సహించేదిగా ఉందంటూ తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచా రణ చేపట్టింది.పిటిషనర్ తరపున న్యాయవాది గండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు. సెన్సార్ లేకుండా షోను ప్రసారం చేస్తున్నారని కోర్టు దృష్టిని తీసుకుని వెళ్లారు.ఇటువంటి కార్యక్రమాలను రాత్రి 11గంట నుంచి తెల్లవారు జాము 5లోపు ప్రసారం చేయాలన్నారు. ఎండే మోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపున సీనియర్ న్యాయవాది ≫2



# పడకేసిన ప్రాజెక్టులు

**కోసాంధ్రలో టిడిపి హాయాంలో ప్రాజెక్టులపై రూ.21,442 కోట్లు**

**నాలుగేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ,4,375 కోట్లే!**

**మీడియా సమావేశంలో చంద్రబాబునాయుడు**

**అమరావతి, జులై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్టంలో సాగునీటి రంగానికి సిఎం జగన్ తీరని ద్రోహం చేశారని, అసమర్ధ సిఎం కారణంగా సాగు నీటి ప్రాజెక్టులు అన్నీ అటకెక్కాయని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శిం చారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి,.. ఇటు గోదావరి, కృష్ణా, పెన్నా నదులతోపాటు మొత్తం రాష్టంలోని 69 నదులలను అనుసం ధానం చేస్తే. ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. కోస్తాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాలో సమా వేశంలో మాట్లాడారు.. ఉత్తరాంధ్రలోని నదుల అనుసంధాన ప్రక్రియే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అని చెప్పారు. వంశధార, నాగావళి కింద చంపా వతి, గోస్తా, శారద, వరాహా, తాండవ, ఏలేరు వంటి అనేక ఉపనదులు ఉన్నాయని, వీటన్నింటిని అనుసంధానానికి టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు వేసిందన్నారు.

వంశధారనుంచి హీరమండలం అక్కడినుంచి నాగా వళిని అనుసంధానించటం ఎక్కటైతే, వంశధార నుంచి నేరుగా వరద కాలువల ద్వారా మహేంద్ర తనయ, బాహుదా నదిని కలపటం, ఉత్తరాంధ్ర లోని అన్నినదుల అనుంసంధాన ప్రక్రియే ఉత్త రాంధ్ర సుజల స్రవంతి అన్నారు. తూర్పుగోదావరి నుంచి విశాఖ పట్నంకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొదలవుతుందన్నారు. రాష్ట్రానికి అత్యంత కీలక మైన పోలవరం ప్రాజెక్టులో భాగమైన పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పూర్తిచేసి ఏలేరుకు నీళ్ల తీసుకొచ్చామన్నారు. గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తీసుకెళితే, ఆ ప్రాంతం మొత్తం సస్యశ్యా మలం అవుతుందన్నారు. నిన్న రాయల ≫2



# ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

## సముద్రంలోకి 12.32 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

**ధవళేశ్వరం,జూలై 27, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉపనదులు శబరి, ఇంద్రావతి, పెన్‌గంగా పొంగిపోర్లు తుండటంతో బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి లంక వాసులను, పరివాహ ప్రాంతాల గ్రామాల వాసులను బెంబేలెత్తిస్తోంది. దాంతో గోదావరి కుడి ఎడమ ఏటిగట్ల వద్ద ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తమ సిబ్బందిని 24 గంటలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆదేశించారు. నదిలో పడవలు, మరబోట్లు, పర్యాటక లాంచీలు, పంటులు రాకపోకలను నిషేధించారు. గోదావరి ఎగువ ప్రాంతాలు గ్రామాల మధ్య వాగులు పొంగిపోర్లు తుండటంతో రహదారులు ఛిద్రమై రాకపోకలు స్తంభించి పోయాయి.

శ్రీరాంసాగర్, కడెం, సింగూరు, సీలేరు, తదితర ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో నిండి జలకళ సంతరించుకోగా మిగులు వరద జలాలను నదిలోనికి విడిచి పెడుతున్నారు. శ్రీరాంసాగర్‌లో ఒక లక్ష 30వేలు క్యూసెక్కులు, కిన్నెరసాని నుంచి 1,80,000 క్యూసెక్కులు గోదావరిలోకి ప్రవేశిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏడు ముంపు మండలాలలోని సుమారు 30 గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నిత్యవసర వస్తువులను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం గోదావరి నుంచి రోజుకు 85 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి నేరుగా కలుస్తోంది. ధవళేశ్వరం వద్ద గురువారం ఉదయం 7గంటలకు 10లక్షల 36వేల 130 క్యూసెక్కులు వరద ప్రవహిస్తూ సముద్రంలోకి చేరుతుంది. అప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి బుధవారం రాత్రి 9గంటల సమయంలో 11.75 అడుగులకు చేరుకుని రెండు గంటలకు ఒక పాయింట్ చొప్పున పెరుగుతూ వస్తుంది. ఎగువ భద్రాచలంలో బుధవారం రాత్రి 11గంటలకు 48 అడుగులకు చేరుకోగా డేంజర్ లెవిల్‌కు 53 అడుగులకు చేరుకోకుండానే నీటిమట్టం తగ్గడం ప్రారంభించింది.

అయితే ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ఉదయం పది లక్షల 36వేల 113 క్యూసెక్కులు, సాయంత్రం 13 లక్షల 50వేల క్యూసెక్కులకు పెరుగుతూ వస్తోంది. శుక్రవారం ఉదయానికి ఈ ఉధృతి స్థిరంగా ఉండి అనంతరం తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటిమట్టాలు స్థిరంగా కొనసాగుతున్నాయి.


భారీవర్షాలకు పొంగుతున్న వాగులు


పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో పొలాల్లోకి చేరిన వర్షపు నీరు

# పొంగుతున్న వాగులు, నదులు

>> మరో రెండు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద ఉరకలేస్తున్న కృష్ణమ్మ**

కృష్ణానది ఉరకలు వేస్తుంది..వరద ఉధృతి పెరగటం ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లను అవసరమైన మేరకు ఎత్తివేసి,దిగువకు నీరు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీబాబు ఆదేశించారు.ఇరిగేషన్ అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.మొత్తం 70గేట్లు కొంత మేరకు ఎత్తివేసారు.లభించిన సమాచారాన్ని అనుసరించి గురువారం సాయంత్రానికి 1.20లక్షల నుంచి 1.60లక్షల కూసెక్కుల వరకు నీరు బ్యారేజీ వద్దకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీకి ఎగువన ఉన్న పాలేరు నుంచి 10,403 కూసెక్కులు, మునేరు(కీసర) నుంచి 92,218 క్యూసెక్యులు,వెలగలేరు నుంచి 3,223 క్యూసెక్కులు బ్యారేజీకి నీరు చేరుతుంది.దీంతో 40 గేట్లును రెండు అడుగులు,30గేట్లును అడుగుమేర పైకి ఎత్తి 80,000 కూసెక్కుల నీటిని దిగువకు సముద్రంలో వదులుతున్నారు.ఎగువన వానలు కురుస్తున్నాయి.దీంతో ఎగువ ప్రాంతాలనుంచినీరు వచ్చిచేరడంతో నదికి నీటి వెల్లువ పెరిగింది.దీనికి తోడు కృష్ణకు ఉపనదులయిన మున్నేరు,కట్టలేరు,వైరాలకు వరద ఉధృతి బాగా వుంది.పెనుగంచిప్రోలు,నందిగామ,కీసరల వద్ద మున్నేరు కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంది.ఇప్పటికే ఏటిపట్టు గ్రామాల పొలాలు ముంపుకు గురయ్యాయి,వీరులపాడు దగ్గరలో కట్టలేరు క్యాజ్‌వేని దాటి ప్రవహించడంతో నందిగామ- వీరులపాడు మండలాల నడుమ,ఖమ్మం జిల్లా మధిర,వీరులపాడు మండలాల నడుమ రవాణా సదుపాయాలు బంద్ అయ్యాయి. ముక్త్యాల, వేదాద్రి, రామన్నపేట,ఏటూరు గ్రామాల హద్దులో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది.ఉపనదుల నీరు.కృష్ణమ్మకు ఎగువ నుంచి వస్తున్న నీరు వేగంగా విజయవాడ ప్రకాశం బ్యారేజీ ప్రాంతానికి చేరుకుంటుంది.

# వినుకొండలో టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల పరస్పర దాడులు

## గాల్లోకి పోలీసుల కాల్పులు

**వినుకొండ (పల్నాడుజిల్లా),జులై27,ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా వినుకొండ పట్టణంలో గురువారం టిడిపి, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వినుకొండ వైఎస్సార్సీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపిస్తూ అందుకు టిడిపి శ్రేణులు చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వివరాల్లోకి వెళితే అక్రమ మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా తెదేపా శ్రేణులు ఉదయం నుంచి ర్యాలీ నిర్వహించాయి.. ఈక్రమంలో ర్యాలీలో పాల్గొన్న పలువురు టిడిపి శ్రేణులపై పోలీసులు కేసులు నమోదుచేశారు.. తమపై అక్రమ కేసులు పెట్టారంటూ మరోసారి టిడిపి శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టాయి.. అదే సమయంలో టిడిపి శ్రేణులకు పోటీగా వైఎస్సార్సీ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది..ఒకరిపై మరొకరు కర్రలు, రాళ్లతోదాడిచేసుకున్నారు.. వైఎస్సార్సీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కారుపై రాళ్లు రువ్వారు.. ఇరువర్గాల దాడిలో 15 మంది గాయపడినట్టు తెలిసింది.. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం వినుకొండలో ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 3గంటల వరకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకరిపై మరొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈమేరకు 144 సెక్షన్ విధించారు.

# పడకేసిన ప్రాజెక్టులు

>> సీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడితే, చీఫ్ సెక్రటరీ హడావుడిగా సమీక్ష చేశారన్నారు. ముఖ్యమంత్రికి తీరికలేదు.. ఇరిగేషన్ మంత్రి ఆంబోతులా అరుస్తాడు తప్ప ఏమీ తెలియదని అన్నారు. ఈసంవత్సరాంతానికి 5 ప్రాజెక్టులు ప్రారంభిస్తామంటున్నారు. ఉత్తుత్తి సమీక్షలతో ఒరిగేదేంలేదన్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు.. తాను మొత్తం ప్రాజెక్టుల స్థితిగతులను పవర్‌పాయింట్ ద్వారా ఎపుడు ఎంతెంత పనులు జరిగాయో, ఎంత శాతం పూర్తయ్యాయో ప్రజల ముందు ఉంచానని అన్నారు. రాష్ట్ర సాగునీటి రంగం, ప్రాజెక్టుల నిర్మాణంపై సమాధానం చెప్పాలన్నారు. చెప్పలేకపోతే మీకు అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు.

కోస్తాంధ్ర ప్రాజెక్టులపై టిడిపి ప్రభుత్వంచేసిన ఖర్చు 2014-19 మధ్య రూ.21,442 కోట్లు ఖర్చు చేయగా, వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక 2019-23 మధ్య పెట్టిన ఖర్చు రూ.4,375 కోట్లు అన్నారు.. దీనిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ఈసందర్భంగా కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల స్థితిగతులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొత్తం ఆయకట్టు 8లక్షల ఎకరాలని, 30లక్షల మందికి తాగునీరు అందిస్తుందన్నారు.

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం

>> తారు. ఇందుకోసం ఆయన ఉదయం9.45గంటలకు తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుంటారు. కళాక్షేత్రంలో జరిగే సిజె జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయనను అభినందిస్తారు. అనంతరం తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు.రేపు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించనున్న జస్టిస్ దీరజ్‌సింగ్ విజయవాడ చేరుకున్నారు.విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, జస్టిస్ దుర్గాప్రసాద్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, అదనపు డిజిపి ఎస్‌బి బాగ్చీ,కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు,జిల్లా ఎస్పీ జాషువా, రాష్ట్ర ప్రోటోకాల్ అధికారి బాల సుబ్రమ్మణ్యం, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.కాసేపు రిజర్వ్ లౌంజ్‌లో విశ్రాంతి తీసుకున్న అనంతరం ప్రధాన న్యాయమూర్తికి పోలీసులు గౌరవ వందనం చేసారు.స్వాగత కార్యక్రమంలో సహాయ ప్రోటోకాల్ అధికారి టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఏసీబీ వెంకటరత్నం,ఎడిషనల్ ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్,గుడివాడ ఆర్డీవో పద్మావతి,గన్నవరం డీఎస్పీ జయసూర్య,ఎస్పీఎఫ్ పోలీసు అధికారులు గుప్తా, గజపతి ఉన్నారు.

# సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ

**విజయవాడ, జులై27, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బేటీ అయ్యారు.వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు అవినాష్‌రెడ్డి ఈ ఉదయం తాడేపల్లిలోని సీఎం జగన్ కార్యాలయానికి చేరుకున్నారు.ఆయన సీఎం జగన్‌తో బేటీ అయ్యారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సీబీఐ 8వ నిందితునిగా చేర్చింది.దీనిపై పలు మార్లు అవినాష్‌రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. ఇటీవల సీబీఐ కోర్టులో అవినాష్‌ను విచారించి, నిందితునిగా చేరుస్తూ చార్జ్‌షీటులో దాఖలు చేసారు.ఆ తరువాత ఈ అంశంపై అవినాష్ సీబీఐ డైరెక్టర్‌కు సీబీఐ మాజీ విచారణాధికారి రాంసింగ్‌పై పలు ఆరోపణలు చేస్తూ లేఖరాసారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి బేటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.అయితే అవినాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు సమాచారం!



SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 679579
2nd Prize Rs.7000/- 09338
3rd Prize Rs.3500/-
04916 27887 43260 52055 63444
64974 74433 75112 78638 98051
4th Prize Rs.200/-
0564 1552 2219 3106 6896 7925 7988
8485 8741 8913
5th Prize Rs.100/-
0714 0741 2028 3366 4279 5789 6121
6132 7298 9541
6th Prize Rs.50/-
0207 1623 3202 4458 5843 7388 9031
0214 1772 3284 4638 5992 7757 9091
0237 2313 3328 4774 6164 7835 9482
0304 2481 3344 4867 6215 7920 9497
0457 2505 3402 4970 6225 8006 9514
0519 2606 3436 5101 6310 8177 9666
0526 2640 3534 5145 6365 8181 9697
0695 2860 3595 5176 6494 8303 9724
0710 2869 3655 5296 6679 8315 9795
0874 2926 3668 5359 6795 8414 9958
0904 2937 3789 5437 6903 8528
1063 2939 3839 5464 6921 8591
1150 2976 3876 5498 7061 8739
1250 3023 3949 5552 7133 8796
1320 3142 4072 5600 7169 8859

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 147992
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
07705 22239 25512 26076 38490
44377 57982 58555 67077 67431
4th Prize Rs.200/-
0692 3608 4524 4982 5387 7372 7512
8015 8082 9326
5th Prize Rs.100/-
1099 2909 4685 5242 6104 7281 7761
8267 9095 9491
6th Prize Rs.50/-
0056 1790 3896 5260 6582 7671 9010
0165 1854 3993 5267 6818 7748 9021
0367 2246 4024 5464 6839 7867 9037
0537 2295 4037 5493 6904 7919 9492
0768 2312 4256 5510 6928 8118 9547
0784 2480 4322 5584 6982 8259 9555
1113 2630 4351 5631 6994 8471 9612
1172 2847 4519 5796 7096 8479 9674
1238 3060 4694 5887 7112 8558 9772
1274 3104 4968 5939 7148 8638 9822
1275 3159 4976 6003 7179 8798
1339 3193 5081 6009 7272 8866
1502 3266 5178 6139 7367 8926
1578 3389 5196 6189 7461 8955
1689 3429 5228 6418 7610 9003

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 838741
2nd Prize Rs.7000/- 97405
3rd Prize Rs.3500/-
12537 19422 19500 36040 38536
49589 50560 53700 87932 93613
4th Prize Rs.200/-
1730 2219 3288 4776 6701 7463 8174
8456 9396 9764
5th Prize Rs.100/-
2398 3483 4423 4936 5740 6572 6945
7780 8726 9653
6th Prize Rs.50/-
0105 1564 2669 4518 5994 7081 8959
0120 1662 2690 4859 6082 7111 9041
0150 1688 2971 5096 6132 7174 9124
0185 1721 3020 5105 6212 7225 9389
0269 1817 3211 5173 6229 7511 9429
0325 1825 3216 5252 6265 7605 9636
0357 1850 3264 5345 6279 7810 9677
0427 1869 3266 5461 6328 7933 9718
0430 1898 3540 5575 6536 8290 9897
0489 1930 3547 5625 6679 8309 9907
0608 2060 3556 5717 6780 8388
0716 2309 3797 5839 6843 8442
0830 2321 4003 5869 6864 8487
1007 2497 4025 5897 6930 8555
1195 2547 4138 5990 6956 8641

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 516628
2nd Prize Rs.7000/- 84427
3rd Prize Rs.3500/-
08617 16245 17095 19267 71676
74370 78120 82598 97396 97939
4th Prize Rs.200/-
1896 2076 2425 4060 4134 5309 5876
6338 6589 7320
5th Prize Rs.100/-
0211 2218 3007 3187 5987 8001 8514
8863 8904 9125
6th Prize Rs.50/-
0081 1422 3093 4834 6206 7261 8837
0152 1623 3123 4954 6323 7266 8908
0194 1726 3129 5247 6378 7296 8952
0433 1789 3284 5268 6414 7404 9079
0516 1916 3371 5324 6463 7427 9092
0556 2051 3483 5414 6476 7468 9149
0594 2111 3651 5434 6601 7580 9184
0786 2367 3818 5566 6622 7587 9414
0801 2379 3979 5691 6644 7646 9609
0812 2413 4145 5754 6646 7671 9918
0869 2420 4190 5760 6672 8146
0892 2438 4405 5790 6750 8226
1100 2979 4514 5928 6890 8696
1151 2983 4623 6046 7058 8700
1366 3055 4641 6088 7243 8719

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 429263
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
11714 21185 23028 46085 48046
67795 71568 91353 93188 96779
4th Prize Rs.200/-
0184 0932 2211 2529 2640 4018 4490
6284 8569 8669
5th Prize Rs.100/-
2535 3601 4115 4155 4614 5494 5615
6005 7300 7610
6th Prize Rs.50/-
0050 1747 3522 4630 6145 7326 8715
0071 1772 3553 4678 6188 7432 8857
0166 1795 3650 4981 6267 7475 8865
0437 1916 3677 5050 6396 7589 9016
0691 2092 3749 5179 6437 7688 9032
0863 2100 3849 5191 6515 7744 9041
0946 2357 3919 5266 6692 7771 9132
0955 2874 3933 5282 6719 7828 9390
1190 2915 4011 5360 6773 7869 9875
1211 2924 4158 5446 6948 8081 9911
1288 3060 4222 5765 7076 8099
1319 3294 4233 5772 7166 8322
1461 3314 4282 5880 7213 8370
1502 3371 4392 5988 7216 8538
1574 3455 4462 5995 7262 8608

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 376485
2nd Prize Rs.7000/- 86199
3rd Prize Rs.3500/-
03820 08102 08331 11007 26725
47204 48274 58418 62783 96551
4th Prize Rs.200/-
0733 1168 1966 2951 4954 7194 7786
8413 8596 9365
5th Prize Rs.100/-
0887 2309 3172 4057 4547 4818 5774
6146 6777 7139
6th Prize Rs.50/-
0005 1908 3115 5340 6540 8205 9585
0029 1934 3179 5404 6664 8261 9613
0159 2033 3386 5704 6722 8359 9614
0458 2067 3705 5724 6784 8527 9680
0574 2076 4007 5852 6978 8614 9684
0708 2275 4167 5867 7159 8635 9787
0737 2490 4312 5869 7241 8789 9791
0786 2626 4653 5879 7348 8866 9858
0797 2681 4656 5942 7439 8909 9866
0850 2701 4906 6088 7584 8922 9875
0853 2842 4910 6106 7695 8996
0991 2857 4955 6129 7717 8997
1004 2873 4984 6246 7764 9041
1453 2877 5169 6348 7778 9100
1802 2908 5189 6526 7979 9368

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 684253
2nd Prize Rs.7000/- 96719
3rd Prize Rs.3500/-
18083 21274 25829 31474 38862
43141 45035 47428 65044 91246
4th Prize Rs.200/-
0003 1208 1849 2970 3075 3967 5022
7290 7863 9436
5th Prize Rs.100/-
1727 3433 3633 4018 6463 6952 7320
7962 9074 9660
6th Prize Rs.50/-
0077 1171 2945 5229 5869 7224 8870
0082 1413 2955 5280 5870 7277 8901
0191 1435 3093 5294 5891 7340 8927
0281 1491 3279 5331 6020 7529 8929
0355 1694 3294 5371 6058 7695 9030
0358 1996 3711 5401 6291 7851 9075
0461 2056 3718 5458 6341 8105 9126
0485 2161 3942 5469 6431 8124 9219
0757 2341 4093 5481 6564 8144 9574
0761 2359 4237 5608 6802 8150 9841
0870 2372 4252 5730 6811 8352
0906 2412 4500 5779 6835 8672
0922 2551 4711 5843 6894 8707
1093 2740 4839 5848 7172 8763
1120 2746 5110 5868 7198 8803

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 578860
2nd Prize Rs.7000/- 30666
3rd Prize Rs.3500/-
08334 21119 44331 47901 50460
91828 94245 96152 97621 98485
4th Prize Rs.200/-
0177 1606 3192 3216 3734 4026 4543
8386 8687 9682
5th Prize Rs.100/-
0763 0779 0930 1549 2860 3314 5822
8320 8376 9803
6th Prize Rs.50/-
0081 1197 2066 3707 5029 7149 9045
0107 1231 2078 3728 5218 7293 9099
0218 1286 2298 3755 5221 7401 9390
0221 1321 2478 3758 5313 7687 9455
0244 1376 2511 3787 5552 7926 9528
0295 1389 2615 3994 5581 8005 9572
0349 1521 2642 4199 5667 8129 9839
0525 1522 2791 4223 5930 8315 9895
0733 1584 2949 4354 6513 8349 9971
0857 1618 3205 4773 6575 8477 9997
0868 1689 3226 4775 6583 8542
1019 1865 3234 4788 6695 8608
1129 1980 3350 4836 6832 8628
1161 1987 3380 4872 7009 8778
1192 2052 3502 4956 7127 8876

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 333704
2nd Prize Rs.7000/- 57811
3rd Prize Rs.3500/-
37333 38714 49267 50589 55726
58402 73507 75613 84198 96969
4th Prize Rs.200/-
0385 5619 5894 6708 7220 7261 7346
7860 8267 8407
5th Prize Rs.100/-
2215 2569 4004 5399 5646 5908 7330
8740 8775 9671
6th Prize Rs.50/-
0062 1158 2796 4441 5657 7508 9496
0075 1190 2815 4476 5798 7644 9497
0175 1252 3047 4487 5892 8046 9542
0226 1278 3215 4561 5959 8053 9670
0314 1314 3240 4570 6052 8324 9673
0380 1492 3284 4707 6122 8381 9699
0415 1563 3299 4836 6337 8460 9807
0421 1680 3324 4891 6444 8498 9912
0430 1730 3400 5197 6676 8726 9914
0436 1768 3550 5241 6761 8851 9934
0465 1877 3866 5268 7227 9108
0518 2017 3926 5288 7262 9161
0598 2055 3984 5309 7284 9243
0764 2514 4087 5459 7370 9309
0934 2741 4177 5576 7502 9434

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234417
2nd Prize Rs.7000/- 67206
3rd Prize Rs.3500/-
05395 16233 35526 45517 47302
55180 67159 76650 89266 98542
4th Prize Rs.200/-
0084 0456 1912 2626 3539 3679 4617
8500 9854 9925
5th Prize Rs.100/-
0271 0722 1419 1995 2969 4870 6166
7463 8187 8255
6th Prize Rs.50/-
0075 2039 3323 5183 6504 7642 8965
0301 2203 3455 5190 6606 7650 9048
0339 2241 3617 5392 6609 7712 9153
0399 2262 3623 5503 6828 7899 9213
0464 2322 3692 5521 6958 7913 9561
0650 2456 3752 5573 7039 7969 9628
0783 2506 3876 5665 7045 8090 9647
0883 2569 4002 5711 7158 8092 9685
1042 2695 4032 5823 7241 8232 9802
1214 2832 4063 5931 7303 8443 9966
1326 2837 4127 5949 7375 8487
1375 2953 4370 5955 7402 8613
1470 3040 4747 6228 7481 8674
1553 3153 4774 6413 7530 8836
1836 3318 4989 6428 7542 8903

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 351210
2nd Prize Rs.7000/- 84840
3rd Prize Rs.3500/-
16274 27548 38410 38744 49323
51645 62827 73710 84549 95425
4th Prize Rs.200/-
1134 1756 3610 3918 6491 8462 8900
8947 9064 9769
5th Prize Rs.100/-
0636 1444 1746 1793 3857 4501 4538
5430 7712 8239
6th Prize Rs.50/-
0028 2042 3437 4708 6480 7584 8936
0036 2077 3616 4710 6515 7636 9143
0294 2097 3693 4813 6547 7680 9147
0475 2148 3728 5135 6695 7971 9461
0935 2243 3843 5435 6890 7992 9471
1024 2251 3866 5512 6903 8019 9507
1078 2449 3915 5616 6944 8181 9699
1305 2563 3923 5650 6974 8250 9760
1362 2584 4265 5675 7045 8299 9848
1393 2708 4269 5704 7228 8304 9945
1518 2978 4377 5782 7267 8403
1549 3001 4513 5793 7337 8506
1596 3268 4599 5872 7388 8748
1679 3335 4680 6374 7441 8763
1842 3336 4692 6419 7528 8832

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 672912
2nd Prize Rs.7000/- 94743
3rd Prize Rs.3500/-
15472 26487 37822 48457 48700
59232 59767 61729 72415 83660
4th Prize Rs.200/-
2756 3095 3733 5028 6999 7153 7434
7782 8423 9376
5th Prize Rs.100/-
0707 0987 3865 6379 6681 8129 8987
9007 9683 9724
6th Prize Rs.50/-
0018 1596 3141 4790 6815 8166 9282
0055 1605 3193 4796 6947 8201 9367
0190 1645 3207 4840 7146 8257 9394
0235 1649 3260 5086 7177 8321 9422
0274 1721 3322 5183 7180 8345 9482
0297 1733 3742 5577 7186 8404 9521
0335 1851 4060 5738 7221 8724 9786
0489 1874 4289 6102 7509 8896 9842
0495 1875 4293 6136 7560 8926 9853
0546 2192 4316 6141 7603 8958 9995
0878 2417 4504 6142 7621 9003
0913 2454 4606 6207 7714 9161
0962 2556 4628 6567 7867 9170
1204 2757 4667 6585 7893 9192
1312 2816 4759 6768 8061 9213

# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

>> కోట్లు, యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్‌లో ఎంఎస్ కింద రూ.1.02 కోట్లు, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోఎంఎస్ రూ.1.09 కోట్లు,ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్‌లో ఎంబీఏ రూ.88లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61లక్షల నుంచి రూ.2.06 కోట్లు వరకు ఫీజులు ఉన్నాయన్నారు.ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే. ఫీజులు ఏరకంగా ఉన్నాయన్నారు. ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు,పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా అనే అంశంపై ఈ ఉదాహరణ చెప్పానన్నారు,.ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా, సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదవడం సాధ్యమేనా? అన్నది మొట్టమొదట నేను ఈ పథకం గురించి అనుకున్నప్పుడు నాకు తట్టిన మొదటి ఆలోచన ఇది అన్నారు.ఇటువంటి కాలేజీల్లో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే.రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈవోలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుందన్నారు. పెద్ద స్థాయిలోకి వెళ్లే అవకాశం వస్తుందన్నారు. ఇటువంటి కాలేజీల్లో సీట్లు సాధించిన మన పిల్లలను మనం సపోర్టు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.అలా చేయకపోతే, ఏ రకంగా మన పిల్లలను, మన రాష్ట్రానికి లీడర్లుగా చూడగలుగుతున్నామన్నారు.అదే ఈ బృహత్తర కార్యానికి ప్రేరణ అన్నారు.పేద విద్యార్థులకు విదేశీ విద్య అంటూ గతంలో ప్రభుత్వం వారిని మోసగించిందన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారందరికి దొరికేది కాదన్నారు. సాచ్యురేషన్ విధానం లేదన్నారు. సిఫార్సులతోగాని ఇచ్చేవారు కాదన్నారు. గతంలో పరిస్థితి చూస్తే కేవలం రూ.10లక్షలు,ఎస్సీ.ఎస్టీలకు అయితే రూ.15లక్షలు మాత్రమే ఇచ్చేవారన్నారు.ఈ అమౌంట్ ఎక్కడ? మనమిస్తున్న రూ.1.02 కోటి,రూ.1,16కోట్లు, రూ.1.09 కోట్లు, రూ.87 లక్షలు, రూ.70లక్షలు, రూ.1.32 కోట్లు ఫీజులు ఎక్కడా ! అన్నారు. గతంలో ఇచ్చామంటే ఇచ్చామన్నట్లు ఇచ్చారన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు. దరఖాస్తు చేసుకున్నవారందరికిదొరికేది కాదన్నారు. అది కుడా సక్రమంగా ఇవ్వకుండా 2016-17 నుంచి దాదాపు రూ.318కోట్లు బకాయిలు పెట్టి ఈ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేసారన్నారు.మన ప్రభుత్వంలో ఇందుకు భిన్నంగా ఆ పథకానికి పూర్తిగా మార్పుతీసుకుని వచ్చామన్నారు.గతంలో ఆదాయపరిమితి రూ.6లక్షలు ఉంటే దాన్ని రూ.8లక్షల వరకు పెంచి సాచ్యురేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటేచాలు, అర్హత ఉంటే రూపాయి లంచం ఇవ్వకుండా,వివక్షకు తావు ఇవ్వకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అత్యంత పారదర్శకంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత మన పిల్లలకు తోడుగా ఉండే గొప్ప అడుగులు వేస్తూ దేవుడి దయతో చేయగలిగామన్నారు. విదేశీ విద్యాదీవెన కింద విద్యార్థులకు నాలుగు విడుతలగా స్కాలర్ షిప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఇమ్మిగ్రేషన్ కార్డు పొందిన విద్యార్థులకు తొలి విడుత,ఫస్ట్ సెమిష్టర్ ఫలితాలు అనంతరం రెండో విడుత, రెండో సెమిష్టర్ టెర్మ్ ఫలితాలు విడుదైలనప్పుడు మూడో విడుత విజయవంతంగా నాలుగో సెమిస్టర్ పూర్తి చేసి, మార్క్స్ షీటు అప్‌లోడ్ చేసిన తరువాత చివరి విడుతగా నాలుగో వాయిదా కుడా పిల్లలకు ఇచ్చే విధంగా దీన్ని డిజైన్ చేసామన్నారు. అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ పిల్లలందరికి ఈ టాప్-50 కాలేజీలలో,21 ఫ్యాకల్టీల్లో ఎక్కడ సీటు వచ్చినా, దరఖాస్తు పెట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు.తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమం వల్ల మన పిల్లలకు ఇంకా మంచి జరగాలని, ఆ తల్లిదండ్రుల మీద ఎటువంటి భారం పడకూడదని అప్పులు పాలవుతా మనే భయం లేకుండా తల్లిదండ్రులు ఆ పిల్లలను గొప్ప చదువులకు పంపించాలన్నారు. పిల్లలకు కుడా తమ తల్లిదండ్రులు అప్పులు చేసి తమను పంపించారన్న బాధ ఎక్కడా ఉండకూడదనే ఈ పథకాన్ని రూపొందించామన్నారు. ఆ పిల్లలు అక్కడకు వెళ్ళి గొప్పగా చదివి మనరాష్ట్ర ఖ్యాతిని ఇంకా పెంచాలన్న మంచి సంకల్పంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి దేవుడే ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.

# 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

>> సి.రఘు వాదనలు విన్పించారు.ప్రస్తుతం బిగ్‌బాస్ షో ప్రసారం కావడం లేదన్నారు. ఈ దశలో పిటిషన్లపై విచారణ అవసరం లేదన్నారు. ఇకముందు ప్రసారం అయ్యే కార్యక్రమంపై అభ్యంతరం ఉంటే తాజాగా పిల్ వేయడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. ఇంకా షో ప్రసారం కావడం లేదనే కారణంతో ఈ వ్యవహారంపై న్యాయస్థానం కళ్లు మూసుకుని ఉండలేదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి తగిన సూచనలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించింది.పిల్లి మెడలో గంట కట్టేదెవరనేది ఇక్కడ ప్రధాన విషయమని వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలతో కౌంటరు వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మాటీవి, ఎన్‌డేమోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బ్రాడ్ కాస్టింగ్ కార్పోరేషన్, సిని హీరో అక్కినేని నాగార్జునలను ఆదేశించింది.

తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయిలతో కూడిన ధర్మా సనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.

## వారం - వర్జ్యం

**28-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
దశమి ఉ.09-22; అనూరాధ రా.09-02
వర్జ్యం రా.02-30 ల 04-03
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. పనులు పూర్తవుతాయి.

**మిథునం:** రుణాలు మంజూరవుతాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**ధనుస్సు:** వృత్తి వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీనివాససేతు చివరిదశ పనుల్లో పర్యవేక్షణ లోపం



2021లో శ్రీనివాససేతు నిర్మాణంలో కూలిన సిమెంట్‌దిమ్మెలు (ఫైల్)

## రాత్రివేళ ఇద్దరు కార్మికులు దుర్మరణం

## ఆఫ్కాన్స్‌కు కార్మికశాఖ నోటీసులు

## రెండేళ్ల క్రిందట జారిపడిన సిమెంట్ దిమ్మెలు

**తిరుపతి,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి స్మార్ట్‌సిటీలో ఐదేళ్లుగా సాగుతున్న శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ నిర్మాణ పనుల్లో చివరిదశ పనులు వేగవంతం చేసి పదిరోజుల్లో ప్రారంభించేందుకు పరుగులు తీయించడమే అర్ధరాత్రి వేళ ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందడానికి కారణంగా మారింది. రాత్రివేళ కూడా శ్రీనివాస సేతు నిర్మాణ పనులు తిరుపతి ఆర్టీసి బస్టాండ్ కూడలి నుంచి రామానుజవిగ్రహం కూడలి వరకువెళ్ళే మార్గంలో చివరి మూడు సిమెంట్ సిగ్మెంట్‌లను భారీ క్రేన్‌తో అమర్చేసమయంలో అటు క్రేన్ డ్రైవర్,ఇటు సిగ్మెంట్ అమర్చే కార్మికుల నిమగ్నమైన పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో 70టన్నుల సిమెంట్‌సిగ్మెంట్‌ను పైకితీసుకెళుతున్న సమయంలో ఇనుపవైర్‌తెగి క్రింద వున్న ఇద్దరు పశ్చిమబెంగాల్‌కు చెందిన అభిజిత్,బీహార్‌కు చెందిన బార్డోమండల్ కార్మికులు నుజ్జునుజ్జయ్యారు. మృతదేహాలను గుర్తించలేని విధంగా శరీరాలు ముక్కలయ్యాయి. బుధవారం రాత్రి 11.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో మృతదేహాలను వెలికితీసేందుకు దాదాపు ఐదు గంటలపైగా శ్రమించారంటే దారుణం ఏంటనేది తెలుస్తుంది. 700 టన్నుల సామర్థ్యం ఉన్న భారీక్రేన్‌కు ఉన్న వైర్‌తెగిపోవడంతోనే ఈ దుర్ఘటన జరిగిందనేది ఆఫ్కాన్స్ సంస్థ, స్మార్ట్‌సిటీప్రాజెక్టు అధికారుల వివరణ. చివరిదశ పనుల్లో ఈ విషాదం జరగడంతో అటు టిటిడి అధికారులు ఇటు తిరుపతి ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. 2018ఫిబ్రవరిలో మొదలైన శ్రీనివాససేతు (గరుఢవారధి)ఫ్లయి ఓవర్ పనులు నిర్ణీత గడువు 2020వ సంవత్సరంలోపు పూర్తికావాల్సి ఉంది. అయితే 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, 2019వ సంవత్సరం ఆఖరునుంచి రెండేళ్లు కరోనా వైరస్ తీవ్రరూపంతో పనులు ఆగిపోయాయి. ఆ తరువాత 2021వ సంవత్సరం జనవరిలో మొదటి దశ వారధి మొదలైన నిర్మాణం పనుల్లో 2021 జనవరి 25వతేదీ తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని టిటిడి శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంతంలో వారధిపై సిమెంట్‌దిమ్మెలు అమర్చుతుండగా ఉన్నఫళంగా దిమ్మెలు క్రిందపడిపోయిన ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అదృష్టవశాత్తు ఆ మార్గంలో వాహనాలు, పాదచారులను నిషేధించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ తరువాత గత ఏడాది లీలామహల్ కూడలి సమీపంలో శ్రీనివాససేతు పనుల్లో విద్యుత్‌షాక్‌తో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగింది. ఇలా ఈ రెండు ఘటనలు మినహా ఇప్పటివరకు శ్రీనివాససేతు నిర్మాణ పనుల్లో ఎక్కడా దారుణ సంఘటనలు జరగలేదు. తాజాగా బుధవారం రాత్రి శ్రీనివాససేతు చివరిదశ ఫ్లయి ఓవర్ పనుల్లో 70టన్నుల సిమెంట్ సిగ్మెంట్‌లను అమర్చేందుకు క్రేన్ సాయంతో పైకితెస్తుండగా సిగ్మెంట్‌లు పడి ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. మరోవారం రోజుల్లో శ్రీనివాససేతు పూర్తిస్థాయిలో వాహనదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్న తరుణంలో ఈ విషాద ఘటన జరగడంతో టిటిడి, స్మార్ట్‌సిటీప్రాజెక్టు అధికారుల్లో, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఒకింత కలతచెందారు.

ఇదిలా ఉండగా ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలకు అన్ని విధాలా బీమా సదుపాయం, ఆర్థికంగా ఆదుకునే విషయంపై పూర్తి వివరాలు వెల్లడించాలని తిరుపతి కార్మికశాఖ అధికారులు ఆఫ్కాన్స్‌సంస్థకు నోటీసులిచ్చారు. నిర్మాణ పనుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు కావడంతో అధికారులు కూడా అవసరమైన సహాయం చేసేందుకు సిద్ధమయ్యారు. మొత్తంమీద రాత్రివేళ జరిగిన ఘటనపై తిరుపతి నగర ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

**శ్రీనివాససేతు చివరిదశ పనులు వేగవంతమే ప్రాణాలు తీసిందా!?:**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి నిత్యం వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకు చేరుకునేందుకు వీలుగా దాదాపు 684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలో మీటర్లు పొడవున "శ్రీనివాససేతు" ఫ్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో) తిరుపతినగరంలో 2018లో ఆఫ్కాన్స్‌సంస్థ ఆధ్వర్యంలో పనులు మొదలయ్యాయి. ఈ పనులు మొదలైనప్పటినుండి జరిగీ జరగకుండా నత్తనడకన సాగాయి. ఈ ఫ్లయి ఓవర్ పనులు 18నెలల్లో పూర్తిచేయాలని అప్పట్లో ప్రతిపాదనలు. అయితే పలుకారణాలతో ఈ వారధి పనులు ఆలస్యమయ్యాయి. తిరుపతిలో శ్రీనివాసం యాత్రికుల వసతి సముదాయం నుంచి కపిలతీర్థం సమీపంవరకు మొదటిదశ పనులు పూర్తయి వాహనాలు విజయవంతంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఆ తరువాత లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గంలో శ్రీనివాస పూర్‌హోమ్ ముందు వరకు ఈ సేతు వాహనదారులకు రెండవదశ అందుబాటులోకి వచ్చింది. చివరిదశ సేతు పనులు పూర్తికావస్తున్న తరుణంలో బుధవారం రాత్రి ఈ విషాదప్రమాదం జరగడంతో అలజడి రేకెత్తింది. జూన్ నెలాఖరుకు పనులు పూర్తికావలసి ఉన్నా ఆలస్యమయ్యాయి. దీంతో ఓ దశలో జులై 15వ తేదీకి సిద్ధంకావాలని ఆదేశించినా పనులు సాగుతూనే ఉన్నాయి. రాత్రివేళ అతిక్లిష్టమైన ఈ పనులు చేయడమే ప్రమాదం జరగడానికి కారణంగా ఇంజనీరింగ్ నిపుణులు వాదన.



# తిరుపతి జిల్లాలో వినూత్నంగా 'ఫిర్యాదుదారుడు దేవోభవ' పోలీసు సేవలు

## అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుపతి,జులై 27ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో ప్రజలకు పోలీసుల సేవలు మరింత అవసరమయ్యాయని, అందుకు తగ్గట్లు పోలీసులు కూడా సేవలందించాలని అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి పిలుపునిచ్చారు. పోలీసుశాఖలో వస్తున్న మార్పులతో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఇప్పటివరకు పెద్దలు ఆర్యోక్తిగా "అతిధి దేవోభవ"అంటున్నారని, ఇకపై పోలీసుశాఖ పరంగా ఫిర్యాదుదారుడు పోలీసుస్టేషన్‌కు వస్తే వారిపట్ల "ఫిర్యాదుదారుడు దేవోభవ"అనే నినాదంతో మనం ప్రజలకు సేవలందించాలని హితవు చేశారు. గురువారంతిరుపతిలోని పద్మావతి మహిళ వర్సిటీ అతిధిగృహంలో తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డితో కలసి అర్ధసంవత్సర నేరసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసుల సేవలు అందించాల్సిన విధానంపై స్పష్టమైన సూచనలు చేశారు. ఏదేని సమస్యతో తమ వద్దకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులపట్ల సానుకూలతను చూపించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ మనకు అయినవాళ్ళుగా భావించి వారికి సేవలందించాలన్నారు. పోలీసుస్టేషన్‌లలో రిసెప్షన్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే ఫిర్యాదుదారుల సమస్యలు సగభాగం అక్కడే పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు,బాధితులు మనం ఉన్నామనే ఉద్దేశ్యంతో ఎవరికీ చెప్పుకోలేని బాధలను మనకు చెబుతారన్నారు. మనపోలీసు వ్యవస్థపై ఉన్న నమ్మకం ఇక్కడకువస్తే తప్పకుండామనకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయం ప్రజలకు కలిగించాలన్నారు. వారికి సరైన సమయంలో న్యాయం జరిగితే వాళ్ల దృష్టిలో మనం దేవుళ్లుగా గుర్తిస్తారన్నారు. చట్టప్రకారం, చట్టపరిధిలో మనమంతా పనిచేయాలని హితవు చేశారు. తిరుపతి జిల్లాలో గత ఆరునెలల్లో నేరాలు,రోడ్డుప్రమాదాలు బాగా తగ్గాయన్నారు. ఇంకా రాబోవు రోజుల్లో మెరుగైన పనితీరును కనబరచి మరిన్ని సత్ఫలితాలను సాధించాలని సూచించారు.

## స్విమ్స్‌లో ప్రాణదాన పథకానికి 91మంది పేదరోగుల ఎంపిక

**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ప్రాజెక్టుల్లో తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రాణదానపథకం క్రింద 91మంది పేద రోగులు ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు. ఈ ప్రాణదానపథకంపై గురువారం మధ్యాహ్నం స్విమ్స్ ఆస్పత్రి సమావేశం మందిరంలో ప్రాణదాన కమిటీలోని స్విమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంఒ డాక్టర్ కోటిరెడ్డి, అదనపు ఎఫ్ఎసిఎఒ ఎస్.రవిప్రసాదు, టిటిడి సిఎంఒ డాక్టర్ మురళీధరరావు, బర్డ్‌ఆస్పత్రి ఆర్ఎంఒ డాక్టర్ కిషోర్, రుయా ఆస్పత్రి సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ ఇబి దేవితో కలసి టిటిడి జెఇఒ,స్విమ్స్‌డైరెక్టర్ సదా భార్గవి సమీక్షించారు. రోగుల ఆరోగ్యస్థితిగతులు, బియ్యంకార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను ఎంపికచేశారు.

## పార్లమెంటు సాక్షిగా నిజాలు వెల్లడయ్యాయి: పవన్



**విజయవాడ, జులై27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు,బాలికల అదృశ్యంపై రాజ్యసభకు కేంద్ర హోం శాఖ ఇచ్చిన సమాచారంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. పార్లమెంట్ సాక్షిగా నిజాలు వెల్లడయ్యాయంటూ గణాంకాలను ట్విటర్‌లో ట్విట్ చేసారు. 2019 నుంచి 2022 వరకు మూడేళ్లలో ఏపీలో 7,928 మంది బాలికలు, 22,278 మహిళలు అదృశ్యమయ్యారని తెలిపారు. ఇటీవల వారాహి విజయ యాత్రలో భాగంగా ఏలూరులో నిర్వహించిన సభలో మహిళలు అదృశ్యంపై పవన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో వివాదాస్పదంగా మారాయి. ఈ క్రమంలో ఇంచుమించు పవన్ చెప్పిన విషయాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దీనిపై పవన్ స్పందిస్తూ మహిళలు, బాలికల అదృశ్యంపై జగన్ ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుందని ప్రశ్నించారు. ఇదే అంశంపై జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్ మిశ్రా మహిళలు, బాలికల అదృశ్యంపై రాజ్యసభ ఇచ్చిన సమాచారాన్ని పెద్దలు చదువుకోవాలన్నారు.

# వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టిటిడి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 27 ప్రభాతవార్త:** వికలాంగుల సంక్షేమానికి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని వైయస్ఆర్ కార్యాలయంలో విర్కో ఫౌండేషన్ సారధ్యంలో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసిన వికలాంగులకు చేయూత కార్యక్రమాలకు వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిరుపేదలు,మహిళలు, ముస్లింలు, వికలాంగుల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గురువారం విర్కోఫౌండేషన్ సారధ్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రైసైకిళ్లు, కృత్రిక కాళ్లు, చేతులు, చెవిటి మిషన్లు, హ్యాండ్ స్టిక్‌ల పంపిణి కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు టిటిడి చైరన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చారు.

**నిరుపేదల గుండెల్లో గూడు కట్టుకుంటున్న జగనన్న:**

ముఖ్యఅతిథిగా వచ్చిన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగనన్న ప్రజారంజక పాలన సాగిస్తున్నారు. నిరుపేదల గుండెల్లో గూడుకట్టుకున్న కనిపించని దేవుడు జగనన్న అన్నారు. భగవంతుడు వరాలు కోరితేనే ఇస్తాడు. కానీ జగనన్న నవరత్నాలతో పాటు ఎలాంటి వరం కోరని వారికికూడా ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రతి కుటుంబానికి ఆదుకుంటున్నారని వివరించారు. నాలుగుసంవత్సరాల్లో ప్రతి కుటుంబం జగనన్న సహాయాన్ని అందుకుంటున్నారన్నారు. ఆయన బాటలో స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నడుస్తున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 30 సంవత్సరాలు పరిపాలించిన కుటుంబం చేయని రీతిలో అబివృద్ధి చేస్తున్నారని ఆయనకు మరో పాతికేళ్ల తిరుగులేదనిజోస్యం చెప్పారు. వికలాంగులకు సంక్షేమ శాఖ ద్వారా చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. వికలాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుటకు కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు భగవంతుడు ఏదో ఒక విద్యలో నైపుణ్యత ఇచ్చి ఉంటాడన్నారు. వాటిని కనుగొని వాటికనుగుణంగా జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వైవిసుబ్బారెడ్డి, బియ్యపుమదుసూధనరెడ్డితో పాటు విర్కో ఫౌండేషన్ సిఇఒ ప్రవీణ,గురుదేవా చారిటబుల్ ట్రస్టు జగదీష్‌లు పాల్గొన్నారు.



వికలాంగులకు సహాయం అందిస్తున్న టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

# వెంకన్న భక్తులకు తిరుమలలో తాత్కాలిక వసతి !

## రూ.25 లక్షలతో సకల సదుపాయాలతో మొబైల్ కంటైనర్లు






**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే కలియుగవైకుంఠం తిరుమలలో ప్రతిరోజూ లక్షమందికిపైగా భక్తులుఉంటున్నారు. ఇక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, సెలవురోజుల్లో ఈరద్దీ మరింత విపరీతంగా పెరుగుతుంది. ప్రస్తుతం తిరుమలకొండపై 7,400గదులు భక్తులకు అందుబాటులో ఉన్నప్పటికీ 40వేలమందికి మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది. కొండపై నూతనంగా విశ్రాంతి గదులు, అతిధిగృహాల నిర్మాణానికి అనుమతిలేదు. ఈ నేపథ్యంలో భక్తుల సంఖ్య పెరిగినా అందుకు తగ్గట్లు తాత్కాలికంగా మొబైల్‌కంటైనర్లను ఏర్పాటుచేసి ఎయిర్‌కండిషన్‌తో 12 పడకలు, స్నానపుగదులు, మరుగుదొడ్లు సౌకర్యంతో విశాఖపట్నంకు చెందిన దాత మూర్తి 25లక్షల రూపాయలు విరాళంతో ఈ మొబైల్‌కంటైనర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం ఉదయం తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలోని రవాణా విభాగం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి దాతతో కలసి ప్రారంభించారు. ఒక కంటైనర్‌ను రాంభగీచా అతిధి గృహాల -3సమీపంలో ఏర్పాటుచేశారు. వీటిని అవసరాల మేరకు భక్తులకు కేటాయించనున్నారు. అంతేకగా తిరుమలలో టిటిడి రవాణావిభాగంలో విధులు నిర్వహించే డ్రైవర్లుకొంతసమయం విశ్రాంతి తీసుకునేందుకు కేటాయించారు. ఇంకా తిరుమలలో పలుచోట్ల వినియోగంలో లేని విశ్రాంతి గృహాలను పునర్నిర్మాణం చేస్తున్నామని ఛైర్మన్ సూబ్బారెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో తిరుమలలో ఇలాంటి మొబైల్‌కంటైనర్లు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసి భక్తులకు వసతి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిఇ జానకిరామిరెడ్డి, సాంకేతిక అధికారిని లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

# డబుల్ హ్యాట్రిక్‌పై షార్ శాస్త్రవేత్తల దృష్టి

## పిఎస్ఎల్‌వి సి-56 ద్వారా ఏడు సింగపూర్ ఉపగ్రహాల ప్రయోగం

## 29న ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్




**శ్రీహరికోట (తడ), జులై 27 ప్రభాత వార్త:** అంతరిక్ష పరిశోధనలో అలవోకగా విజయాలు సాధిస్తున్న ఇస్రో డబుల్ హ్యాట్రిక్‌కు సిద్ధమైంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 30న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగి స్తున్నారు. గత ఫిబ్రవరి నుంచి ఇప్పటిదాకా కేవలం ఆరు నెలల్లో షార్ శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్న 6వ రాకెట్‌ఇది. ఒక ఎల్‌విఎం3 ఎం3 రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ ఉపగ్రహాలను ప్రయోగించారు. మరో ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఒక జిఎస్ఎల్‌వి మార్క్2, ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి డి2) రాకెట్లను కూడా షార్ నుంచి ఈ ఏడాది విజయవంతంగా ప్రయోగించారు. ఆదివారం నింగికి ఎగరనున్న పిఎస్ఎల్‌వి సి-56కు ముందే పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌ను కూడా ప్రయోగించి ఉన్నారు. రాకెట్ ప్రయోగాలపరంగా ఒకే ఏడాది ఐదు ఘన విజయాలు సొంతం చేసుకున్న ఇస్రో 6వ రాకెట్‌ను కమర్షియల్ లాభాల కోసం ప్రయోగిస్తోంది. మన స్వదేశీ ఉపగ్రహం లేకుండా కేవలం విదేశీ ఉపగ్రహాలను మాత్రమే ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అందులో ఒకే దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలు ఉన్నాయి. శ్రీహరికోటలో సింగపూర్ దేశానికి చెందిన వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలు గత కొన్నివారాలుగా ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి ముందు 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ నిర్వహిసారని తెలిసింది. ఈ లెక్కన ఈ నెల 29న ఉదయం 5గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభించి పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ద్రవ ఇంధన దశను నింపుతారు.

## భక్తులకు అదనపు వసతి

### తిరుమలలో కావేరీ విశ్రాంతి గృహాం ప్రారంభం


**తిరుమల, జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న తరుణంలో మరింతగా వసతి సదుపాయం కల్పించేందుకు పాత విశ్రాంతి భవనాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు దాతలను ఆహ్వానిస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇటీవల పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో నూతనంగా హైదరాబాద్‌కు చెందిన ఎల్ఎసి అధినేత భాస్కర్‌రావు పునర్నించిన కావేరీ విశ్రాంతి గృహాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఇందులోని 12 గదులను అత్యాధునికంగా. విశాలంగా నిర్మించడం జరిగింది. ఈ నూతన విశ్రాంతి గృహదాత భాస్కర్ రావును టిటిడి అధికారులు అభినందిం చారు.

## శ్రీవారిని దర్శించుకున్న మైసూరు మహారాణి ప్రమోదాదేవి



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వేంకటేశ్వరస్వామికి ఒకనాటి భక్తులైన మైసూరు మహారాజుకుటుంబానికి చెందిన మహారాణి ప్రమోదాదేవి గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దక్షిణామూర్తికి హోమాలు, భక్తుల సంబరాలు



**శ్రీకాళహస్తి,జులై 27 ప్రభాతవార్త:** దక్షిణ కాశిగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో దక్షిణాభిముఖుడై వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం విశేష హోమాలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో నిత్యం పరివార దేవతలకు సేవలతో భక్తులు తరిస్తున్నారు. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**క్షేత్రపాలకునికి విశేష హోమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయడెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# వెల్దుర్తిలో ఎడతెరపిలేని వర్షం

## మండలంలో కూలిన మట్టిమిద్దెలు

## రామల్లకోటలో నీటమునిగిన పత్తి, మిరప పంటలు



వాననీటితో ప్రవహిస్తున్న వెల్దుర్తి వంక

**వెల్దుర్తి,జులై27,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు,వంకలు పొంగి పొర్లాయి. వాన నీరు చెరువులకు వచ్చి చేరింది. మండలంలోని రామళ్లకోటలో-1.వెల్దుర్తిలో 3 మట్టిమిద్దెలు కూలిపోయాయి. వెల్దుర్తి పట్టణంలోని మాలవీధిలో నివాసముంటున్న మాల దాసరి కేశమ్మ, రంగస్వామి, 2వ వార్డులో కర్రెక్క సువర్ణమ్మల మట్టిమిద్దెలు కూలిపోగా,రామళ్లకోట గ్రామంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పూజారి దుగ్గిశాంతయ్య ఇళ్లు పై కప్పు సగభాగం కూలిపోయింది. అయితే ఇంట్లో ఆ సమయంలో అందరు బయట వైపున ఉండడంతో ఎవరికి ప్రాణనష్టం జరుగలేదు. కాని ఆస్తినష్టం జరిగింది. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. తిండిగింజలు సైతం మన్నుపాలు అయ్యాయి. అదేవిధంగా రామళ్లకోట గ్రామంలోని నంద్యాల రోడ్డులోగల తువ్వ పొలాల్లో వేసిన మిరప,ప్రత్తిపంటలు నీట మునిగాయి. మిరప,ప్రత్తిపంటలు నీట మునిగిన ఎలాంటి నష్టం జరగదని మండల వ్యవసాయఅధికారి అక్బర్‌బాష తెలిపారు. వెల్దుర్తి పట్టణ సమీపంలోని వంకలో వాననీరు ప్రవహించింది.

**వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి**

వర్షాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఏఇ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం ప్రమాదకరమన్నారు. తీగలు తెగినా, వేలాడుతున్నా, స్తంభాలు విరిగినా వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ పంపుసెట్ల వద్ద సర్వీసు నాణ్యమైనవి వినియోగించాలన్నారు.

పొలం రక్షణ కంచెకు విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలన్నారు. ఫ్యూజులు, స్టార్టర్ బోర్డులు పిల్లలకు అందకుండా నేలకు అడుగుల ఎత్తులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫ్యూజులు కాలిపోతే నేరుగా కనెక్షన్లు ఇవ్వరాదని,మెయిన్ బంద్ చేసి కొత్త ఫ్యూజులు బిగించుకోవాలన్నారు. చిన్నారులు, వృద్ధులను విద్యుత్ స్థంబాలు, వేలాడుతున్న విద్యుత్‌తీగల వైపు వెళ్లనీయకుండా చూసుకోవాలన్నారు.

వార్త

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

-ఎడ్మండ్ బర్క్

# వణుకుతున్న జనం!

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. అంతేకాదు రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పంతంబూని విరుచుకుపడుతున్నదేమోననిపిస్తున్నది. కనీవిని ఎరుగని రీతిలో వరుణదేవుడు ప్రతాపాన్ని చూపించడంతో తెలుగు రాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే పంటలు దెబ్బతిన్నాయి. గోదావరితోపాటు ఉపనదులు, వాగులు, వంకలు, పొంగి పొర్లడంతో వందలాది గ్రామాలు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో నిన్న,మొన్నటివరకు నీటి తడి ఎరుగక రాష్ట్రంలో బీటలు వారిన చెరువులు రాత్రికిరాత్రే నిండి పొంగిపొర్లి కాలనీలకు కాలనీలనే ముంచెత్తాయి. కోట్లాది రూపాయల విలువ చేసే రహదారులు కూడా దెబ్బతిన్నాయి. తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భూపాలపల్లి జిల్లాలో వర్షాలు ఒకేరోజు నలభై నుంచి అరవైరెండు సెంటిమీటర్లు పడినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో అరవైరెండు సెంటిమీటర్లు వర్షపాతం నమోదుకావడంతో గ్రామానికి గ్రామమే మునిగిపోయింది.చెట్లపైన,ఎత్తు ప్రదేశాల్లో ఉండి ప్రాణాలు కాపాడుకుంటున్న ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపైన చర్యలుచేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అటు డిజిపికి, ఇటు ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. సివిల్ హెలికాప్టర్లతో మోరంచపల్లి గ్రామస్తులను రక్షించడం కష్ట సాధ్యమవుతుందని అధికారులు వివరించడంతో సికింద్రా బాద్‌లోని కంటోన్మెంట్‌కు చెందిన మిలిటరీ అధికారులతో సంప్రదించి అక్కడికి రెండు సైనిక హెలికాప్టర్లను పంపారు.గ్రామంలో కొందరు వరదలో కొట్టుకపోయినట్లు ధృవీకరించని వార్తలు వెలువడుతున్నాయి. ఇక గోదావరికి వరద ఉధృతి బాగాపెరిగింది. ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మానేరు, ప్రాణహిత నుంచి వస్తున్న వరదలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృత రూపం దాల్చింది.నదినీటిమట్టం నలభైఎనిమిది అడుగు లకు చేరడంతో రెండో ప్రమాదహెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతవాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక కడెం ప్రాజెక్టు పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులు కాగా ప్రస్తుతం 699.5 అడుగులకు చేరుకున్నది. ఇన్‌ఫ్లో మూడు లక్షల ఎనభైవేల క్యూ సెక్కులకుపైగా ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగేట్లను ఎత్తి నీటిని బయటకు వదిలేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. రెండు గేట్లు సాంకేతిక కారణాలతో లేపలేకపోయారు. దీంతో రెండులక్షల యాభైవేల క్యూసెక్కులకు మించి నీరు వదల్లేకపోతున్నారు. ప్రమాదపు అంచుల్లో ప్రాజెక్టు ఉండడంతో ముంపునకు గురయ్యేప్రాంతాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాండవాపూర్ వద్ద వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్త చర్యలుగా మంచిర్యాల, నిర్మల ప్రాంతాలకు రాకపోకలను నిలిపి వేశారు. వాస్తవంగా కడెం ప్రాజెక్టుకు సంబంధించి గత యేడాది జూన్ రెండోవారంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.అప్పుడు రెండు గేట్లు మొరాయించాయి.ఇన్‌ఫ్లో ఆరులక్షల ఎనభైవేల క్యూసెక్కులు దాటి, పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులకు మించి ఐదారు అడగులుపెరిగింది.అదృష్టవశాత్తు గండంతప్పింది. వెంటనే మరమ్మతులు చేసేందుకు చేసినహడావుడి అంతా ఇంతాకాదు. కానీ ఈసారికూడా రెండు గేట్లు మొరాయించడం అధికారుల సామర్థ్యానికి, శ్రద్ధకు,నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని చెప్పొచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు నదులను తలపిస్తున్నాయి.కొన్ని చోట్ల ఆరోడ్లను దాటేందుకుప్రయత్నించి వరదలో కొట్టుకుపోయిన సంఘటనల గూర్చి సమాచారం అందుతుంది. భద్రాది కొత్తగూడెం జిల్లా మొలకపల్లి మండలం పాములేరువాగు దాటేక్రమంలో సీతమ్మ అనే మహిళ కొట్టుకపోగా ఆమె కుమార్తె చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలను కాపాడుకుంది.అదే జిల్లాలో దుప్పితోగు వాగు దాటేందుకు ప్రయత్నిస్తూ ఒక ఆటోడ్రైవర్ ఆటోతోసహా వరదలో కొట్టుకుపోయాడు. మొత్తంమీద బుధవారం ఆకాశం చిల్లులు పడినట్లుగా ఒక్కసారిగావర్షాలు విరుచుకుపడ్డాయి. అయితే ఈ వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి.ఒక జిల్లాలో కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని గ్రామాల్లో చిరుజల్లులకే పరిమితమవుతున్నాయి. ఇందుకు కారణాలు ఎల్‌నినో వల్లేనని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు వేడెక్కడం మూలంగా ఉద్భవించే ఎల్‌నినోతో ప్రపంచవ్యాప్తంగాఉష్ణోగ్రతలు, వర్షపాతాల తీరుతెన్నులు మారిపోతాయి. కొన్నిచోట్ల కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు కోరలు చాస్తాయి. ఇండియాలో 2001 నుంచి 2020 మధ్యకాలంలో తొమ్మిది ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొంటే వాటిలో నాలుగేళ్ల కరవులు కాగా మిగిలినవి అతివృష్టికి కేంద్రాలయ్యాయి. మరో రెండు రోజులపాటు ఈఅతివృష్టి కొనసాగే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు చేస్తున్న హెచ్చరికలు జనాన్ని వణి కిస్తున్నాయి. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు కుంభవృష్టి సంభవిస్తే ప్రాజెక్టుల పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అవసరమైన అన్ని చర్యలకు రాజకీయాలకు అతీతంగా నేతలు నడుంకట్టాలి. ఆ బాధ్యతను పాలకులపైనే వదలిపెట్టకుండా స్థానిక ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ముందుకువచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయసహకారాలు అందించాలి.

# ప్రకృతి సహజత్వాన్ని కాపాడలేమా?

ఎన్ని విపత్తులు సంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్య వసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమానవాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి.



సుంకవల్లి సత్తిరాజు

శాస్త్రవేత్తలు ఇతర గ్రహాలపై ఎన్ని పరిశోధనలుచేసినా, ఆయా గ్రహాలపై జీవముందో లేదో భవిష్యత్తులో మానవాళి ఆవాసానికి ఇతర గ్రహాలు అనుకూలమో కాదో ఇంతవరకు సరైన నిర్ధారణకు రాలేకపోయారు.మానవ మనుగడకు ఆధారమైన భూగ్రహాన్ని కాదని,గాలి, నీరు లేని గ్రహాలపై పరిశోధనలకు ఇప్పటికే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అగ్రరాజ్యాలు ఎన్నో బిలియన్ల డాలర్లను ఖర్చుచేయడం జరిగింది. మానవ నివాసయోగ్యమైన భూమిని వదలిపెట్టి, జీవరాశుల ఉనికికి ప్రతికూలమైన ఇతర గ్రహాలపై, నిజమో కల్పితమో తెలియని గ్రహాంతర వాసుల గమనంపైన దృష్టి సారించడం హాస్యాస్పదమే కాగలదు. ఇంకా ఈ భూ ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆకలి, దరిద్రం, అనారోగ్యం వంటి సమస్యలతో అలమటిస్తున్నాయి. ఒకవైపు భూమి కలుషితాలతో నిండిపోతున్నది.భూవాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. గాలిలో నాణ్యత తగ్గిపోతున్నది. ప్రకృతిలో అనేక అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తున్నాయి. పర్యావరణం ఛిద్రమైపోతున్నది. మానవ ప్రేరిత తప్పిదాలతో భూగోళం భగభగమండుతున్నది. ఇలాంటి భయంకరమైన పరిస్థితులను చక్కదిద్దకుండా, అంతరిక్షంలో నివాసాలు ఏర్పటు చేసుకోవాలని ఆరాటపడడం, ఊహాల్లో తేలియాడడం నేల విడిచి సాము చేయడమే. త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడటమే కాగలదు. భూగోళం మానవాళికే కాకుండా సకల జీవరాశులకు ఒక వరం. చుట్టూ కొండలు, కోనలు, సెలయేళ్లు, నదీ నదాలు, సముద్రాలు, అడవులు, గాలి, నీరు వీటిమధ్య వేలాది జీవరాశులు తమ మనుగడ సాగిస్తున్నాయి. ఈ భూమిపై అనేక వనరులున్నాయి. జీవించడానికి తగిన పరిస్థితులున్నాయి. ఈ భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన ఒక అద్భుతమైన ఏర్పాటు ఉంది. ఇది ప్రకృతిలో ఒక భాగం. మనం నివసిస్తున్న భూగోళం ఇతర గ్రహారాశుల కంటే విభిన్నమైనది. విశిష్టమైనది. ఇతర గ్రహాల్లో లేని వాతావరణ అనుకూలతలు భూమిపై ఉన్నాయి. జీవరాశుల మనుగడకు భూమి ఆధారం. కోటాను కోట్ల జీవులతో, అనేక భౌతిక, రసాయనిక పదార్థాలతో నిండు కుండలా అగుపించే ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం. అలాకాకుండా ప్రకృతిని విధ్వంసం చేసి, ఏదో సాధించాలని తపనపడితే అది ప్రళయానికి మూలకారణమవుతుంది. ఈ సువిశాలమైన ధరిత్రిపై కేవలం 0.01 శాతం మాత్రమే మానవ సమూహాముంది. ఇంత స్వల్పస్థాయిలో ఉన్న మనం ప్రకృతిలో 90 శాతంపైగా ఇమిడి ఉన్న ఇతర జీవరాశులను, సహజ వనరులను వాటి మనుగడకు అవసరమైన పరిస్థితులను నాశనం చేస్తూ భూగోళంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. ప్రకృతిలో జీవవైవిధ్యం నాశనం చేయడం వలన అడవులను, నరికివేయడంవలన, మానవ అవసరాల కోసం ప్రకృతిలోని సహజ సిద్ధమైన రక్షణను విచ్ఛిన్నం చేయడం వలన భూతలం వేడెక్కి అనేక జీవరాశులు నశించిపోతున్నాయి. చెరువులను విధ్వంసం చేయడం, ఆకాశాన్నంటే భవనాలను నిర్మించడం వలన వివిధ రకాల కాంక్రీటు నిర్మాణాల వలన చినుకుపడితే చాలు నీరుపోయే మార్గం లేక మహానగరాలు మునిగిపోతున్నాయి. చెట్లను నరికేయడం, చెరువులను ధ్వంసం చేయడం, అవసరం లేకపోయినా ఆర్భాటం కోసం ఆకాశ హార్మ్యాలను నిర్మించడం, భూమిని క్రమక్షయానికి గురిచేయడం వంటి విధ్వంస చర్యలను నిలువరించకపోతే రాగల విపత్కర పరిణామాలు వర్ణనాతీతంగా ఉంటాయి. మానవ ఆధిక్యత, ఆధిపత్యం బయోడైవర్సిటీని నాశనం చేస్తున్నది. ప్రకృతి ప్రసాదించిన వనరులను విచ్చలవిడిగా వినియోగించడం, మానవ ఆవాసాలకు పచ్చని పుడమిని విధ్వంసం చేయడం అజ్ఞానం. ప్రకృతి ఒక అక్షయపాత్ర లాంటిది. బంగారు బాతు లాంటిది. ఎన్నో సహజ సంపదలను స్వార్థబుద్ధితో ఒకేసారి కబళించాలని యోచన చేయడం వినాశనానికి హేతువు. ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే మనతోపాటు అన్ని జీవరాశులు మనుగడ సాగించాలి. ఈ ప్రకృతిలో ప్రతీ




జీవరాశికి ఒక ప్రత్యేకత ఉంది. అయితే మానవ విధ్వంస కార్యకలాపాల వలన, కాలుష్య కారకాల వలన అనేక జీవరాశులు అంతర్థానమైపోయాయి. మరికొద్ది సంవత్సరాల్లో మిగిలిన జీవజాలం కూడా ఈ భూమిపై మనుగడ సాగించే పరిస్థితులుండవు. మనం నివసించే భూమి పర్యావరణ, వాతావరణ మార్పుల ఫలితంగా మానవ నివాసానికి ప్రతికూలంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిపై, పర్యావరణంపై, భూగ్రహ పరిరక్షణపై అవగాహన పెంపొందించి రాబోవు విపత్తును నిలువరించాలనే ఉద్దేశ్యంతో పలు అంతర్జాతీయ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం ప్రతి యేటా జులై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నాం. జీవ వైవిధ్యానికి, అటవీ సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ వంటి సంస్థలు ప్రకృతి పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి సంకల్పించడం హర్షదాయకం. దీనితోపాటు అన్నిదేశాల ప్రభుత్వాలు ప్రకృతి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందమైన ప్రకృతిలో మమేకమైన మనం ప్రకృతి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ పర్యావరణాన్ని కలుషితం చేయడం పచ్చదనాన్ని నిర్వీర్యంచేస్తూ, హానికారక రసాయనాల మధ్య అత్యంత సౌకర్యవంతంగా జీవిస్తున్నామనే భ్రమలో ఉన్నాం. కోట్ల సంఖ్యలో రోడ్లపై తిరిగే వాహనాలు బిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను వెదజల్లుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం మానవ జీవితాలకు మరణశాసనం లిఖిస్తున్నాయి. శాస్త్ర విజ్ఞానం వలన రూపొందించబడ్డ అనేక యంత్రాలు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, వ్యవసాయంలో, పరిశ్రమల్లో వినియోగించే రసాయనాలు అత్యంత హానికరమైన కాలుష్యాన్ని వెదజల్లుతూ, వాతావరణాన్ని కలుషితం చేస్తూ, పర్యావరణానికి, ప్రకృతికి చేటు తెస్తున్నాయి. ఆరోగ్యవంతమైన ప్రకృతిలో అనారోగ్యవంతమైన కాలుష్యాన్ని నింపి స్వీయ వినాశనాన్ని కొనితెచ్చుకుంటున్నమానవ ఆలోచనల్లో మార్పురావాలి. ప్రస్తుతం ఎనిమిది బిలియన్ల జనాభాకు సరిపడా వనరులను ప్రకృతి నుండి వినియోగించడం వలన వనరుల కొరత ఏర్పడుతుంది. మానవ విజ్ఞానమే ఇందుకు తగిన పరిష్కారం అన్వేషించాలి. ప్రకృతికి హానికలిగించని రీతిలో సైన్స్ పరిశోధనలు సాగాలి. అనవసరమైన,కృత్రిమమైన జీవన పద్ధతులకు స్వస్తి చెప్పాలి. ప్రకృతికి హాని కలిగించని సహజ సిద్ధమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపి, సముద్ర జీవులను రక్షించడంద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. అలాగే మానవాళికి శాపంలా మారిన కాలుష్య భూతాన్ని నిలువరించాలి. మానవ చర్యల వలనే అధిక శాతం కాలుష్యం ఏర్పడుతున్నది. మనం వినియోగించే శిలాజ ఇంధనాల వలన విపరీతమైన కాలుష్యం ఏర్పడుతున్నది.ప్రకృతిలో సహజంగా లభించే గాలి,సూర్యకాంతిని వినియోగించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. పునరుత్పాదక శక్తివనరులు ఎప్పటికీ తరగవు. పునరుత్పాదక శక్తివనరులను వినియోగించి అతి తక్కువఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. పచ్చని ప్రకృతి జీవకోటి మనుగడను, జీవజాతికి నెలవైన ధరిత్రిని పదికాలాలపాటు పదిలంగా కాపాడగలదు. కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న మానవాళిని కాపాడాలంటే విరివిగా మొక్కలను పెంచాలి. అడవులను సంరక్షించాలి.ప్రపంచంలో సుమారు పదిబిలియన్ల ఎకరాల అటవీప్రాంతం ఉంది. భారతదేశ భూభాగంలో సుమారు 25శాతం అటవీ విస్తీర్ణం కలదు. ప్రతిసంవత్సరం ప్రపంచంలో పది మిలియన్ల హెక్టార్లలో అడవులను నరికివేయడం వాటిస్థానంలో సగం అడవులను పెంచడం జరుగుతున్నది. అంటే యేటా సగం అడవులను విధ్వంసం చేస్తున్నాం.ఇలాంటి ప్రకృతి విధ్వంస కార్యకలాపాలను అరికట్టాలి. మనం సైన్స్ అందించిన ఫలితాలను ఆస్వాదిస్తూ, ప్రకృతిలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని తృణీకరిస్తున్నాం. దాని ఫలితమే కృత్రిమ జీవన విధానం. స్వార్థం, సమూహం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసంవినియోగపడితే అలాంటి స్వార్థంఇతర మానవ జాతికిఉపద్రవంగా మారడంఖాయం.ఎన్ని విపత్తులుసంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్యవసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమానవాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి. ●

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవెన్‌సన్

తమకు సంబంధించిన విషయాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించే కళే రాజకీయాలు.




సాల్ వాలేరి

# కాలేయ వ్యాధి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతి పెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించడంలో, శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం ప్రతి యేటా జులై 28న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.వైరల్ హైపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హైపటైటిస్ నిర్మూలించేలా ప్రపంచ నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హైపటైటిస్‌తో బాధపడుతున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హైపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజు జులై 28 నాడు జరుపబడుతుంది. ప్రతి సంవత్సరం 100కిపైగా దేశాలలో ప్రదర్శనలు,ప్రచారాలు, కచేరీలు, టాక్‌షోలు, ఫ్లాష్‌మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. 2004 అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్,బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హైపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేర్వేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగులసమూహాల సహకారంతో ప్రపంచ హైపటైటిస్ అలయన్స్‌సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయవ్యాధి దినోత్సవంగా ప్రకటించింది.కాలేయవ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్‌లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్‌బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజైన జులై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ ప్రతిపాదించాడు. 2010 మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జులై 28న ప్రపంచకాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించబడింది.కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావి తం చూపిస్తుంది. ఈ వ్యాధితీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికిగురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22శాతం మంది 30 ఏళ్ల లోపు వారుంటే 40 యేళ్లలోపు వారు 25.8శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60యేళ్లలోపువారు 21.74 శాతం ఉండడంగమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్‌ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస బరువుతో ఉన్నవారు, ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. ఇలా ప్రతి పది మందిలో ఐదారుగురు ఈసమస్యతో బాధపడుతుండడం ఆందోళన కలిగించే అంశం. కాలేయ మార్పిడి తప్పనిసరైన పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా,వయసు, బ్లడ్ గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు.ఒకవేళ మ్యాచ్ అయినాప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించినస్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వఉంచిన ఆహారపదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ కొవ్వులు, కృత్రిమ చక్కెరలుంటాయి. ఇవి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపించగలవు. ఊబకాయం,అస్తవ్యస్త జీవక్రియలు, జీర్ణాశయ పనితీరు మందగింపు,మూత్రాశయ సంబంధిత సమస్యలు,రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చుమీరడం, రక్తపోటు,హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికికారణం అవుతుంటాయి.ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్నికలిగించి ఫైబ్రోసిస్‌కుదారితీస్తుంది. ముఖ్యంగా డీప్‌ఫ్రైచేసిన నిల్వఉంచి ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధికకొవ్వులు పేర్కొనిపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. నోటిద్వారా తీసుకున్న ఏఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదోఒక రూపంలో చేరుతుంది.కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణధాన్యాలు,ప్రోటీన్లు,పాల పదార్థాలు, పండ్లు,కూరగాయలు,ఆరోగ్యకర కొవ్వుపదార్థాలు తీసుకోవడంతో కాలేయం ఆరోగ్యంగాఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు. ●

# ప్రజావాక్కు



## దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి కొంతకాలంపాటు ఎదురులేకుండా తమ పలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్లమనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాల కోసం రాజకీయవాదులు ఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరి వల్ల దేశానికి కలిగేనష్టం అపారమైనది.ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సృజనాత్మకతను పెంపొందించాలి

సృజనకూ,చదువుకూ అవినాభావ సంబంధంఉంది. సృజననుపెంచేదే చదువు.కాబట్టి రెండూ ఏకకాలంలో సాగాలి. పూర్వకాలంలో గురుకుల విద్యా విధానంలో ఈ విధమైన విద్యావ్యవస్థ ఉండగా బ్రిటిష్ వారి కాలంలో వారి అవసరాలకోసం భారతీయులను గుమాస్తాలుగా తయారు చేయడానికి అనువైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కొద్ది మార్పులతో అదే విద్యావిధానం కొనసాగుతుండడం దురదృష్టకరం. ఎల్‌కెజి నుండి ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలే లక్ష్యంగా విద్యాబోధన సాగుతోంది. ఆటపాటలకు, సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలు వంటి సాఫ్ట్ స్కిల్స్‌కు తిలోదకాలిచ్చి ర్యాంకులు, మార్కులు తెచ్చిపెట్టే బట్టీ విద్యావిధానం అమలులో ఉన్నంతవరకు విద్యార్థులకుఎటువంటి ప్రయోజనంకలగదు.పరిశ్రమల్లో నైపుణ్యం కావాలంటున్నారు.ఐఐటి,ఎన్‌ఐటివంటి ఉన్నతవిద్యాసంస్థలో తప్పితే నైపుణ్యం పెంచేచదువులు కానరావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## జాబ్ క్యాలెండర్‌లోనే ఉద్యోగాలు!

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదులసంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు.మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడినుంచి వచ్చాయో ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

## ఆలులేదు చూలు లేదు..

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ గెలిస్తే, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఇందులో ఏ అనుమానం లేదు. ఒక వేళబిజెపి గెలిస్తేఅధిష్టానంఅందరికి ఆయోగ్యమైనవారిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపికచేస్తుంది. అందుకు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఎదురు చెప్పరు. అయితే ఓ.కె అంటారు. ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకటి గెలిస్తే ఏ గొడవా ఉండదు. అదే కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని నాక్కావాలంటే నాకావాలని పది మంది పరిగెత్తుకు వస్తారు. వారిలో ఒకరిని ఎంపిక చేయడానికి అధిష్టానానికి ఎంతకాలం పడుతుందో తెలియదు.ఎంపిక చేసిన అభ్యర్థి కొందరికి నచ్చదు. దాంతో అసమ్మితి, అసంతృప్తి విమర్శలు షరా మామూలుగా మొదలవుతాయి. ఈ గొడవలతో పాలన గాడి తప్పుతుంది. రాజకీయసంక్షోభం తలెత్తుతుంది. యేడాది తిరిగేసరికి ముఖ్యమంత్రి మార్పు జరుగుతుంది. కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే ఇంత కథ ఉంటుంది. అయినా ఇప్పుడే ఎందుకు ఈ చర్చ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వర్షాలు.. జాగ్రత్తలు

కాలానుగుణంగా దేశవ్యాప్తంగా వర్షాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో అదే రీతిలో ఇబ్బందులూ చూస్తాం.ఏ పని ప్రారంభించాలన్నా అవాంతరాలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రోజూ విద్యుత్ అంతరాయాలుఏర్పడతాయి.ఇక ముఖ్యంగా చెప్పాలంటే విద్యుత్స్తంభాలతో ప్రమాదాలు జరుగుతాయి. ఏదో చోట విద్యుద్ఘాతాలు సంభవిస్తుంటాయి.వాన నీటిలో నడుస్తూ వెళ్తున్నప్పుడు కరెంటు స్తంభాలు అనుకోకుండా తాకినప్పుడు, విద్యుత్ తీగల కింద నిల్చున్నప్పుడు తెగిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.ఇందులో జనం నిర్లక్ష్యం,అశ్రద్ధ, చిన్నపిల్లల ఆటలు, తప్పిదాలు, ఇతర కారణాలతో అవి ప్రాణాలు బలి తీసుకునే యమపాశాలవుతున్నాయి. ఈ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడో వంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధన సంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

# పేదరిక నిర్మూలనకు ఎన్నో సవాళ్లు

డి.జె మోహనరావు

ప్రాచీన కాలంలో ప్రజల పేదరికాన్ని గణించడంలో కేవలం కూడు, గూడు, గుడ్డ అంటే పొట్ట నింపుకోవడానికి తిండి, తలదాచుకోవడానికి ఇల్లు, ఒళ్లు కప్పుకోడానికి బట్ట, ఈ మూడు కారకాలు మాత్రమే ప్రధాన భూమిక పోషించాయి. కాలక్రమేణా మనిషి అవసరాలు పెరగడం వలన ఆధునిక సమాజంలో పేదరికాన్ని అంచనా వేయడంలో మరికొన్ని పరిశీలనలను చేర్చవలసి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పేదరికాన్ని లెక్కించడంలో 2010 సంవత్సరం నుండి యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యు.యన్.డి.సి), ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా బహుమితీయ పేదరిక సూచిక (గ్లోబల్‌మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ -యం.పి.ఐ) నివేదికలను ప్రతీ సంవత్సరం విడుదల చేస్తున్నాయి. 2023 సంవత్సరానికి గాను జులై 11వ తేదీన నివేదికను విడుదల చేశాయి. ఈ నివేదిక ప్రధానంగా ఒక కుటుంబ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఈ మూడింటిలో మరికొన్ని సూచికలు ఉన్నాయి. అవి ఆరోగ్య కొలమానంలో పిల్లల మరణాలు, పోషణ అనే రెండు సూచికలు, విద్యా కొలమానంలో పాఠశాల విద్యాసంవత్సరాలు, పాఠశాల హాజరు అనే రెండు సూచికలు, జీవన ప్రమాణ కొలమానంలో వంటచెరకు,పారిశుద్ధ్యం, తాగు నీరు, విద్యుత్,గృహం, ఆస్తులు అనే ఆరు సూచికలు కలవు. మొత్తం 10సూచికలను ఆధారంగా చేసుకొని కుటుంబ పేదరికాన్ని లెక్కిస్తారు. ఈ పది సూచికాలలో మూడింట ఒక వంతు లేదా అంతకంటే ఎక్కువ కోల్పోయినట్లయితే వారు బహుమితీయంగా పేదవారిగా ఒక సగం లేదా అంతకంటే ఎక్కువ సూచికలను కోల్పోయిన వారు తీవ్ర బహుమీతియ పేదరికంలో జీవిస్తున్నారని లెక్కిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల పేదరిక స్థితిగతులను గణించి నివేదికను విడుదల చేశారు.మొత్తం 6.1 బిలియన్ ప్రజల్లో 1.1 బిలియన్ల (18శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8 శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9 శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు,అరబ్ దేశాల్లో 53 మిలియన్లు, లాటిన్ అమెరికా, కరేబియాన్ దేశాలలో 33 మిలియన్లు,



యూరప్ మధ్య ఆసియా దేశాలలో రెండు మిలియన్ల మంది పేద ప్రజలు ఉన్నారు. ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్పఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566మిలియన్లు మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే! 84 శాతం మది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉంది. భారతదేశంతోసహా 25దేశాలు 15 సంవత్సరాలలో తమ గ్లోబల్ యం.పి.ఐ విలువలను విజయవంతంగా సగానికి తగ్గించాయి. ఈ దేశాల్లో కంబోడియా, చైనా, కాంగో, హోండురాస్, ఇండియా, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం ఉన్నాయి. అయితే కొవిడ్-19 మహమ్మారి కాలంలో సమగ్ర డేటాలేకపోవడం తక్షణ అవకాశాలను అంచనావేయడంలో సవాళ్లను కలిగిస్తుంది. 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-2006లో 44.3శాతం నుండి 2019-2021 లో 11.8శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5 శాతం నుండి 1.5శాతానికి తగ్గాయి. తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు వెనుకబడిన వారిశాతం ఈకాలంలో 16.4 నుండి 2.7కి,విద్యుత్ (29 శాతం నుండి 2.1 శాతానికి), గృహ నిర్మాణ 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు,సామాజిక ఆర్థిక సమూహాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతోసహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర సామాజిక అభివృద్ధి పథకాలు అయిన మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, గ్రామీణ కౌసల్య యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన, మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలనా పథకాలు అమలు చేయడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. ఈ సంవత్సరంలోనే మనదేశ జనాభా చైనాను అధిగమించింది. పేదరికం పెరగకుండా ఉండాలంటే మన ముందు ఎన్నోసవాళ్లు ఉన్నాయి. 2030నాటికి ప్రతిచోటా పేదరికాన్ని అన్నిరకాలుగా అంతంచేయాలని నివేదికలో తెలిపారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




## బెంగళూరు ఉగ్రవాదులను సిసిబికి అప్పగించాలి: ప్రత్యేక కోర్టు ఆదేశాలు

**బెంగళూరు, జులై 27:** బెంగళూరులో ఇటీవల జరిగిన వరుస బాంబు పేలుళ్ల కుట్రలో అరెస్టు అయిన ఐదుగురు అనుమానిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను 10 రోజుల పోలీసు కస్టడీకి తరలించాలని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. జూన్ 19న హెబ్బాళ సమీపంలోని సుల్తాన్ పాళ్యకు చెందిన సయ్యద్ సుహైల్ ఖాన్ ఇంటిపై బెంగళూరు సిసిబి పోలీసులు దాడులు చేశారు. తర్వాత పులకేశి నగర్కు చెందిన సోహైల్, మహ్మద్ ఫైజల్ రబ్బానీ, కొడిగేహళ్లికి చెందిన మహ్మద్ ఉమర్, జహీద్ తబ్రేజ్, ఆర్టీ నగర్కు చెందిన సయ్యద్ ముదస్సీర్ పాషాలను బెంగళూరు సిసిబి పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం బెంగళూరు సిసిబి అధికారులు అతడిని 7 రోజుల పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసులో విచారణ నిమిత్తం జైలులో ఉన్న 2008 బెంగళూరు వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితుడు నసీర్ను అరెస్టు చేసేందుకు బాడీ వారెంట్ జారీచేయాలని కోరుతూ బెంగళూరు సిసిబి పోలీసులు ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం నసీర్ను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది. ఐటీహబ్ బెంగళూరును చాలాకాలం నుంచి ఉగ్రవాదులు టార్గెట్ చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంతకుముందు కూడా బెంగళూరులో వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. ఐటీహబ్ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే మన ఉనికిని చాటుకున్నట్లు అవుతుందని ఉగ్రవాదులు బెంగళూరును టార్గెట్ చేసుకునే అవకాశముందని గతంలో పోలీసు అధికారులు అనుమానం వ్యక్తంచేశారు.



## మణిపూర్ విద్యార్థులకు.. ఢిల్లీ పాఠశాలల్లో అడ్మిషన్లు!

**న్యూఢిల్లీ, జులై 27:** హింసతో మణిపూర్ అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి పిల్లల భవిష్యత్తుపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలోని వివిధ పాఠశాలల్లో మణిపూర్ బాధిత పిల్లలకు తాత్కాలికంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. ప్రవేశాలను సులభతరం చేసేలా విద్యాశాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీచేసింది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఈ అడ్మిషన్లు ఇవ్వనున్నారు. పిల్లలకు ప్రవేశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చింది. అయితే మణిపూర్ ప్రభుత్వం లేదా సిడబ్ల్యూసీ జారీ చేసిన మార్క్ షీట్లు ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. దీంతోపాటు వారికి నివాస రుజువు పొందడానికి సహాయం చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించింది. స్టూడెంట్ ఆర్గనైజేషన్ అడ్మిషన్ కోసం ఎస్ఓఈ, డిడిఇలలో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అడ్మిషన్ డైరెక్టర్ నందిని మహారాజ్ అధ్యక్షతన జులై 5న జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాలలకు అనుగుణంగా విద్యార్థులకు వారి కుటుంబాలకు సలహాదారుగా విభిన్న సేవలు అందిస్తుంది. వీరితో పాటు సెకండరీ విద్యార్థులకు కూడా అడ్మిషన్ ఇవ్వనున్నారు. అవసరమైన పత్రాలు లేని విద్యార్థులతో ఫోన్లో సంప్రదించి అడ్మిషన్లు కల్పించాలని డిడిఇ, ఎస్ఓఎస్లను విద్యాశాఖ ఆదేశించింది. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ ఇంఛార్జి ఉంటారు.



## ఎట్టకేలకు ఇడి డైరెక్టర్ పదవీకాలం పెంచిన సుప్రీంకోర్టు

### సెప్టెంబరు 15దాకా కొనసాగనున్న సంజయ్ మిశ్రా

**న్యూఢిల్లీ, జులై 27:** ప్రజలు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) డైరెక్టర్ సంజయ్కుమార్ మిశ్రా పదవీకాలాన్ని సెప్టెంబరు 15 వరకు పొడిగించామని సుప్రీంకోర్టు గురువారం ప్రత్యేక విచారణ సందర్భంగా పేర్కొన్నది. అయితే...ఇడి డైరెక్టర్గా మిశ్రా కొనసాగడం చెల్లదని, ఆలాగే వేరొకరిని నియమించాలని జులై 11న ఆదేశించింది. అంతేకాకుండా ఈనెల 31వ తేదీన పదవి నుంచి తప్పుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే...సరిగ్గా తుదిగడువుకు నాలుగురోజుల ముందు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అత్యవసర దరఖాస్తును దాఖలు చేసింది. దేశానికి కీలకమైన తరుణంలో ఇడి డైరెక్టరుగా మిశ్రా అవసరం ఎంతగానో ఉందని, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్)ను సమన్వయంతో కొనసాగించే దానికి ఆయన పదవిలో ఉండడంఅవసరమని కేంద్రప్రభుత్వం ఆ దరఖాస్తులో పేర్కొన్నది.ఆయన వచ్చే అక్టోబరు 15వరకు పదవిలో కొనసాగేలా సుప్రీంకోర్టు అనుమతించాలని కోరింది. మిశ్రా ఇప్పటికే మూడోసారి పొడిగింపులో ఉండటమేకాక, ఇడి చీఫ్గా పదవి యేడాది కొనసాగుతున్నారు. ప్రస్తుతం దేశం అంతర్జాతీయ గౌరవం ప్రమాదంలో పడిందని కేంద్రం సుప్రీంకోర్టులో విజ్ఞప్తి చేసింది. సాధారణ పరిస్థితుల్లోనైతే ఒకసారి కోర్టు మిశ్రా కొనసాగింపు చట్టవిరుద్ధమని ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు స్వీకరించేది కాదన్నారు. కానీ, ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని స్పెషల్ బెంచ్ మిశ్రాను వచ్చే సెప్టెంబరు 15వరకు ఇడి డైరెక్టరుగా కొనసాగేందుకు అనుమతి ఇచ్చింది. ఈ బెంచ్లో జస్టిస్ విక్రమ్నాథ్, సంజయ్ కరోల్ ఉన్నారు. మిశ్రాకు ఇదే డైరెక్టరుగా ఇదే చివరి అవకాశమని, ఇకమీదట కేంద్రం నుంచి పొడిగింపుపై ఎటువంటి దరఖాస్తులను అనుమతించబోమని సుప్రీంకోర్టు స్పెషల్ బెంచ్ స్పష్టం చేసింది. అంతేకాకుండా వచ్చే సెప్టెంబరు 15-16 అర్ధరాత్రితో మిశ్రా పదవీకాలం ముగుస్తుందని పేర్కొన్నది.

## దేశంలో కరోనా తాజా కేసులు-42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై27:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి.మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,49,95,434కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,067 మంది కోలుకోగా 1452మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,70,101కి చేరగా,80,21,475మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 69,07,095కిచేరింది.అందులో 68,34,137 మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

## శరణార్థులకు ఖలిస్థానీ ముసుగు.. శిక్షణనిస్తున్న యుకె న్యాయవాదులు

**లండన్, జులై 27:** భారత్ నుంచి అక్రమంగా యుకేలోకి ప్రవేశించిన శరణార్థులకు ఆ దేశంలో ఆశ్రయం కల్పించేందుకు స్థానిక న్యాయవాదులు ఖలిస్థానీ ముసుగు తొడుగుతున్నారని డెయిలీ మెయిల్ పత్రిక వెల్లడించింది. శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు రూపొందించిన చట్టాల్లోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ఇందుకోసం డెయిలీ మెయిల్ పత్రిక ప్రత్యేకంగా రహస్య ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. సముద్రమార్గం ద్వారా చిన్న పడవల్లో యుకెకు చేరుకున్న భారతీయులకు స్వదేశంలో ప్రాణహాని ఉందని కోర్టులను నమ్మిస్తున్నట్లు తెలిపింది. 'భారత్ నుంచి యుకెలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి వేర్వేరు కారణాలను సాకుగా చూపి, వారి ప్రాణాలకు భారత్లో ముప్పు ఉందని బ్రిటన్లోని న్యాయస్థానాలను నమ్మిస్తున్నారు. ఇందుకోసం కుల, మతాంతర ప్రేమ వ్యవహారాలు, ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం, స్వలింగ



సంపర్కులు కావడం, ఖలీస్థాన్కు మద్దతు పలకడం, రైతుఆందోళనల్లో పాల్గొనడం వంటి వాటిని కారణాలుగా చూపుతున్నారు. అక్రమంగా వలస వచ్చిన వారిని యుకె న్యాయస్థానంలో ప్రశ్నించినప్పుడు, పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణం చెప్పాలని న్యాయవాదులు సూచిస్తున్నారు' అని సదరు పత్రిక తెలిపింది.

ఇందుకోసం న్యాయవాదులు ఒక్కో శరణార్థి నుంచి 5వేల నుంచి 10వేల పౌండ్లు వసూలు చేస్తున్నారని వెల్లడించింది. యుకెలో ఆశ్రయం పొందాలంటే శరణార్థులు పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణాన్ని న్యాయమూర్తి ఎదుట చెప్పేలా వారికి శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 40కిపైగా న్యాయ సంస్థలపై యుకె అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఈ పత్రిక కథనాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ట్విట్టర్లో షేర్చేశారు. 'లేబర్ పార్టీ, న్యాయవాదులు, క్రిమినల్ గ్యాంగ్లు అన్ని ఒకేవైపు ఉన్నాయి. చట్టవిరుద్ధంగా శరణార్థులను దేశంలోకి తీసుకొచ్చే వ్యవస్థను వారు ప్రోత్సహిస్తున్నారు' అని ట్వీట చేశారు. ఈ ట్వీట్పై బ్రిటన్ బార్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తంచేసింది.'ప్రధాని వ్యాఖ్యలు యుకె న్యాయవాదులు, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. బార్ కౌన్సిల్ పరిధిలోని న్యాయవాదులు ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం' అని బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ శామ్ టౌన్ఎండ్ తెలిపారు.

## 'గృహలక్ష్మి'కి పోటెత్తిన మహిళలు.. 6 రోజుల్లో 60 లక్షల దరఖాస్తులు

**బెంగళూరు, జులై 27:** కర్ణాటక ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. సగటున రోజుకు 10 లక్షల మంది ఈ స్కీమ్కు దరఖాస్తు చేసుకొంటున్నారు. పథకాన్ని ప్రారంభించిన తొలి ఆరు రోజుల్లోనే 60లక్షల మందికి పైగా గృహలక్ష్మికి అప్లికేషన్లు సమర్పించారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. జులై 19న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య గృహలక్ష్మి పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.28 కోట్ల మంది అర్హులైన మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని సిఎం తెలిపారు. అర్హులైన వారికి ప్రతి నెలా రూ.2వేలను ఇవ్వనున్నారు. అంటే యేడాదికి రూ.24వేలను మహిళలకు అందించ నున్నారు. గతవారం ఈ పథకం ప్రారంభం కాగా, తొలి ఆరు రోజుల్లోనే 62 లక్షల మంది దీనికి దరఖాస్తు




చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'ఈ పథకానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ వారాంతానికి 70లక్షల అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకుంటారని భావిస్తున్నాం' అని సీనియర్ అధికారి ఒకరు వెల్లడిచారు. అర్హులైన లబ్ధిదారులకు ఆగస్టు 16 తర్వాత నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ కానుందని సిఎం ఇప్పటికే చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఐదుగ్యారెంటీలు ప్రకటించిన విషయం విదితమే. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 200యూనిట్లు ఉచిత కరెంటు,మహిళలకు నెలకు రూ.2వేలు, బిపిఎల్ కుటుంబానికి ఉచితంగా పదికిలోలబియ్యం, నిరుద్యోగులకు రూ.3 వేలభృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలు కీలకమైనవి.




## పుతిన్ కలల వంతెనపై దాడి చేసింది మేమే: అంగీకరించిన ఉక్రెయిన్

**కీవ్, జులై 27:** రష్యా-క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై గత యేడాది భారీ పేలుడు జరిగింది. దాంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ కలల వంతెన కొంతభాగం కూలింది. అప్పట్లో దాడి చేసింది తామేనని మొదటిసారి ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ మేరకు ఆ దేశ నిఘా సంస్థ బాధ్యత తీసుకుంది. ఉక్రెయిన్ నిఘా సంస్థ (ఎస్బియూ) చీఫ్ వాసిల్ మాల్యుక్ ఈ దాడి గురించి స్పందించారు. ఆయన మాటలు అక్కడి టివిలో ప్రసారం అయ్యాయి. 'మేం ఎన్నో ఆపరేషన్లు నిర్వహించాం. అందులో కొన్ని ప్రత్యేకమైన ఆపరేషన్లు ఉన్నాయి. వాటిలో మేం విజయం సాధించిన తర్వాత వాటి వివరాలు బహిరంగంగా చెప్పగలం. గత యేడాది అక్టోబర్ 8వ తేదీన క్రిమియా వంతెనపై జరిపిన దాడి అలాంటి వాటిలో ఒకటి. అలాగే మేం ఇతరుల చర్యల గురించి ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడం' అని మాల్యుక్ వెల్లడించారు. గత యేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ 70వ పుట్టిన రోజు చేసుకున్న మరుసటి రోజే క్రిమియా వంతెనపై దాడి జరిగింది. ఆ వంతెనపై ట్రక్కు బాంబు పేలడంతో సమీపంలోని రైలు వంతెనపై చమురు ట్యాంకర్లు మంటల్లో చిక్కుకొన్నాయి. ఆ దాడి తీవ్రతకు వంతెన కొంతభాగం కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు అప్పట్లో అధికారులు వెల్లడించారు.అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన ఈ నల్ల సముద్రంపై ఆధిపత్యంకోసం తీవ్రంగా యత్నిస్తోన్న రష్యా, 2014లో క్రిమియా ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంది.ఆ తర్వాత 2018లో 3బిలియన్ డాలర్లు వెచ్చించి కెర్చ్ జలసంధిపై రోడ్డు, రైలు వంతెనను నిర్మించింది. ఈ వంతెనపై దాడికి తాము కారణం కాదనిఇంతకాలం తోసిపుచ్చిన ఉక్రెయిన్,తాజాగా తొలిసారి బాధ్యతతీసుకుంది.

## రాజస్థాన్ సిఎం అలక.. ఆపై ప్రధానికి అలా ఆహ్వానం

**జైపూర్,జులై 27:** ప్రధాని కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమంలో తన ఆహ్వాన ప్రసంగానికి సమయం ఇవ్వనందున తాను కార్యక్రమానికి హాజరు కావడంలేదని ఈ విధంగా ట్విట్టర్లో మా ఆహ్వానాన్ని అందుకోండంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ నరేంద్ర మోడీకి ఆహ్వానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, ఆయన వీలైనంత తొందరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. శిఖర్ వేదికగా కిసాన్ సమ్మాన్ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు రాజస్థాన్ విచ్చేశారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. అంతకు ముందు ఈ కార్యక్రమానికి షెడ్యూలును విడుదల చేసింది ప్రధాని కార్యాలయం. కానీ అందులో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ పేరు లేకపోవడంతో కోపగించి తాను కూడా ప్రధానిని ఆహ్వానించడానికి వెళ్లడం లేదని ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఇదే ట్విట్టర్ వేదికగా ప్రధానికి ఆహ్వానాన్ని తెలుపుతున్నానని అన్నారు.
అశోక్ గెహ్లోట్ తన సందేశంలో ఏమని రాశారంటే, గౌరనీయులైన ప్రధాన మంత్రి గారికి, మీ కార్యాలయం వారు కార్యక్రమానికి ముందుగా ఉండాల్సిన నా 3 నిమిషాల ఆహ్వాన ప్రసంగాన్ని తొలగించిన కారణంగా నేను స్వయంగా వచ్చి మీకు ఆహ్వానం తెలపలేకపోతున్నాను. అందుకే ఈ ట్విట్టర్ మాధ్యమం ద్వారా మీకు ఆహ్వానం తెలుపుతున్నానని, గడచిన ఆరు నెలల్లో ఏడో సారి పర్యటిస్తున్న మీరు అక్కడకు వచ్చి ఆహ్వానించి మీకు కొన్ని డిమాండ్లను తెలపాలని అనుకున్నాను. కానీ అది కుదరకపోవడతో ఈ



మాధ్యమం ద్వారా వాటిని మీ ముందుంచుతున్నానని ఐదు డిమాండ్లను రాశారు. దీనికి బదులుగా ప్రధాని కార్యాలయం స్పందిస్తూ, ప్రోటోకాల్ ప్రకారం మొదట షెడ్యూలులో మీ ఆహ్వాన ప్రసంగం చేర్చడం జరిగింది. కానీ మీ కార్యాలయం నుంచి మీరు కార్యక్రమానికి హాజరుకావడవం లేదని తెలిపారు. ప్రధాని గత పర్యటనల్లో మిమ్మల్ని ఆహ్వానించిన ప్రతిసారి మీకు హాజరయ్యారు. ఈ రోజు కార్యక్రమానికి కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. అభివృద్ధి కార్యక్రమాల ఫలకాల మీద కూడా ఈ మీ పేరును చేర్చడంజరిగింది. మీకు తగిలిన గాయం మిమ్మల్ని ఇబ్బంది పెట్టనంతవరకు మీరు కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానిస్తున్నామని రాసింది.

## క్విట్ 'ఇండియా' అంటూ విపక్ష కూటమిపై ప్రధాని మోడీ ఫైర్

**న్యూఢిల్లీ, జులై 27:** నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లుజివ్ అలయన్స్ పేరిట తమకు వ్యతిరేకంగా కూటమి కట్టిన విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి విరుచుకుపడ్డారు. నాడు మహాత్మా గాంధీ క్విట్ ఇండియా నినాదం చేశారని, ఇప్పుటు అవినీతి, రాజకీయాలను దేశం నుంచి పారదోలేందుకు క్విట్ ఇండియా అనాల్సి వస్తోందని విమర్శించారు. రాజస్థాన్లోని సికార్లో ఏర్పాటు చేసిన ఓ భారీ సభలో మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా అనే ముద్రవేసుకుని గతంలో యుపిఎ హయాంలో తాము చేసిన ఘన కార్యాలను కప్పిపుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వారు నిజంగా భారతదేశంపట్ల శ్రద్ధ ఉన్నవారైతే, మన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని విదేశీయులను కోరతారా? అని ప్రశ్నించారు. క్విట్ ఇండియా అన్నది మహాత్మాగాంధీ నినాదం, అవినీతిపరులు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు, మందీమార్బలంతో రాజకీయాలు చేయాలకునేవారు దేశం విడిచిపోవాలంటే మేం ఇవాళ క్విట్ఇండియా అంటున్నాం. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఇండియా అంటే ఇందిరానే, ఇందిరా అంటే ఇండియానే అని ప్రచారం చేసుకున్నారు. కానీ ప్రజలు ఆమెను ఓడించారు. ఇప్పుడీ అహంకారులు మరోసారి అలాంటి నినాదమేచేస్తున్నారు. కాంగ్రెస్ ఒక దశాదిశ లేని పార్టీ. కుంభకోణాల్లో చిక్కుకున్న కంపెనీలు ఎలా పేర్లు మార్చుకున్నాయో, కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కూడా అలాగే కొత్త పేర్లతో వస్తున్నాయి అంటూ మోడీ ధ్వజమెత్తారు.

## మోడీ 'రెడ్ డైరీ' విమర్శలు,'రెడ్ టమాటా' అంటూ కౌంటర్ ఇచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్

**జైపూర్, జులై 27:** ఇటీవల కాలంలో రాజస్థాన్ రాజకీయాల్లో రెడ్ డైరీ కలకలం సృష్టిస్తోంది. రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ డైరీ ప్రస్తావన తెచ్చారు. అందులోని రహస్యాలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీని నాశనం చేస్తాయని ఆయన విమర్శలు గుప్పించారు. ఆ వ్యాఖ్యలకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని ఓ కల్పిత రెడ్ డైరీని చూడగలుగుతున్నారని, ఎరుపు రంగులో ఉన్న టమాటాలు, సిలిండర్లు



మాత్రం ఆయనకు కనిపించడంలేదని గెహ్లోట్ బదులిచ్చారు. రెడ్ డైరీ అనేది ఊహాజనితమైంది. అసలు అలాంటి డైరీ ఏది లేదు. ఆయన రెడ్ డైరీని చూడగలరు. కానీ రెడ్ సిలిండర్లు, రెడ్ టమాటాలను చూడలేరు. ధరల భారంతో ఎర్రగా మారిపోయిన ప్రజల ముఖాలు కనిపించడంలేదు. ఎన్నికల్లో ప్రజలు ఆయన రెడ్ఫ్లాగ్చూపిస్తారు అంటూ స్పందించారు. ఇటీవల కాలంలో టమాటా ధరలు ఆకాన్నంటిన సంగతి తెలిసిందే. దాంతో వాటిని కొనుగోలు చేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్లో అవకతవకలకు సంబంధించి ఛైర్మన్ ధర్మేంద్ర రాఠోడ్ ఇంట్లో ఇడి, ఆదాయ పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించిన ప్పుడు ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ సూచన మేరకు తాను రెడ్ డైరీని జాగ్రత్త పరిచానని రాజేంద్ర గుఢా తెలిపారు. అశోక్ గెహ్లోట్, ఆయన కుమారుడు వైభవ్ గెహ్లోట్ల సూచనలమేరకు డబ్బును ఎమ్మెల్యేలకు ఇచ్చానని రాఠోడ్ ఆ రెడ్ డైరీలో రాశారని వివరించారు. ఆ డైరీని రాఠోడ్ రాశారని, అందులో ముఖ్యమంత్రి ఆయన కుమారుడి పేర్లున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించిఅసెంబ్లీలో సొంత ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన రాజేంద్రసింగ్ను ఇటీవల గెహ్లోట్ కేబినెట్ నుంచి తొలగించారు.
పేదలపై పన్నిన కుట్రలను దాచిపెట్టేందుకు వారు తమ పేరును యూపిఎ నుంచి ఇండియాకు మార్చుకున్నారు. గతంలో అవక తవకలకు పాల్పడిన కంపెనీలు తమ పేర్లను మార్చినట్లుగా కాంగ్రెస్ దాని భాగస్వాములు పేరు మార్చుకున్నారు. ఉగ్రవాదం ముందు తలవంచుకున్నామనే మరకను తొలగించుకునేందుకు పేరు మార్చుకున్నారు. ఈ దేశ శత్రు వుల మాదిరిగా వారి తీరు ఉంది అని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది: ఖర్గే



**న్యూఢిల్లీ, జులై 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ మాట్లాడకపోవడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే మరోసారి మండిపడ్డారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రధాని తీరుపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ 85 రోజులుగా హింసతో మండిపోతోంది. పార్లమెంట్లో మణిపూర్ హింసపై ప్రధాని మోడీ మాట్లాడాలని కోరుతున్నా, అందుకు ఆయన సుముఖత చూపడంలేదు. ప్రస్తుతం రాజస్థాన్లో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు. ప్రజలకు ప్రస్తుత రాజకీయాలపై అవగాహన ఉంది. ఈ విధమైన రాజకీయాలపై వారు పోరాటం చేస్తారు. ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని దుయ్యబట్టారు. దేశ చరిత్రలో ఇలాంటి రోజును ఎన్నడూ చూడలేదని ఖర్గే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరు మానవత్వానికి మచ్చగా మారుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని పెదవి విప్పకపోవడం బాధాకరమన్నారు.మణిపుర్ ప్రజలు న్యాయం, గౌరవం, శాంతి పొందేందుకు అర్హులన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన అమానుష ఘటన యావత్ దేశాన్ని తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ అంశంపై ప్రధాని వివరణ ఇవ్వాలని విపక్షాలు నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

## పరిశోధక నౌకలో సాంకేతిక లోపం, సముద్రంలో చిక్కుకున్న సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు

**పనాజీ, జులై 27:** సముద్ర పరిశోధనల్లో భాగంగా కర్ణాటక తీరం నుంచి బయలుదేరి వెళ్లిన ఓ నౌక సాంకేతిక సమస్యతో మధ్యలో చిక్కుకుపోయింది. అందులో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్కు చెందిన 8 మంది శాస్త్రవేత్తలు సహా మొత్తం 36 మంది ఉన్నారు. విషయం తెలిసిన తక్షణమే రంగంలోకి దిగిన ఇండియన్ కోస్ట్ గార్డ్ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. సిఎస్ఐఆర్కు చెందిన పరిశోధక నౌక ఆర్వి సింధూ సాధన 8 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, 26 మంది సిబ్బందితో పాటు విలువైన పరికరాలు, ఇతర సామగ్రితో కర్ణాటకలోని కార్వార్ తీరం నుంచి పరిశోధన కోసం బయలుదేరింది. సముద్రంలోకి వెళ్లిన అనంతరం నౌక ఇంజిన్ ఫెయిల్ అయినట్లు సిబ్బంది గుర్తించారు. భారీగా ఇంధనం



సముద్రంలో లీక్ అవడంతో నౌక కదిలే పరిస్థితి కనిపించలేదు. దీనిపై సమాచారం అందుకున్న ఇండియన్ కోస్ట్గార్డ్ తక్షణమే రంగంలోకి దిగింది. అత్యాధునిక సాంకేతికత కలిగిన నౌక సహాయంతో ఆ పరిశోధక నౌక ఉన్న ప్రాంతానికి చేరుకున్న ఇసిజి సహాయక చర్యలు చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ రెస్క్యూ కొనసాగించింది. పరిశోధక నౌకను గోవా తీరానికి తీసుకువస్తున్నామని అందులో ఉన్నశాస్త్రవేత్తలు, సిబ్బంది సురక్షి తంగా ఉన్నారని ఇండియన్ కోస్ట్గార్డ్ డిఐజి కెఎల్ అరుణ్ వెల్లడించారు.

## మణిపూర్ ఘటనలపై ప్రధానిని దుయ్యబట్టిన రాహుల్




**న్యూఢిల్లీ, జులై 27:** ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలుచేశారు. తన భావజాలమే మణిపూర్ను తగులబెడు తోందని ఆయనకు బాగా తెలుసని, అందుకే ఆయన నోరు విప్పడం లేదని ఆరోపించారు. మోడీ కేవలం అతి కొద్దిమందికే ప్రధానమంత్రి అని దుయ్య బట్టారు. ఓ రాష్ట్రం తగుల బడుతూ ఉంటే, దేశ ప్రధానమంత్రి ఏదైనా చెబుతారని భావించి ఉంటారు. ప్రధాని కనీసం ఇంఫాల్ వెళ్లి, ప్రజలతో మాట్లాడతారని భావించిఉంటారు. మణిపూర్ రాష్ట్రానికి ప్రధానమంత్రి ఎందుకు వెళ్లడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదు తెలుసుకుంటే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకంటే నరేంద్రమోడీ కేవలం కొందరికి మాత్రమే, ఆరెస్సెస్కు మాత్రమే ప్రధానమంత్రి. మణిపూర్ గురించి ఆయనకు పట్టదు.ఆయన భావజాలమే మణిపూర్ను తగులబెడుతోందని ఆయనకు తెలు సు అంటూ రాహుల్ వీడియో సందేశంలో ప్రధానిని దుయ్యబట్టారు. తాజాగా బిష్ణుపూర్ సమీపంలోని మొయిరంగ్లో రెండు వర్గాల మధ్యతుపాకులతో ఘర్షణ జరిగింది. కాల్పు ల శబ్దాలు వినిపించాయని స్థానికులుచెప్పారు. ఘర్షణ జరిగిన చోటుకు సమీపంలోని గ్రామస్థులు హుటాహుటిన వేరే చోటికి పరుగులు తీసి, ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు.

## మణిపూర్కేసు సిబిఐకి!: విడియో తీసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, జులై 27:** మణిపూర్ మహిళల నగ్న వీడియో కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐకి అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘనటపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో తీసిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. అతని మొబైల్ ఫోన్ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కేసు విచారణను కూడా మణిపూర్ బయట చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలుస్తోంది. అసోంలోని న్యాయస్థానంలో ఈ కేసు విచారణను చేపట్టాలని కోరనున్నట్లు తెలిపాయి. మరోవైపు మణిపూర్లో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కేంద్ర హోంశాఖ మైతీలు, కుకీలతో సంప్రదింపులు పురోగతిలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

## జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు.. పార్లమెంటులో తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** గత కొన్నేళ్లుగా చర్చనీయాంశమైన జమిలి ఎన్నికల నిర్వ హణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జమిలి ఎన్నికల నిర్వహణ కష్టమని పార్లమెంట్లో తేల్చి ప్రస్తుతం దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యంకాదని పేర్కొంది. ఈ మేరకు పార్లమెంట్లో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. జమిలి ఎన్నికలపై పలువురు ఎంపిలు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జమిలి ఎన్నికలతో లాభాలు ఉన్నప్పటికీ, ఒకేసారి లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే పని కాదని మేఘ్వాల్ తెలిపారు. లాభాలున్నప్పటికీ అనేక అవరోధాలు కూడా ఉన్నాయి. జమిలి ఎన్నికలు జరపాలంటే కీలకమైన 5 రాజ్యాంగ సవరణలు అవసరం. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు అందుకు సమ్మతించాలి. పెద్ద ఎత్తున ఇవిఎంలు, వివిప్యాట్ల అవసరం ఉంటుంది. ఒకే సారి అన్ని చోట్ల భద్రతా బలగాల మోహరింపు సాధ్యం కాకపోవచ్చు. జమిలి ఎన్నికలపై న్యాయశాఖ పార్లమెం టరీ స్థాయి సంఘం పరిశీలన చేసింది. సిఇసి సహా భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపింది. తదుపరి విధాన రూపకల్పన జాతీయ లా కమిషన్ పరిశీలనలో ఉంది అని మేఘ్వాల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

# అధికారంలోకి రాగానే 100 రోజుల్లో బిసి రక్షణ చట్టం

## ఒక్క బటన్‌తో బిసి శాశ్వత కులధృవీకరణ పత్రాలు ఇస్తాం: ఒంగోలు బిసి సదస్సులో నారా లోకేష్





ఒంగోలు గురువారం జరిగిన బిసి సదస్సులో మాట్లాడుతున్న నారా లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బిసిల రక్షణ చట్టాన్ని అమలులోకి తెస్తామని అధికారం మదంతో బిసిలను వేధించిన కామాంధులను రోడ్డుపై వెంటాడి కటకటాల్లో పెడతామని, తెలుగుదేశం పార్టీ యువనేత యువగళం రథసారథి నారా లోకేష్ హెచ్చరించారు. ఒంగోలులోని రవిప్రియా ఫంక్షన్ హాలు ఎదుట గురువారం సాయంత్రం నిర్వహించిన జయహో బిసిసదస్సుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున బిసిలు తరలివచ్చారు. ఈ సదస్సుకు యాంకర్ ఉదయభాను సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చట్టాలను అమలుచేసే పాలకుడే 420 అక్రిసేరగాడు అయితే సమాజంలో సామాన్యులకు ఏవిధంగాన్యాయం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. ఎవరికి అన్యాయం జరిగినా గన్ కన్నా ముందువస్తున్నన్న జగన్ పాలనలో స్టేషన్‌కు వెళ్లి కేసుపెట్టాలన్నా భయపడేదిస్థితి వచ్చిందన్నారు. సైకో పాలనలో సమాజం మొత్తం భయాందోళనలో బతుకుతుందన్నారు. టిడిపి ఆవిర్భావంతోనే బిసిలకు ఆర్థిక,రాజకీయ స్వాతంత్రం లభించిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బిసిలకు దామాషా పద్ధతిన నిధులు కేటాయించారన్నారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన ఆదరణ పథకాన్ని ప్రారంభించి బిసిలకు పనిముట్లు అందజేస్తామన్నారు. విదేశీ విద్య పథకంలో బిసి బిడ్డలకు ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తామన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కుల ధృవీకరణ పత్రాల కోసం తరచు ఆఫీసుల చుట్టు తిరిగే అవసరం లేకుండా ఒక్క బటన్‌తో బిసిలకు శాశ్వత కుల పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేదరికం లేని రాష్ట్రం కోసం కుల వృత్తులను ప్రోత్సహించి వారి ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు యువగళం చేపట్టానని, ఈ సుధీర్ఘపాదయాత్రలో అట్టడుగు స్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా చూడకలిగానన్నారు. పాదయాత్రలో ప్రజల స్పందన బాగుందన్నారు. శుక్రవారం నాటికి 2200 కిలోమీటర్ల మైలు రాయి దాటబోతున్నానని, ఎన్ని అవాంతరాలు ఎదురైన తన ప్రయాణం ఆగదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇచ్చాపురం చేరుకునే వరకు విశ్రమించేదిలేదన్నారు. బిసిల పట్ల తమ సిద్ధసుద్ధిని అనేక కార్యక్రమాల ద్వారా గతంలో చూపించామన్నారు. బిసిలకు సంక్షేమపథకాలు అమలుచేసిన చరిత్ర మాదే నన్నారు. వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని, తనపై కూడా ఎస్సీ,ఎస్టీ హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు. వైకాపా ప్రభుత్వంలో చట్టాలు అధికారపార్టీ చుట్టాల్లా ఉన్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు సియంగా ఉన్న సమయంలో ఆదరణ పథకం ద్వారా బిసిలను ఆదుకున్నామన్నారు. బిసిలకు వైకాపా నాయకులు సర్టిఫికెట్‌లు ఇవ్వడంలో జాప్యం చేస్తుందన్నారు. 2014 బిసి జనగణనలో అసెంబ్లీలో తీర్మాణం చేసింది తమ ప్రభుత్వమేనన్నారు. మరలా అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి జనగణన కోసం కేంద్రంతో పోరాడతామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తామన్నారు. ఏపిలో మద్యం ఏరులై పారుతుందన్నారు. అధికారంలోకి వచ్చాక కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలు జగన్ తీస్తున్నారన్నారు. గౌడ కులస్తులకు నీరాకేఫ్‌లు తాము అధికారంలోకి వచ్చాక ఏర్పాటుచేస్తామన్నారు. మద్యం దుకాణాల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలుచేస్తామన్నారు. చట్టాలను అమలుచేసే నాయకులు సిబిఐ కేసుల్లో నిందితులుగా ఉన్నారని, ప్రజల కేసులను కూడా తీసుకోవడంలేదన్నారు. సియం సొంత జిల్లాలోనే బిసి సోదరులను కిరాతకంగా చంపారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక 20వేల మంది బిసిలపై అక్రమంగా కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. బిసి ప్రభుత్వం అని చంకలు గుద్దుకున్నవారు ఏమయ్యారన్నారు. జోకర్ జోగి రమేష్ ఎందుకు సమాధానం చెప్పడంలేదన్నారు. వారి ఇంట్లో హత్య జరిగితే ఇలాగే మాట్లాడతారా అన్నారు. నందం సుబ్బయ్య కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని, వారి పిల్లలను చదివించే బాధ్యత మా అమ్మ తీసుకుంటుందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక కొండలు, గుంటలు, చెరువులు మాయం చేస్తున్నారన్నారు. సైకోను ఇంటికి శాశ్వతంగా పంపితేనే రాష్ట్రంలో బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు రక్షణ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పరూచ్రు నుండి రామా జనేయులు, వైపాలెంనుండి రంగయ్య, పొద్దుటూరు నుండి అమరాజిత, కర్నూలు నుండి ఉప్పరలక్ష్మీ, కనిగిరి నుండి బ్రహ్మం గౌడ్, మాచర్ల నుండి రామాంజనేయులు, ఒంగోలు నుండి కొఠారి నాగేశ్వరరావు యాదవ్, రేపల్లె నుండి హేమశ్రీ, ఒంగోలు నుండి షేక్ అజిమూన్, నంద్యాల నుండి విజయగౌరి యాదవ్ తదితరులు పాల్గొని లోకేష్‌కు తమ సమస్యలను విన్నవించారు. కొందరు తమ సమస్యలు విన్నవిస్తు కన్నీరుపెట్టుకున్న సందర్భాలు జరిగాయి. ఈ సదస్సులో టిడిపి ఉపాధ్యాక్షులు దామచర్ల జనార్ధన్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీతో పాటు తదితరులు పాల్గొన్నారు.



చికిత్సపొందుతున్న టిడిపి కార్యకర్తలను పరామర్శిస్తున్న జివి ఆంజనేయులు, తదితరులు

## పథకం ప్రకారమే టిడిపి కార్యకర్తలపై వైఎస్సార్సీపీదాడి

### కార్యకర్తలను హతమార్చేందుకు కుట్ర

### ఎమ్మెల్యే 'బొల్లా'పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

### పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి

**వినుకొండ (పల్నాడుజిల్లా), జూలై27,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా పట్టణంలో నిరసన ర్యాలీ చేస్తున్న టిడిపి కార్యకర్తలపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుట్ర ప్రకారమే దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. వైకాపా దాడిలో తీవ్రంగా గాయాలపాలై వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న తెదేపా నాయకులు, కార్యకర్తలను జీ.వీ పరామర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బొల్లా రౌడీయిజం పెరిగిపోయిందన్నారు. బొల్లా బనాయించిన తప్పుడు కేసులకు వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధంగా శాంతియుతమార్గంలో నిరసన కార్యక్రమం చేపడుతుంటే ఉద్దేశ్యపూర్వకంగా అక్కడకు వచ్చి ఘర్షణ సృష్టించారన్నారు. పథకం ప్రకారమే రాళ్ళు, కర్రలతో వచ్చిన వైకాపా వర్గీయులు విచక్షణ లేకుండా తెదేపా నాయకులు, కార్యకర్తలపై దాడికి తెగబడ్డారని ఆరోపించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎమ్మెల్యేకు తొత్తులుగా మారారని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర వినుకొండలో ఉన్న నేపథ్యంలో జగన్ అండ్ బ్యాచ్ అడ్డుకునేందుకు ఇటువంటి అలర్లు ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో చేయిస్తున్నారన్నారు. వైకాపా దౌర్జన్యాలు, దాడులకు తెదేపా బెదిరేది లేదని హెచ్చరించారు.



గురువారం మీడియా సమావేశంలో మంత్రి రజనీ, ఎమ్మెల్యేలు బ్రహ్మనాయుడు, డాక్టర్ గోపిరెడ్డి తదితరులు

## ఉనికిని కాపాడుకునేందుకే టిడిపి దాడులు: మంత్రి రజనీ

**వినుకొండ (పల్నాడుజిల్లా), జులై27,ప్రభాతవార్త:** తెదేపా రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు దాడులకు దిగుతున్నారని వైద్య, ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనీ అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలసి గురువారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రజిని మాట్లాడారు. చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లో వినుకొండలో మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఇష్టమొచ్చినట్లు గొడవులు సృష్టిస్తున్నారని ఇది తెదేపా నీచరాజకీయమన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండలో చేస్తున్న అభివృద్ధిని చూసి సహించలేక ఆయనపై తెదేపా హత్యాయత్నానికి పాల్పడిందన్నారు. ప్రజలకు మంచి చేసి వారి మనస్సులో స్థానం సంపాదించాలే కానీ ఇటువంటి చర్యలు సిగ్గుచేటన్నారు. ఓటమి భయంతోనే జీ.వీ ఇలాంటి ఘర్షణలు పోత్సహిస్తున్నారని నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# జగ్గయ్యపేట ప్రాంతంలో జలదిగ్బంధంలో గ్రామాలు

## మునేటి వరదతో వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని పలుగ్రామాలకు రాకపోకలు బంద్, జగ్గయ్యపేటలో ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు





పెనుగంచిప్రోలు తిరుపతమ్మవారి వారధిపై నుండి ప్రవహిస్తున్న మునేటి వరద, ముంపు బాధితులకు భోజనాలు ఏర్పాటు చేయించి వడ్డిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట/పెనుగంచిప్రోలు/వత్సవాయి, జూలై 27, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జగ్గయ్యపేట మండలంలో పాలేరు, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో మునేరు ఉధృతంగా ప్రవహిస్తూ కాజ్‌వే, బ్రిడ్జిల మీదుగా నీరు పారుతుండటంతో జనజీవనం స్తంభించిపోయింది. ఎగువ తెలంగాణాప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మునేటికి వరద పెరిగిన విషయం తెలిసిందే. వత్సవాయి మండలంలోని లింగాల వద్ద కాజ్‌వే మీదుగా మునేరు ప్రవహిస్తుండటంతో పోలీసులు, రెవిన్యూ అధికారులు, పంచాయితీ సిబ్బంది ఈమార్గంలో రాకపోకలను నిలిపివేశారు. అలాగే పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీతిరుపతమ్మవారి వారధిపై నుండి కూడా వరద పెరిగిపో తుండటంతో ఇక్కడ కూడా వాహనాల రాకపోకలను బంద్‌చేశారు. జగ్గయ్యపేట నుండి ముక్త్యాల గ్రామానికి పోవు మార్గంలో కె అగ్రహారం వద్ద పాలేటి బ్రిడ్జిని తాకి పైనుండి నీరు పొంగిపొర్లుతుండటంతో ఈమార్గాన్ని కూడా మూసివేశారు. మున్సిపల్, పోలీస్,రెవిన్యూ, అగ్రహారం పంచాయితీసిబ్బందిఎప్పటికప్పుడువరదఉధృతిని పర్యవేక్షిస్తున్నారు.

**పెనుగంచిప్రోలులో ముంపుకు గురైన 100 గృహాలు:** మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో మునేటి వరద కారణంగా బడుగు బలహీన వర్గాల వారికి చెందిన వందకు పైగా గృహాలు ముంపుకు గురయ్యాయి. మునేటి ఒడ్డున రేకుల షెడ్లలో చిరు వ్యాపారాలుచేసే కుటుంబాలవారు వరద కారణంగా తీవ్రంగా నష్టపోయారు. తెల్లవారుఝాము నుండి వరద పెరగటంతో అప్పటికప్పుడు నివాసాలు ఖాళీచేసిన బాధితులు కనీసం అల్పాహారం కూడా తీసుకోని పరిస్థితుల్లో ఇబ్బందుల పడ్డారు. నిరాశ్రయులైన బాధితులను దేవస్థానానికి చెందిన సురక్షిత ప్రాంతానికి అధికారులు తరలించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాత య్య) పెనుగంచిప్రోలు వెళ్ళి బాధితులను పరామర్శిం చారు. 500ల మందికి భోజనాలు ఏర్పాటుచేసి స్వయంగా వడ్డించారు. వరదల వలన అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు విస్తరించే అవకాశం ఉండటం వలన ప్రభుత్వం అన్ని విధాలుగా వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాగా ఈకార్యక్రమాల్లో రాజగోపాల్ తోపాటు టిడిపి నాయకులు చింతల సీతరామయ్య, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్‌బాబు, నల్లపునేని కొండ, చుంచు రమేష్, ముండ్లపాటి ప్రసాద్ మాష్టర్, కొత్తపల్లి సతీష్, కర్ల నాగేశ్వరరావు, మాదినేని వెంకట్రావు, ముండ్లపాటి ప్రభాకర్, రాము, కంభం చిరంజీవి, గజ్జి శివ, కంచిపోగు రవి, బొడ్డు శ్రీధర్, బాడిశ మేరయ్య పాల్గొన్నారు.


## గుంతకల్లులో విషాదం

## విద్యుత్‌షాక్‌తో తండ్రీకొడుకులు మృతి

**గుంతకల్లు టౌన్, జూలై 27 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుంతకల్లులో విషాదం చోటు చేసుకుంది. పట్టణంలోని దోనిముక్కలరోడ్డు ఆర్డీటి కార్యాలయం ఎదుట విద్యుత్‌షాక్‌తో తండ్రీకొడుకులు మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. గురువారం ఉదయం ఇంటి ముందు వున్న చెట్టును కొట్టివేయడానికి బోయ పుల్లన్న (50) చెట్టు ఎక్కాడు. చెట్టు కొమ్మను కొట్టే ప్రయత్నంలో 33 కెవి విద్యుత్‌తీగపై కొమ్మ పడింది. దీంతో విద్యుత్ సరఫరా కావడంతో పుల్లన్న షాక్‌కు గురై కింద పడ్డాడు. కిందనే వున్న ఇనుప ఊయలకు విద్యుత్ సరఫరా అయింది. దీంతో పుల్లన్న అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి పుల్లన్న కిందపడడంతో కుమారుడు శివ (22) తండ్రిని కాపాడే ప్రయత్నంలో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. కాలనీవాసులు వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించిగా అప్పటికే ఇరువురు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఉన్న ఒక కుమారుడితో పాటు భర్త కూడా మృతి చెందడంతో భార్య సుజాత విలపించిన తీరు చూపరులను కంటతడిపెట్టించింది. మృతునికి ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఉదయం లేవగానే అనుకోని ఈ ఘటనతో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ మహేశ్వర్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ సురేష్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమా..?:** పుల్లన్న ఇంటి ముందు విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా వర్షాకాలంలో ఎక్కడెక్కడ విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయో, విద్యుత్ తీగల్లో ఎక్కడ చెట్లు ఏపుగా పెరిగాయో అధికారులు పర్యవేక్షించి వాటిని తొలగించాలి. కానీ ఈ విషయంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహారించారన్న ఆరోపణలు వున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గత నాలుగేళ్లలో కరవు పరిస్థితులు లేవు: మంత్రి అంబటి



**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగేళ్ళలో కరువు పరిస్థితులు లేవని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. రాయలసీమకు అవసరమైన సాగునీరు అందించే దిశలో సీఎం జగన్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుందన్నారు. ఆ ప్రాంతానికి సాగునీరు అందించే కార్యచరణ జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యవసాయం, ఇరిగేషన్ గురించి మాట్లాడే నైతిక హక్కులేదన్నారు. ఆయన హయంలో రాయలసీమకు జరిగిందేమీ లేనప్పటికి తమ ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయంగా లబ్ధిపొందాలని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు హయంలో 300 కరువు మండలాలను ప్రకటించారన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క మండలాన్ని కుడా కరువు ప్రాంతంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదన్నారు. సీఎం జగన్ పాదం ప్రభావం అలాంటిదన్నారు. రాష్ట్రంలో ఉన్నవి 53 ప్రాజెక్టులు మా త్రమే, కానీ 198 ప్రాజెక్టులు ఉన్నాయని చంద్రబాబు చెప్పటం అవాస్తవమని చెప్పారు, చంద్రబాబు వెంటనే సరి చేసుకోవాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన 198 పనులను ఫ్రీక్లోజ్ చేసామన్నారు. దశాబ్దాలుగా ఆ పనులు పూర్తికి కాంట్రాక్టర్‌లు రాకపోవడంతో ఫ్రీకోజ్ చేసామన్నారు. చంద్రబాబు పోలవరానికి చేసిన రూ.10,540 కోట్లు ఖర్చును మొత్తం వ్యయంలో కలిపారు. నీరు- చెట్లుకు రూ.13వేల కోట్లు ఖర్చు పేరుతో దోచుకున్నారు. చంద్రబాబు ఖర్చు పెట్టాం అనే పదానికి బదులు తిన్నాం అంటే సరిపోతుం దన్నారు. పట్టిసీమను ఒకటి, రెండు రోజుల మినహా ఉపయోగించాల్సిన అవస రమే లేదన్నారు. ఆ పట్టిసీమకు 2,047 కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. అంతేకాదు ముందస్తుగా పూర్తి చేసాడని రూ.257కోట్లను కాంట్రాక్టర్‌కు బహుమతిగా ఇచ్చాడన్నారు. అంటే ఆ డబ్బులను చంద్రబాబే స్వాహా చేసాడన్నారు.

## జలదిగ్బంధంలో చిక్కుకున్న విలీన మండలాలు

### పెరుగుతున్న శబరి-తగ్గుతున్న గోదావరి

### పునరావాస కేంద్రాలకు తరలుతున్న ప్రజలు

### నీట మునిగిన రెండు జాతీయ రహదారులు



పునరావాస కేంద్రాలకు సామాన్లు తరలిస్తున్న ప్రజలు

**చింతూరు జూలై27 ప్రభాతవార్త:** గోదావరి, శబరి నదుల ఉగ్రరూపంతో చింతూరు భద్రాచలం మద్య రెండు జాతీయ రహదారులు యన్.హెచ్.30, యన్.హెచ్ 326 నీటమునిగాయి. దాంతో రహదారి సౌకర్యం లేక ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బుధవారం రాత్రి భద్రాచలం వద్ద 51.2అడుగులకు చేరుకున్న గోదావరి నీటి మట్టం క్రమంగా తగ్గుతూ గురువారం రాత్రి 9గం॥47 అడుగులకు చేరింది. దాంతో రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 40 అడుగులు దాటింది. చింతూరు నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్ 326 పూర్తిగా మునిగిపోయింది. రెండు రాష్ట్రాల మద్య రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం నుంచి నెల్లిపాక మార్గంలో వెంకటరెడ్డి వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30 గోదావరి వరద నీటిలో మునిగి పోగా భద్రాచలం నుంచి కూనవరం.వి.ఆర్.పురం,నెల్లిపాక,చింతూరుకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. చింతూరు మండలం చట్టి వద్ద, చింతూరు మండలం వీరాపురం వద్ద జాతీయ రహదారి నీటమునిగిపోవటంతో చింతూరు నుంచి ఛత్తీస్‌ఘడ్ వెళ్ళే మార్గం లేకుండా పోయింది. గోదావరి, శబరి నదులు ఉధృతితో కూనవరం వద్ద శబరి నది వంతెనపై లాంచీలను లంగరు వేశారు. అంటె వరద ఏ స్థాయిలో ప్రవహిస్తుందో అర్థం చేసుకోవచ్చు. శబరి నది వరద పోటుతో చింతూరు నుంచి అన్ని మార్గల్లో రహదారులని నీటమునిగి నాలుగు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయ. భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం మట్టినా మళ్ళి పెరుగుతుంది అన్న ప్రచారంతో ముందస్తు జాగ్రత్త చర్యలతో భాగంగా లోతట్టు ప్రాంతల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిపోతుండగా ,కొందురు ఎగువ ప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రస్తుతానికి వరద ముంపు తప్పినా ఆగష్టు నెలలో ఎట్టాగు మునగక తప్పదు అనే ఆలోచనలో ఉన్నారు ముంపు ప్రాంతాల ప్రజలు. ఎక్కడ చూసినా పగలు, రాత్రి తేడా లేకుండా ఎవరికి తోచిన రీతిలో వాళ్ళు సామాన్లు సర్దుకోవటం, ఎగువ ప్రాంతాలకు తరలి వెళ్ళే దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇది ఇక్కడి తాజా పరిస్థితి.

అయితే శబరి ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల్లో పెద్దగా వరద నీరు లేకపోవటం కాస్త ఊరట కలిగించే అంశం. శబరి నదికి ప్రస్తుతం కొనసాగుతున్న వరద ఉధృతి మరో రెండు రోజులు కొనసాగితె వందలాది గ్రామాలు నీటమునిగే ప్రమాదం మాత్రం పొంచి ఉంది. దాంతో అధికారులు సైతం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్తచర్యలకు శ్రీకారం చుడుతున్నారు.

## లండన్‌లో రోడ్డుప్రమాద ఘటనలో చికిత్సపొందుతూ తెలుగు యువకుడు మృతి



కిరణ్ కుమార్ (ఫైల్)

**గుంటూరు, జూలై 27,ప్రభాతవార్త ప్రతినిధి:** లండన్‌లో రోడ్డుప్రమాదానికి గురై నెలరోజులుగా చికిత్సపొందుతున్న గుంటూరుకు చెందిన యువకుడు కిరణ్ కుమార్ మృతిచెందాడు..రెండేళ్లక్రితం ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లాడు..ఎంఎస్ అనంతరం ఉద్యోగం కోసం అదనపు కోర్సులు చేయటానికి లండన్ వెళ్లాడు. కాగా ఈనెల 26న బైక్‌పై క్లాసులకు వెళ్తున్న క్రమంలో ఓ దొంగ పోలీసులను తప్పించే క్రమంలో కారుతో కిరణ్‌కుమార్‌ను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో తీవ్రగాయాల పాలైన కిరణ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. కిరణ్‌కుమార్ మృతదేహాన్ని లండన్ నుంచి స్వదేశానికి తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గుంటూర జిల్లా చేబ్రోలు మండలం గొడవర్రుకు చెందిన ఆరాధ్యుల యజ్ఞనారాయణ, భూలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, పెద్దకుమారుడు పోస్టర్ శాఖలో పనిచేస్తుండగా, చిన్నకుమారుడు కిరణ్ కుమార్ (25) పై చదువుల కోసం లండన్‌కు వెళ్లటం జరిగింది.

## వాల్మీకులకు ఎస్టీ హోదా ఏమైంది

### రాష్ట్ర టిడిపి సాధికార సమితి కన్వీనర్ శ్రీనివాసులు

**కుప్పం(రామకుప్పం), జూలై 27 ప్రభాతవార్త :** వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పిస్తామన్న హామీ ఏమైందని రాష్ట్ర టిడిపి వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ బేటప్ప నాయుడు, కుప్పం మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ప్రశ్నించారు. గురువారం రామకుప్పంలో జరిగిన వాల్మీకి కులస్తుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్‌రెడ్డి వాల్మీకులకు ఇచ్చిన హామీ



పక్కనపెట్టి ఇప్పుడు ఎన్నికలు వస్తున్న వేళ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తెరపై తేవడం వాల్మీకులను మోసగించినట్లేనన్నారు. వాల్మీకులపై నిజమైన ప్రేమ ఉంటే రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వైకాపా ఎంపిలచేత రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. వాల్మీకుల బ్రతుకులు మారాలంటే మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకులు ఏకత్రాటిపై నడిచి కుప్పంలో ఈసారి చంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రామకుప్పం మండల అధ్యక్షుడిగా మురళి, ప్రధాన కార్యదర్శిగా నాగరాజులను ఎన్నుకున్నారు. అనంతరం కుప్పంలో నిర్మాణంలో ఉన్న వాల్మీకి భవన్‌ను పరిశీలించారు. సమావేశంలో వెంకటరమణ, జయరాంనాయుడు, మునిరత్నం నాయుడు, రామచంద్ర, ప్రభాకర్, గిరిదాస్, సూరి, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ పరిశ్రమలలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలపై రాష్ట్ర ఉన్నతాధికారుల సమీక్ష



ఎన్‌ఫోర్స్‌మెంట్ జనరల్ డైరెక్టర్ రవిశంకర్‌ను సత్కరిస్తున్న శ్రీసిటీ ఎండీ

**సత్యవేడు, జూలై 27 ప్రభాతవార్త:** రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జనరల్ డైరెక్టర్ రవిశంకర్, ఐపిఎస్, ఇంటెలిజెన్స్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ సత్యయేసు బాబు, ఐపిఎస్ గురువారం శ్రీసిటీని సందర్శించి, పరిశ్రమల ఫైర్ సెఫ్టీ వ్యవస్థల ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం స్థానిక బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సమీక్షా సమావేశంలో పాల్గొని పరిశ్రమల ప్రతినిధులతో పలు భద్రతా అంశాలుపై చర్చించారు. పరిశ్రమలకు సంబంధించి ఎంతో ముఖ్యమైన ఫైర్ సేఫ్టీ అంశంపై సమావేశం ఏర్పాటు చేయడంలో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చొరవను అభినందించిన రవిశంకర్, తమశ్రీసిటీ పర్యటన ఉద్ధేశ్యాన్ని వివరించారు. అగ్ని కారణంగా సంభవించే పారిశ్రామిక ప్రమాదాలను పరిష్కరించడానికి, తగ్గించడానికి ప్రభుత్వం పలు ఉత్తమ పద్ధతులను అనుసరించడంతో పాటు పని ప్రదేశాలు సురక్షితంగా ఉంచేందుకు వివిధ నివారణ చర్యలను సూచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఈ సమావేశంలో పరిశ్రమ వర్గాలతో చర్చించి, వారి సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ చర్యలను రూపొందించేందుకు చొరవ చూపినందుకు అధికారులకు శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ అగ్నిమాపక అధికారి భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, తదితరులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

## కొండచరియలు పడే అవకాశంతో ఘాట్‌రోడ్డు మూసివేత



కొండ చరియలు విరిగి పడుతున్న ప్రదేశాలను పరిశీలిస్తున్న ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ మరియు ఇంజనీరింగ్ విభాగం

**ఇంద్రకీలాద్రి, జులై 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు మార్గములో ఈదురు గాలి అధిక వర్షపాతం వలన కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్నందున బుధవారం నుండి రాకపోకలు నిలిపివేయడమైనది. ఆ క్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఇంజనీరింగ్ విభాగంఈఈ రమాదేవి, ఏఈ అశోక్ పాల్గొన్నారు.


**శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఆహ్వానం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి అధిక శ్రావణం, నిజ శ్రావణ మాసాల్లో రెండు పౌర్ణములు వచ్చినందున ఆగష్టు 1న మరియు 31 తేదీల్లో ఉదయం 5.55 గం॥ని॥లకు లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరి కాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరి పాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

## కడప ఉక్కు రాయలసీమ ప్రజల హక్కు కేంద్రం మోసాన్ని సీమ సహించదు



**అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో:** మొన్న పార్లమెంటులో కడపలో ఉక్కు పరిశ్రమ వీలు కాదని కేంద్ర ప్రభుత్వం చేసిన ఏక పక్ష ప్రకటనను ఉపసంహరించుకోవాలని రాయలసీమ అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తోందని రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సమయంలో రాయ లసీమకు ఇచ్చిన హామీలకు కేంద్ర ప్రభుత్వం పదేపదే తూర్పు పొడుస్తున్నది. చట్టబద్ధంగా ఇచ్చిన హామీలను ఉల్లంఘించడం రాయలసీమ ప్రజల పట్ల కేంద్రం చేస్తున్న నేరం అని అభివృద్ధి వేదిక భావిస్తోందన్నారు. పార్లమెంటు, రాజకీయ పార్టీలు కలసి తెలుగు ప్రజలకు ఉమ్మడిగా ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చకపోవడం కేంద్ర ప్రభుత్వపు రాజకీయ అవకాశవాదానికి, మోసపూరిత విధానాలకు అద్దం పడుతున్నది. కడపలో ఉక్కు పరిశ్రమ రాయలసీమ ప్రజల హక్కు, రాయలసీమ భవిష్యత్ పారిశ్రామికీకరణకు అదొక అవసరం. దాన్ని కాదనే వారు ఎవరికైనా, రాయల సీమ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.సాంకేతిక అంశాల మాటున, రాయలసీమను మోసం చేయాలని చూస్తే, అందుకు తగిన మూల్యంచెల్లించ డానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని హెచ్చరి స్తున్నాను. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్రప్రభుత్వానికి నిర్దేశించిన బాధ్యతలను, ఎటువంటి మినహాయింపులు లేకుండా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వం, విభజనహామీలు అమలుకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ సాహిత్యోత్సవాల తెలుగు కథకు ప్రతినిధిగా డా.శాంతినారాయణ



**అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో :** అంతర్జాతీయ సాహిత్యోత్సవాల తెలుగు కథకు ప్రతినిధిగా డా.శాంతినారాయణను ఆహ్వానించినట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. కేంద్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ 3 నుంచి 6 వరకు నాలుగు రోజులు ఉన్మేష, అంతర్జాతీయ సాహిత్య ఉత్సవాలు భోపాల్ లో నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుంచి 70 భాషలకు పైబడిన దేశ విదేశాల సాహిత్య వేత్తలైన సుప్రసిద్ధ కవులు, కథా నవలా రచయితలు, సాహిత్య విమర్శకులు, జానపద సాహిత్య కళాకారులు, గాయకులు, గొప్ప గొప్ప పాత్రికేయులు ఆహ్వానితులుగా పాల్గొంటున్నారన్నారు. కొన్ని సమావేశాలకు వివిధ రాష్ట్రాల గవర్నర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఆరు ఆడిటోరియమ్స్‌లో జరగబోయే ఈ సాహిత్యోత్సవాలలో 70-80 భాషలకు చెందిన వివిధ ప్రక్రియల ప్రతినిధులుగా సుమారు 1000 మంది సాహిత్య వేత్తలు పాల్గొంటున్న ఈ ప్రపంచ ప్రసిద్ధి సాహిత్యోత్సవంలో తెలుగు కథకు ప్రతినిధిగా నేను పాల్గొంటున్నానని తెలియజేయడానికి సంతోషపడుతున్నానని, నేను నమ్ముకున్న నా అక్షరాలు నాకు ఈ మహత్తర అవకాశాన్ని గలిగించాయని గర్వపడుతునాన్నారు.ఈ ఉత్సవాలలో రాయలసీమ కరువు కాటకాల జీవన విషాదానికి ప్రతిబింబమైన నా బతుకుబంతి కథను ప్రజెంట్ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## సిఎం జగన్‌తో భూమన కరుణాకరరెడ్డి భేటీ

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శాసనసభ్యుడు భూమన కరుణాకరరెడ్డి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం కలిసారు.సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలిసిన భూమన తిరుపతి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించినట్లు సమాచారం.టీటీడీ చైర్మన్,పాలకమండలి పదవి కాలం ఆగస్టు 12వ తేదితో ముగియనుంది. ప్రస్తుతం టీటీడీ పాలక మండలి సభ్యుడిగా ఉన్న భూమన గతంలో తాను నిర్వహించిన చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు.ఈ అంశంపై కరుణాకరరెడ్డి సీఎం జగన్‌తో బేటీలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ఇప్పటికే ప్రకటించారు. ఆయన తన కుమారునికి తనకు బదులుగా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వాలని కోరినట్లు సమాచారం.భూమన కరుణాకరరెడ్డిని ఇటీవల సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా నియమించారు.

**సీఎం జగన్‌తో బాలినేని శ్రీనివాస్‌రెడ్డిభేటీ:** సీఎం జగన్‌తో ఆయన కార్యాలయంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బేటీ అయినట్లు సమాచారం. ఆయన సీఎం జగన్‌తో రాజకీయాంశాలతో పాటు,తన నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయంపైన సీఎం జగన్‌తో చర్చించినట్లు సమాచారం. ఆయనకు కుడా టీటీడీ పాలకమండలి,చైర్మన్ విషయం గురించి సీఎం జగన్ దగ్గర ప్రస్తావించినట్లు సమాచారం.గతంలో వైకాంగ్రెస్ పార్టీకి రీజినల్ కోఆర్డినేటర్‌గా పనిచేసిన బాలినేని,ఆ పదవికి పార్టీలో తనకు వ్యతిరేకంగా కొందరు కుట్ర చేస్తున్నారనే అభియోగంపై రాజీనామా చేసారు.ఈ విషయంలో గతంలో బాలినేని సీఎం జగన్ రెండు పర్యాయాలు బేటీ అయిన పరిస్థితి ఉంది.బాలినేని తాజాగా సీఎం జగన్‌తో తన నియోజకవర్గ అభివృద్ధి అంశాలతో పాటు కీలకంగా పార్టీలో వర్గపోరుకు తెరతీసిన వ్యక్తులకు గౌరవనీయ పదవులు ఇవ్వొద్దని కోరినట్లు చెబుతున్నారు.

## కూలి డబ్బుల విషయంపై ఘర్షణ: ఒకరు మృతి



**బల్లికురవ, జూలై 27, ప్రభాతవార్త:** మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో బుధవారం రాత్రి కూలి డబ్బుల విషయమై జరిగిన ఘర్షణలో పొట్టూరి కోటేశ్వరరావు (28) తల పగిలి సంఘటనలో స్థలంలోనే మృతి చెందాడు. బల్లికురవ ఎస్సై వేమున కథనం మేరకు గ్రామానికి చెందిన యానాది కాలనీలో పొట్టూరి కోటేశ్వరరావు, పొట్టూరి రామలింగంల మధ్య డబ్బుల విషయమై ఘర్షణ పడ్డారు. అప్పటికే వీరు ఇరువురు పూటుగా మద్యం సేవించి ఉండటంతో రామలింగం చేతికి అందిన కొయ్యతో కోటేశ్వరరావు తలపై కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై వేమున సంఘటనా స్థలానికి చేరుకొని ఘర్షణకు గల కారణాలను ఆరా తీశారు. సంతమాగులూరు సి.ఐ ప్రభాకర్ కూడా సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడ్ని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్య శాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేమున తెలిపారు.

## ఒక చేత్తో ఇస్తూ.. మరో చేత్తో దోచేస్తున్న కెసిఆర్

### బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

### షాద్‌నగర్‌లో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభం

**షాద్‌నగర్, జులై 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను, కౌలురైతులను నిలువునా ముంచుతున్నాడని, ఒక చేత్తో ఇస్తూ... మరో చేత్తో ఉన్నదంతా దోచేస్తున్నాడని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సిఎం తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత రాష్ట్రంలో కౌలు రైతును ఆదుకోవడానికి చేతకాదు కానీ పంజాబ్, హర్యానా రైతులకు పైసలు పంచడానికి వస్తుందా అని ఆయన మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ 1.25లక్షల పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని పరిగి రోడ్డులో ఉన్న గణేష్ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణంలో ప్రధానిమోడీ డిజిటల్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా వీక్షించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# కడప, అన్నమయ్య జిల్లాల్లో నేరాల శాతం తగ్గుదల

### నేర సమీక్షా సమావేశంలో ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

### గంజాయి సాగు కట్టడికి పటిష్ట చర్యలు

### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

### నియంత్రణలో శాంతిభద్రతలు




**కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:** కడప, అన్నమయ్య జిల్లాకు చెందిన రేంజ్ డీఐజీ, ఎస్పీలు, సెబ్ అడిషనల్ ఎస్పీతో పాటు పోలీసు అధికారులతో గురువారం ఆంధ్రప్రదేశ్ డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి కడప జిల్లా ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వేల మంది మిస్సింగ్ అనేది పూర్తిగా అవాస్తవం, ఆరోపణలు చేసే ముందు నివేదికలు చూసి మాట్లాడాలి. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం నమోదైన 26వేల మంది మిస్సింగ్ కేసులలో 23,400 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. 2019కి ముందు రిపోర్టు అయిన వాటిలో మిగిలిన 1542 కేసులు ప్రతి ఏడాది కలవడం వల్ల దాదాపు 4వేల కేసులు అదనంగా కనపడుతున్నాయి. ఇంకా కేవలం 2705 మందిని మాత్రమే గుర్తించాల్సి ఉంది. వివిధ కారణాల రీత్యా మిస్సింగ్ కేసులు నమోదు అవుతున్నాయి. ఎవరైతే ఇలా మాట్లాడుతున్నారో గణాంకాలను జాగ్రత్తగా చూడాలి. సామాజిక ఘర్షణ, కుటుంబ సభ్యులతో విబేధాలు, పరీక్షల్లో ఫెయిల్ కావడం, యువకుల పట్ల ఆకర్షణ, ప్రేమ వ్యవహారం, తదితర కారణాలతో వెళ్తున్నారని డీజీపీ తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన వారు తిరిగి వెనక్కి వచ్చేస్తారని, అందువల్లనే 2019 నుంచి పాత సంవత్సరాలవి కూడా కలిపితే 26వేలుంటే 2007 మంది మిగిలారన్నారు. కానిస్టేబుళ్ల నియామకంపై కోర్టుకు వెళ్లడంతో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఎస్సై అభ్యర్థుల నియామకం క్లియర్ అయిందని డీజీపీ సూచించారు. తొలి దశలో 100 మంది డీఎస్పీలు, సూపర్ న్యూమరరీగా పని చేస్తున్నందున వాళ్లని మొదట రెగ్యులరైజ్ చేశామని ఇచ్చిన తరువాత వంద ఖాళీలు ఏర్పడ్డాయి. 2009 బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు కూడా పదోన్నతులపై వినతి పత్రం అందించారు. కొన్ని రేంజ్‌లలో ఎక్కువ, కొన్ని రేంజ్‌లలో తక్కువగా పదోన్నతులు లభించడంతో చాలా మంది మిగిలిపోయారనే ప్రక్రియ పూర్తి చేశాం. తద్వారా వంద మందికి సీఐలుగా పదోన్నతి లభించనుంది. వాటిపై రేంజ్ డీఐజీలు ప్రక్రియ ప్రారంభించారు. తద్వారా మరో 200 మందికి ఎస్సై నుంచి సీఐగా పదోన్నతలు లభించనున్నాయన్నారు. దీంతో మొత్తం 200 మందికి పదోన్నతులు కల్పించడం జరుగుతుందన్నారు.

**గంజాయి సాగు కట్టడికి పటిష్ట చర్యలు**

గత 8 సంవత్సరాలతో పోల్చితే ఈ 2 సంవత్సరాలలో కాలంలోనే గంజాయిపై దాడులు ముమ్మరంగా చేస్తున్నామని, రాష్ట్రంలో ఏ మర్డర్ జరిగినా, రౌడీషీటర్ పోయిన లేదా బార్‌లో కొట్టుకున్నా వారంతా గంజాయి తాగుతున్నారని నిరాధారమైన వార్తలు రాస్తున్నారని డీజీపీ తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో చర్చించామని చాలా కేసులకు ఎలాంటి సంబంధం లేదని, బాపట్లలో చిన్నపిల్లాడి కేసులో కూడా గంజాయి తాగారని అలాంటిదేమీ లేదన్నారు. ఆయా కేసులకు సంబంధించి ఎస్పీలతో మాట్లాడాలని డీజీపీ మీడియాకు సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు**

ఏపీ పోలీసు శాఖ రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న ప్రయోగాలు చేస్తూ బ్లాక్ స్పాట్‌లు గుర్తించి ఆర్డీవో, సంబంధిత రోడ్డు ఇంజినీరింగ్ సిబ్బందితో నిత్యం జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతరం వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్, ప్రత్యేక అవగాహన సదస్సులు, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచడం ద్వారా 36 శాతం రోడ్డు ప్రమాదాలను అదుపు చేయడం జరిగిందన్నారు. దిశ యాప్‌తో నేరాలు చాలా వరకు నియంత్రణలోకి వచ్చాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు దిశా యాప్‌కు పిర్యాదులుగా బాగా వస్తున్నాయన్నారు. వాటిని పరిష్కరించడంతో నేరాలు తగ్గుతల కనిపించిందని తెలిపారు.

**కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్**

కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని దీని ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గుర్తించిన 122 కేసుల్లో వంద కేసుల విచారణ పూర్తయింది. మహిళలపై నేరాలు, పోక్సో కేసులు మరియు ఇతర తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పైలట్ ప్రాతిపదికన గుర్తించి అత్యంత పకడ్బందీగా కేసు విచారణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ వంద కేసుల్లో డెత్ పెనాల్టీ మొదలుకొని 30 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వరకు న్యాయస్థానం నిందితులకు జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు.

**నియంత్రణలో శాంతిభద్రతలు**

ఉమ్మడి కడప జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. అంతేకాకుండా నేరాలు నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాల గణాంకాలతో పోలిస్తే 6 నెలలలో నేరాలు గణనీయంగా తగ్గాయి. నేరాల నియంత్రణకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రైం తగ్గుముఖం పట్టడానికి అధికారుల కృషి అభినందనీయమన్నారు.

వైఎస్ఆర్ జిలల్లాలో గణనీయంగా తగ్గిన నేరాల శాతం వైఎస్ఆర్ జిల్లాలో శరీర ఘాత నేరాలు గత ఏడాదితో పోలిస్తే 44 శాతం తగ్గాయి. 2022 జూన్ నెల వరకు 571 నమోదు కాగా ఈ ఏడాది జూన్ నెల వరకు 322 నమోదయ్యాయి. చోరీ కేసుల్లో భారీ తగ్గుల నమోదైందని ఈ ఏడాది జూన్ నెలకు 157 నమోదై 30 శాతం తగ్గుల నమోదైందన్నారు. గత ఏడాది జూన్ నెల వరకు 284 రోడ్డు ప్రమాద కేసులు నమోదై 36 శాతం తగ్గుదల నమోదైంది.

**మహిళలపై నేరాలలో తగ్గుదల**

మహిళలపై నేరాలకకు సంబంధించి గత ఏడాది జూన్ నెల వరకు 385 నమోదు కాగా ఈ ఏడాది జూన్ నెల వరకు 319 నమోదయ్యాయని 17 శాతం తగ్గుదల నమోదైందని తెలిపారు.

**అన్నమయ్య జిల్లాలో తగ్గిన నేరాలు**

గత ఏడాది ప్రదమార్థంతో పోల్చితే ఈ ఏడాది అన్నమయ్య జిలల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. 2022 జూన్ వరకు 3505 కేసులు నమోదు కాగా 2023 జూన్ వరకు 2979 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఇటీవల బాపట్ల, ఒంగోలులో యాదృచ్ఛికంగా జరిగిన ఘటనలు, అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గంజాయి మత్తులో చేశారనడం పూర్తిగా అవాస్తవమన్నారు. ఏదైనా రాసేముందు జిల్లా ఎస్పీలతో వివరణ తీసుకోవాలని సూచించారు.

**సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు**

సైబర్ నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా సైబర్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలోని సైబర్ సెల్ మరియు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు సీనియర్ అధికారి పర్యవేక్షణలో సిబ్బందికి సైబర్ నేరాల నియంత్రణ కోసం కీలకమైన అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించి సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రధాన కార్యాలయంలో సోషల్ మీడియా మోనిటరింగ్ సెల్‌ను ప్రారంభించబోతున్నామన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో కడప, అన్నమయ్య జిల్లాల రేంజ్ డీఐజీ, ఎస్పీలు, ఏఎస్పీలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే వినియోగదారులకై మెరుగైన సేవలు

### 155వ సమావేశంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్..




**గుంతకల్లు రైల్వే, జులై 27 ప్రభాతవార్త:** రైల్వే ప్రయాణికులను వినియోగదారులను అవసరాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అత్యుత్తమ, మెరుగైన సేవలు అందిస్తుందని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ వెల్లడించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 155వ ( తాజాగా ఏర్పడిన నూతన కమిటీ తొలి) సమావేశం గురువారం జరిగింది. సహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమిటీ చైర్మన్/డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధి పదం వైపు నడుస్తోందని పేర్కొంటూ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి, ఆధునీకరణ పనులు, డివిజన్ సాధిస్తున్న ప్రగతి ఫలాలను, విజయాల గురించి వక్కాణించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డివిజన్ పరిధిలో అమృత్ భారత్ పథకంలో 17 రైల్వే స్టేషన్‌లలో అడ్వాన్స్ ఆధునీకరణ పనులు ప్రయాణికుల సదుపాయాల కల్పన పనులను చేపట్టానున్నామన్నారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ తమ ప్రాంతాల అవసరాలకై, నూతన రైళ్ల ఏర్పాటు, రైలు సర్వీసుల గమ్య స్థానాల పెంపు, రైలు బోగీల మరమ్మత్తుల నిర్వహణకు సంబంధించిన పిట్ లైన్‌ల నిర్మాణం, రోడ్ అండర్ బ్రిడ్జిలకు సంబంధించిన ప్రతిపాదనలతో కూడిన తమతమ సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, కమిటీ కార్యదర్శి/ సీనియర్ డిసిఎం ఎస్.మనోజ్, రైల్వేకు చెందిన కీలక విభాగాల ఉన్నతాధికారులు అక్కిరెడ్డి, శ్రావణ్‌కుమార్, డిసిఎం సోమశేఖర్‌నాయుడు, ఏసిఎం ఎస్ఎస్‌పిరెడ్డి, ప్రత్యేక పనుల విభాగం ఏడిఇన్ రామస్వామి, రైల్వే వినియోగదారుల కమిటీ సభ్యులు నాగభూషణరెడ్డి, కీర్తి, జంబన్న, మాతయ్య, మురళీకృష్ణ, భారత్ కుమార్‌రెడ్డి, రామసుబ్బయ్య, షమీర్‌బాషా, కృష్ణమోహన్‌రెడ్డి, రాధాకృష్ణ, చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్‌లు రైల్వే వాణిజ్య విభాగం కార్యాలయం సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# వనమా ఎమ్మెల్యేగా అనుభవించిన హోదా, జీతభత్యాలకు బాధ్యులెవరు?

### అన్నింటినీ లెక్కగట్టి వసూలు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు విఎస్ బోస్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 27, ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని నాలుగున్నర సంవత్సరాల తరువాత హైకోర్టు తీర్పు ఇచ్చిందని, ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎమ్మెల్యే హోదాను అనుభవించి తీసుకున్న జీత భత్యాలకు ఎవరు భాద్యులని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయన హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బులు, జీతభత్యాలు లెక్కగట్టి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థులు నామినేషన్ పత్రంతోపాటు వారి ఆస్తులు, ఆదాయ వివరాలు ఎన్నికల అధికారికి తెలియజేయాలనేది ఎన్నికల చట్టప్రకారం నిబంధన, ఆ నిబంధనను అనుసరించి రాజకీయ నాయకులు నామినేషన్లు వేస్తున్నారని, రెండు రోజుల తరువాత ఎన్నికల అధికారులు నామినేషన్‌లు పరిశీలించి నామినేషన్లు చెల్లుబాటుపై ప్రకటన చేస్తున్నారని, ఎన్నికల అధికారులు కేవలం నామినేషన్ పత్రాన్ని మాత్రమే పరిశీలించి ఎన్నికల్లో నిలబడే అర్హత ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు. అభ్యర్థులు ఇచ్చిన ఆస్తులు, ఆదాయాలపై ఏలాంటి చర్యలు లేకుండా భద్రపరచడమే అధికారుల పని అయితే వివరణ అడగడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్, ఎన్నికల అధికారులు యాంత్రికంగా కాకుండా చట్టబద్ధంగా విధులు నిర్వహించాలని, అలా నిర్వహించకపోవడం నేరమని, ఇలాంటి చర్యలపై ఎవరిని శిక్షించాలని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఎన్నికల కమీషన్‌ను ప్రశ్నించారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులపై పరమితి విధించడం జరిగిందని, అయినా అభ్యర్థులు కోట్లు ఖర్చుచేస్తున్నారని ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదని, దీనికి భాద్యులెవరన్నారు. అభ్యర్థుల ఖర్చులో నల్లధనం ఏరులై పారుతున్నా ఇటు ఎన్నికల కమీషన్ పట్టించుకోవడం లేదని, అటు నల్లధనాన్ని రూపుమాపుతామన్న ప్రధాని మంత్రి పట్టించుకునే దాఖలాలు కనిపించడం లేదన్నారు. ఇది మన సమాజంలో నడుస్తున్న ధనవంతుల రాజకీయ చదరంగమని ఆరోపించారు. రాజకీయ చరిత్రను మార్చడానికి యువకులు, సామాజికవాదులు, ప్రజా రాజకీయ నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వనామా లాంటి అక్రమార్కులను ఏరివేయడానికి నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థులు ఇచ్చిన ఆస్తులు, అదాయపత్రాలను వెంటనే విజిలెన్స్ శాఖకు ఇచ్చి ఎన్నికలలోపు ఆ పత్రాలపై విచారణ చేసి కమీషన్‌కు నివేదికను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారానికి ముందే అలాంటి నేరస్తులపై చర్యలు తీసుకునే విధానాన్ని రూపకల్పన చేయాలని కోరారు.

### బిఆర్ఎస్ కబ్జాలు, అక్రమ నిర్మాణాలతో

# హైదరాబద్‌కు ఈ దుస్థితి

- పోటీపడి విశ్వనగరం సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడమే
- నేడు జిహెచ్ఎంసి ముట్టడి
- మంత్రి కెటిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ లేఖ



**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షంతో వరదలు వస్తే ప్రజల గోసను పట్టించుకోవాల్సిన మీరు పత్తాలేకుండా పోయారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మునిసిపల్ పరిపాలన రాష్ట్రమంత్రి కెటిఆర్‌కు లేఖ రాసి విమర్శించారు. లోతట్టు ప్రాంతాలు దయనీయంగా మారడనికి బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా కబ్జాలు చేయడం అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కారణమని ఆయన ఆపాదించారు. పుట్టిన రోజు పండగలపై ఉన్న ఆసక్తి ప్రజలపై లేదని ఆయన నిందించారు. విశ్వనగరంగా తీర్చిదిద్దామని సెల్ఫ్‌డబ్బాకొంటుకుంటూ పోటీపడి తిరుగుడే తప్ప చేసినది అంతా డొల్లా అని ప్రజల అనుభవాలు చెబుతున్నాయని ఆయన విమర్శలు చేశారు.

ప్రజలు బయటికి స్వేచ్ఛగా రాలేక పోయే దుస్థితి హైదరాబాద్‌కు కల్పించారు. మీ మూలంగా ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బ్రతుకుతున్నారు. ట్రాఫిక్ సమస్యతో నగరం నరకం చేశారు. అడ్డగోలు అక్రమనిర్మాణాలు చేసిన బిఆర్ఎస్ నేతలపై చర్యలు లేవని ఆయన నిందించారు. హైదరా బాద్ లో ఇటువంటి పరిస్థితి రాబోతుందని మేం హెచ్చరించినా పట్టించుకోలేదు. నగ రంలో వరద బీభత్సం సృష్టిస్తున్నా కనీసం సమీక్ష చేసే సమయం మీకు లేదు. వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించైనా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. గతంలో వరదల సమయంలో మీరు చేసినప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అప్పట్లో ప్రకటించిన పదివేల సాయం ఎన్నికల పథకంగా మిగిలింది.

ప్రభావిత ప్రాంతాలకు పదివేల సహాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మీచేతగానితనాన్ని ఎండగట్టి తగిన బుద్ధి చెబుతాం.శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని ఆయన చెప్పారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం, సిగరెట్లు స్వాధీనం

### స్మగ్లర్ల ఆటకట్టించిన కస్టమ్స్ అధికారులు



పట్టుబడిన విదేశీ సిగరెట్లు, స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్, జులై 27, ప్రభాతవార్త :** మలేషియా నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికులు సినీ పక్కిలో బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు కస్టమ్స్ అధికారులు వారిని గుర్తించి దాదాపు కోటి రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.మరో కేసులో 35 లక్షల రూపాయల విలువైన విదేశి సిగరెట్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ రెండు వేరు వేరు కేసుల్లో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.మలేషియా నుండి వచ్చి ఇద్దరు వ్యక్తులు బంగారాన్ని పేస్టు రూపంలోకి మార్చి తమ జీన్‌ప్యాంట్లు అండర్ వేయార్లలో దాచుకొని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు.కస్టమ్స్ అధికారుల కళ్లు కప్పి బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా పసిగట్టిన అధికారులు వారి ఆట కట్టించారు.అనుమానాస్పందంగా ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని సోదా చేయగా వారి దుస్తులు లోదిస్తులలో పేస్టు రూపంలో ఉన్న బంగారం లభించింది.ఒక్క కిలో 545 గ్రాముల ఈ బంగారం విలువ అంతర్జా తీయ మార్కెట్లో 95 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు.మరో సంఘటనలో దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద పెద్ద ఎత్తున విదేశీ సిగరెట్లు కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులు దాదాపు 35 వేల రూపాయల విలువైన సిగరెట్లను తీసుకొని వస్తుండగా అధికారులు వాటిని సీజ్‌చేసి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## మణిపూర్ మాదిరిగా తెలంగాణ రావణకాష్టం చేస్తారా?

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** మణిపూర్ రీతిగా తెలంగాణను కూడా రావణకాష్టం చేయాలని బిజెపి కుట్రపన్నుతోందని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో విలేఖరులతో గురువారం మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలని బిజెపి ఎంపి సోయం బాబురావు అడనం ఆయన ఖండించారు. రెండు తెగల మధ్య చిచ్చుపెట్టే విధంగా సోయంబాబురావు వ్యాఖానించారని ఆయన ఎంపి సభ్యత్వం రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోయంబాబు వ్యాఖ్యలకు బిజెపి కట్టుబడి వుంటుందా అని ఆయన అడిగారు. సోయం బాబుపై రాష్ట్రపతికి లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన చెప్పారు సోయం బాబురావు వెనుక కెసిఆర్ ఉన్నారని ఆయన నిందలు వేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి వరద సహాయం 10వేలు వరదబాదితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆకాశవాణిలో పార్టుటైం కరస్పాండెంట్ల నియామకాలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 18 జిల్లాలో పార్టుటైం కరస్పాండెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్త విభాగం ఉపసంచాలకులు ఎం ఎస్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, భద్రాది కొత్తగూడెం, జయశంకర్‌భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట,నిర్మల్, వికరాబాద్,వరంగల్ అర్బన్ హన్మకొండ, యాదాద్రి భువనగరి, కామారెడ్డి జిల్లాలో ఆకాశవాణి పార్టటైం కరస్పాండెంట్లను నియమిస్తున్నామన ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఔత్సాహికులు 24-25 సంవత్సరాల మధ్య వయస్సులో వుండాలని ఆయన సూచించారు. ఆకాశవాణి వేకన్సీ విభాగంలో పూర్తి వివరాలు పొందవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తును సెల్ఫ్ అటెస్టెడ్ రెండు ఫోటోలు జతపరచాలని ఆయన కోరారు. డైరెక్టర్ జనరల్, (ఇ) ఆకాశవాణి సైఫాబాద్ హైదరాబాద్ 500004కు పంపాలని మహేశ్ తెలిపారు.

# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ కొత్త చిత్రం


'ఓదెల రైల్వేస్టేషన్'న దర్శకుడు అశోక్‌తేజ దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. పాపులర్ హీరోయిన్ కేథరిన్ థెరిసా హీరోయిన్‌గా జార్జిరెడ్డి, వంగవీటి చిత్రాల హీరో సందీప్ మాధవ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని కేసీఆర్ ఫిలిమ్స్, శ్రీమహా విష్ణు మూవీస్ బ్యానర్లపై దావులూరి జగదీష్, పల్లి కేశవరావు నిర్మిస్తున్నారు. గురువారంజరిగిన ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సంపత్‌నంది క్లాప్




ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రసన్నకుమార్, జెమిని కిరణ్ గౌరవ దర్శకత్వం వహించారు.. అనంతరం దర్శకుడు మాట్లాడుూత, కథ వినగానే నిర్మాత, హీరో, హీరోయిన్లు ఎంతో ఆసక్తి చూపించారని అన్నారు. ఓదెల రైల్వేస్టేషన్‌కు పదిరెట్లు అద్భుతంగా ఈసినిమా ఉంటుందన్నారు.. చిత్ర సమర్పకులు సోమ విజయప్రకాష్ మాట్లాడుతూ ఇంతవరకు నేను వినని సస్పెన్స్ థ్రిల్లర్ అని అన్నారు.. నిర్మాతల్లో ఒకరైన పల్లి కేశవరావు మాట్లాడుతూ,కొంత విరామం తర్వాత నిర్మాతగా ఈసినిమా చేస్తున్నానని అన్నారు. మంచి టీంతో పనిచేస్తున్నామని తెలిపారు. చిత్రీకరణ పూర్తయేవరకు కంటిన్యూ షెడ్యూల్ ఉంటుందన్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా రొంగల శివశంకర్, గౌటీ హరినాథ్ వ్యవహరిస్తున్నారు.

# కథ వినగానే కొత్త కాన్సెప్ట్ అన్పించింది: బ్రహ్మాజీ

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హస్బెండ్'.. రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం ఈనెల 29న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇందులో నటించిన ప్రముఖ సీనియర్‌నటుడు బ్రహ్మాజీ మీడియాతో మాట్లాడారు. మామూలుగా నేను కొత్తగా చేసే పాత్రలు రావు, ఎందుకంటే రకరకాల పాత్రలు చేసి ఉన్నాను.. కానీ ఇందులోమాత్రం నిజంగానే ఓ కొత్త క్యారెక్టర్ దొరికింది.. ఓల్డ్‌సిటీలోఉండే లాయర్..ఉర్దూ, తెలుగు మిక్స్ చేసి మాట్లాడే ఓ క్యారెక్టర్ .విడాకుల స్పెషలిస్ట్ లాయర్‌గా ఇందులో కన్పిస్తాను.. మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా షూటింగ్ టైంలోనే నిర్మాత అప్పిరెడ్డి ఈ కథ చెప్పారు. ఓ కొత్త దర్శకుడు కథను చెప్పాడు విను అని అన్నారు. సలహా చెప్పండి అని అడిగారు. కాన్సెప్ట్ కొత్తగా అన్పించింది. బాగుందని అన్నాను.. పుష్ప2 షూటింగ్‌లో రాత్రి పూట బన్నీ ఈ ట్రైలర్‌నుచూసి నా దగ్గరకు వచ్చి ప్రశం సించాడు. ఇంట్లో సినిమాల గురించి తక్కువగా



మాట్లాడు కుంటాం.. కానీ సినిమాల గురించి నేనేమీ సలహాలు ఇవ్వను.. అందిరిలా సినిమాలు చేస్తే ఏముంటుంది.. కొత్తగా ప్రయత్నించు అని మాత్రం చెబుతుంటాను.. డిఫరెంట్ పాత్రలు ఎంచుకోమని చెబుతాను.. అదే బెటర్ ఆప్షన్.. సోషల్ మీడియాను ఎంతో సరదాగా తీసుకుంటాను..నేను సీరియస్‌గా తీసుకోను. నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని ప్రయత్నిస్తాను..భీమ్స్ మంచి సంగీతం అందించారు.. మహేష్‌బాబు గుంటూరు కారం, ప్రభాస్ సలార్, బాలయ్యగారి భగవంత్ కేసరి, ఊరి పేరుభైరవ కోన, నాగశౌర్యతో ఓ సినిమా ఇలా చాలానే ఉన్నాయి. ప్రభాస్ సలార్ సినిమాలో కొత్త క్యారెక్టర్ చేస్తున్నాను. రెండో పార్ట్‌లోనూ ఎక్కువగా కన్పిస్తాను.




# 'భోళాశంకర్' ట్రైలర్‌ను రిలీజ్ చేసిన రామ్‌చరణ్

మెగాస్టార్ చిరంజీవి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్' మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రం మెగా మాసీవ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ ఎలిమెంట్‌తో ఆకట్టుకున్న మేకర్స్ గురువారం థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. కోల్‌కతాలోని ఆందోళనకర పరిస్థితుల్లో ఆసక్తికరమైన నోట్‌తో ప్రారంభమైంది. చాలా మంది యువతులు కిడ్నాప్ అవుతారు. వారి పేరెంట్స్, పోలీసులు భయాందోళనలో ఉంటారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కిడ్నాప్‌ల వెనుక ఉన్న సూత్రధారిని పోలీసులు కనుగొనలేకపోయారు.. అపుడు భోళాశంకర్ నేడస్తుడిని పట్టుకోవటానికి అమ్మాయిలను రక్షించటానికి వస్తాడు.. సీరియస్‌గా ప్రారంభమైన కథనం ఒకదాని తర్వాత ఒక ప్రధాన పాత్రల ప్రవేశంతో వినోదాత్మకంగా మారుతుంది.. చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కన్పించి తన మాస్ పవర్‌ను మరోసారి చూపించారు. యాక్షన్‌తోపాటు వినోదాత్మక సన్నివేశాల్లో కూడ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నారు. డిఫరెంట్ సీన్స్‌లో రాజశేఖర్, పవన్‌కల్యాణ్‌లను మెగాస్టార్ అనుకరిస్తూ కన్పించటం ఆసక్తికరంగా ఉంది..తమన్నాభాటియా లాయర్‌గా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా , సుశాంత్ అమె బాయ్‌ఫ్రెండ్‌గా కన్పించారు. అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'పెదకాపు-1' నుంచి 'చనువుగా..' గీతం



దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల తన సినిమాల్లో ప్లజంట్ ట్యూన్‌లు ఉండేలా చూసు కుంటారు.. ఇపుడు ఆయన దర్శ కత్వంలో విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్త వ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం పెదకాపు1లో కూడ బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి.. సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండను అందిం చిన ద్వారకా క్రియే షన్స్ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రానికి మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్‌సింగిల్ ప్రోమోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈపాటను మేకర్స్ విడుదల చేశారు. లీడ్ పెయిర్ ఆకర్షణీయంగా రొమాంటిక్ కెమిస్ట్రీతో ప్రోమో అలరిం చింది.. పూర్తి పాట వారి ప్రేమ కథను ప్రజెంట్ చేసింది. విజువల్స్ చాలా బాగు న్నాయి.. విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ అందంగా కన్పించారు. అణచి వేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది.

# పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజితో హార్న్‌బిల్ స్టూడియోస్ ఎంఒయు



డెట్రాయిట్‌లో ప్రముఖ హార్న్‌బిల్ స్టూడియోస్, పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజి, స్విట్జర్యాండ్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది.ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ఎంఒయుపై సంతకాలు చేశారు.ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌కు చెందిన హార్న్‌బిల్ స్టూడియోస్ రాబోయే సిరీస్‌ల్లో స్విస్ ఎంటర్‌టైన్‌మెంట్ , మల్టీమీడియా మేజర్‌కు ప్రొడక్షన్ పార్టనర్‌గా వ్యహరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పూ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, దివంగత గాయకుడు మైఖేల్ జాక్సన్ కొరియోగ్రాఫర్ క్రిస్‌డీ, హార్న్‌బిల్ స్టూడియోస్ ప్రెసిడెంట్ శరత్ కొత్తపల్లి, ఎండి రవి కొత్తపల్లి, సిఇఒ శ్రీనివాస్‌రాజు, పూ ఎంటర్‌టైన్‌మెంట్ జిఎం ఐజాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వరుణ్‌తేజ్ కొత్త చిత్రం 'మట్కా' ప్రారంభం

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన 14వ చిత్రాన్ని 'పలాస' ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం) డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. ప్రతిష్టాత్మకంగా రూపొందు తున్న ఈచిత్రం ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది. సురేష్‌బాబు, చిత్ర నిర్మాతలు ప్రొసీడింగ్స్ ప్రారంభించేందుకు దర్శకుడికి స్క్రిప్టును అందించారు. తొలి సన్నివేశానికి దర్శకుడు మారుతి కెమెరా స్విచ్చాన్ చేయగా, మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. దిల్‌రాజు గౌరవ దర్శకత్వం వహించారు. టైటిల్ పోస్టర్‌ను హరీశ్ శంకర్ విడుదల చేశారు.. ఈచిత్రానికి మట్కా అనే టైటిల్‌ను పెట్టారు.. మట్కా అనేది ఒకరకమైన జూదం.. 1958-1982 మధ్య జరిగే కథ యావత్ దేశాన్ని కదిలించిన యదార్ధ సంఘటన



ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కథ వైజాగ్ నేపథ్యంలో జరుగుతుందని మేకర్స్ తెలిపారు. 1958 నుంచి 82 వరకు సాగే కథలో వరుణ్‌తేజ్‌ని నాలుగు డిఫరెంట్ గెటప్‌లో చూడబోతున్నారని తెలిపారు. వరుణ్ కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా ఉండే ఈచిత్రం కోసం ఆయన మేకోవర్ అవుతున్నారు. ఈచిత్రంలో నోరాఫతేహి , మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నాను. పాన్‌ఇండియా రేంజ్‌లో నోరా ఫతేహి ఒకప్రత్యేక పాత్రలో అలరించనున్నారు. ఈచిత్రం కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. వరుణ్‌కు ఇది తొలి పాన్‌ఇండియా ప్రాజెక్టు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' ట్రైలర్

యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.ఆగస్టులో ఈచిత్రం విడుదల కానుంది..వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈచిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డ, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. ఈమూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. సాధారణ మధ్యతరగతి యువకుడు



సూర్య ఆకాశంలో ఎగరాలని కలలు కంటాడు. ఆ కలలను సాధిస్తాడు. ఆయువకుడి కోపైలట్ జోసెఫ్ డిసౌజా పాత్రలోగౌతమ్ వాసుదేవ్ నటించారు,. సూర్య పాత్రలో శ్రీసింహా కోడూరి నటిస్తే, తన ప్రేయసి పాత్రలో కావ్యా కళ్యాణ్‌రామ్ నటించింది..ఈచిత్రానికి అకీవా.బి సంగీతం అందిస్తున్నారు.




# 'పేక మేడలు'. టీజర్ లాంచ్

వినోద్ కిషన్, అనూష కృష్ణ జంటగా నీలగిఆరి మామిళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పేక మేడలు'. రాకేశ్ వర్రే తాజాగా కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ ఆయన నిర్మించిన ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు..ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ టీజర్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,




రాకేష్ యాక్టర్‌గా నటిస్తూనే నిర్మాతగా కూడ మారటం ఆనందంగా ఉందన్నారు. మన సంకల్పం గట్టిదైతే ఏదైనా సాధించవచ్చని అనానరు. ఈచిత్రం మంచి విజయం సాధిస్తునందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాకేష్ వర్రే, దర్శకుడు నీలగిరి, వినోద్, హీరోయిన్ అనూష తదితరులు మాట్లాడారు

# 'భయం కేరాఫ్ దెయ్యం'

శ్రీకృష్ణార్జున మూవీ మేకర్స్‌లో మొదటిఆ చిత్రం నిర్మిస్తూ ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్న పెదారికట్ల చేనెబోయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు యాదవ్ సివిఎస్‌ఎం వెంకట రవీందర్‌నాథ్, ఎంఎస్‌ని డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ తొలి చిత్రంగా గ్రామాల్లో మాతంగులుగా జీవిస్తున్న వాళ్లలో ఒక స్త్రీ నిజజీవిత ఆధారంగా ఒక కథను తీసుకుని దానికి కొంచెం హారర్ థ్రిల్లర్ జోడించి 'భయం



కేరాఫ్ దెయ్యం' పేరుతో రెండో షెడ్యూల్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు. ప్రముఖ విలన్ పాత్రధారి సత్యప్రకాష్ ఈచిత్రంలో గుప్తనిధులు తీసే తాంత్రికుడు పాత్రలో నటించారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సివిఎస్‌ఎం రవీంధ్రనాథ్ ఎంఎస్, నిర్మాత పెదారికట్ల చేన్నెబోయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు, ముఖ్యపాత్రధారి రమ్య తదితరులు మాట్లాడారు.

# 'మేక్ ఎ విష్' ఫస్ట్‌లుక్ పోస్టర్

ఎకెఎం ఫిలిమ్స్ పతాకంపై కిరణ్ కస్తూరి నిర్మాతగా, సంధ్య బయిరెడ్డి దర్శకత్వంలో రూపొందు తున్న చిత్రం మేక్ ఎ విష్... ఈచిత్రం సస్పెన్స్ డ్రామాతో ఇది ముగ్గురు స్త్రీల కథ.. వారి ప్రేమ కథలతోపాటు వారి సంబంధాల సమస్యల చుట్టూ తిరుగుతుంది.. కథ మొత్తం వారి జీవితంలోకి చొరబడిన వ్యక్తితో టైమ్‌లైన్‌లో ముందుకు వెనుకకు




తిరుగుతుంది.. ఈచిత్రం వాషింగ్టన్ డిసి, యుఎస్ఎ పరిసరప్రాతంఆల్లో షూటింగ్ జరిగింది. త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసన్నకుమార్, రామసత్య నారా యణ, చిత్ర నిర్మాణ,నిర్వహణగా ఉన్న భవాని శ్రీను చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

# 'వృషభ' ట్రైలర్



వికె మూవీస్ పతాకంపై యుజిఓన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సగర్వ సమర్పణలో అశ్విన్ కామరాజ్ కొప్పల దర్శకత్వంలో ఉమాశంకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం వృషభ... నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి కథను అందించిన ఈచిత్రంలో జీవన్, అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటించారు.. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా ఉందన్నారు. ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ నిర్మాత సంతోషం అధినేత సురేష్ కొండేటి, హీరో కృష్ణ (నటుడు గౌతమ్‌రాజు తనయుడు),హీరో జీవన్, నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి, హీరోయిన్ అలేఖ్య, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజు మాట్లాడారు.

# నిష్ప్రింకల..'స్వతంత్ర ప్రవేశం'



ప్రముఖ కూచిపూడి నర్తకి వెంపడప్ప లక్ష్మి అద్భుతమైన విజయాలు, ప్రయాణాన్ని స్మరించు కోవటానికి సంధ్యా రాజు స్థాపించిన నిష్ప్రింకల డ్యాన్స్ అకాడమీ 'స్వతంత్ర ప్రవేశం' శీర్షికన కార్య క్రమాన్ని నిర్వహించింది.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమం లో పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుచిత్రా ఎల్లా, పద్మశ్రీ అవార్డు గ్రహీత,భరతనాట్య విద్వాంసురాలు లీలా శాంసన్ హాజరయ్యారు.అర్ష విద్యా మందిర్ చైర్, రామ్‌కో సిఎస్‌ఆర్ డైరెక్టర్ నిర్మల రాజా, హైదరాబాద్ యూనివర్సిటీల కూచిపూడి, ఎక్స్‌పోనెంట్ , హెచ్‌ఓడి డాక్టర్‌అనురాధ తడకమల్ల, టెలివిజన్ వ్యాఖ్యాత, నటి,9 నంది అవార్డుల గ్రహీత ఝాన్సీ పాల్గొన్నారు.కాగా సంధ్యారాజు టాలీవుడ్ మూవీ 'నాట్యం' సినిమాతో పేరొందిన విషయం విదితమే.

# వానాకాలం వ్యాధులు.. నివారణ చర్యలు



**అతిసారం/ ద్రవ విరేచనాలు/ బేదులు/ దస్తులు**


- ఆకుకూరలు వండేముందు వాటిని ఉప్పు నీళ్లలో నానబెట్టి శుభ్రంగా కడిగి, వాడాలి. ఎందుచేతనంటే వాటిల్లో పురుగులు, సూక్ష్మమైన బాక్టీరియా, ఎమీబా కలుషితం ఉండవచ్చు.
- వండేటప్పుడు బాగా ఉడకబెట్టాలి ఎందుకంటే ఒకవేళ ఈ బాక్టీరియా కలుషితం ఉన్నప్పుడు అవి దగ్ధమై పోయేలా.
- వంటచేసేవారి పరిశుభ్రత ముఖ్యం. కలుషితాహారం పెట్టకుండా ఉంచకూడదు.
- . చేతిగోళ్ళు కత్తిరించుకోవాలి: గోటి/గోరు అడుగున నల్లటిమట్టి క్రిమిపూరితం.
- ఆహార పదార్థాలమీద దగ్గవద్దు, తుమ్మవద్దు, చెమట బిందువులు పడకూడదు.
- జుట్టు శుభ్రత పాటించాలి. తగు నివారణ చర్య టోపీధరించడం.
- ధూమపానం, మధ్యపానం నిషేధం ఈగలు, దోమలు రోగవాహకాలు. కాబట్టి పరిసరశుభ్రత అవసరం.

**శ్వాస సంబంధమైన వ్యాదులు ...**

జలుబు/రొంప/పడిసెం : తీవ్రజలుబు, రైనోవైరస్ వల్ల సంభవిస్తుంది. జలుబు చేసినవారు దగ్గటం, తుమ్మటం ద్వారా వైరస్‌లు పరిసరం లోనికి విసర్జింపబడుతాయి. ఆరోగ్యవంతుడు ఈ వైరస్ కలుషిత గాలి పీలిస్తే జలుబుకు గురిఅవుతాడు. అంతర్గత కాలం అనగా వైరస్ శరీరంలో చేరి లక్షణాలు కలుగజేసే వ్యవధి కొన్ని గంటల నుండి 1 లేదా 2 రోజులు.

**లక్షణాలు :** ఒళ్లు సలపరింత, దగ్గు, ముసముసలాడుతూ ఉండటం, తల, మెడ ఒళ్ళు నొప్పి, కళ్ళల్లోంచి ముక్కులోనుంచి నీరుకారడం, తుమ్ములు, ముక్కుదిబ్బిడ, గ్రసనిశోథం, గొంతు బొంగురుపోవడం.

వేడి నీళ్లతో ఆవిరి పీల్చడం తులసి, ఆకు నమలటం, కరక్కాయ+సైంధవ లవణం పొడి నోట్లో వేసుకోవడం



వలన విరేచనాలు, జ్వరం బాధలు చూస్తుంటాం.

**చీముర‌క్త విరేచనాలు :** పెద్దపేగులో శోథం కారణంగా పొట్టలో నొప్పివేడి మంట వాపుతో కూడిన అస్వస్థత. బాక్టీరియా వలన సంభవించేది కాబట్టి బాసిలరీ అస్వస్థత అంటారు.

**టైఫాయిడ్ జ్వరం :** కలుషిత ఆహారం, ఫోర్కులు, చేతివేళ్ల, ఈగల, పురీష కలుషితం ద్వారా సంపర్కం వ్యాపనం అవుతుంది. ప్రేగులలో వ్రణములు తేలి, సన్నిపాతం కల్గించే విషజ్వరం. రోగి నాలుకమీద నీరుకావి వర్ణముగల పాకుడు కనిపిస్తుంది. శిరస్సు ఛేదించే నొప్పి ఉంటుంది. గుండె మాంద్యం అనగా నాడివేగం తగ్గడం ఉంటుంది. ప్రేగుల్లో వ్రణములు బద్దలయితే ప్రమాదం-ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. టైఫాయిడ్ సూక్ష్మక్రిములు పురీషంలో ఉంటాయి. దీన్ని వాహకపు దశ అంటారు.

**శోథంతో కూడిన పేగువాపు :**
ఎక్కువ కారం, మసాలా, ఉదాహరణ బిరియానీ, పాసిపోయిన ఆహారం తిన్నందువలన సంభవిస్తుంది. 'మితిహాయి అతిహాని' సూత్రం ప్రకారం మితభోజిగా ఉండాలి. శుచిభోజి ఆరోగ్యప్రదం.

**కలరా (విషూచి మహామారి):** ప్రాణహాని కలిగించు అతిసారం. బియ్యం కడిగిన నీళ్లవలె పురీషం పెక్కుసార్లు వస్తుంది. వాంతులు నిర్జలీకరణం,కండరములు సాగిలబడుట దీని లక్షణాలు. ఒకకాలంలో పెక్కుమందిని పీడించే మారి.



**చికిత్స :** ద్రవాలు సిరద్వారా శరీరంలోకి ఎక్కించుట. ఒఆర్ఎస్ నాటిద్వారా ఇచ్చుట.

**నిత్యజీవితంలో పాటించవలసిన జాగ్రతలు :**

- బయట నుంచి ఇంట్లోకి రాగానే కాళ్ళు, పాదాలు కడుక్కోవాలి.
- చేతులమీద ఎన్నో క్రిములుంటాయి. ప్రతిచర్య ఆచరించేముందు, ఆచరించిన తరవాత చేతులు సబ్బునీళ్లతో శుభ్రంగా కడుగుకొనవలెను.
- పానీపూరి, జివ్వాచాపల్యం: అమ్మేవాడు చేతులు కడుక్కోడు, తినేవాడూ చేతులు కడుక్కోడు.
- పండువలచి తినే విధానం అందరూ చేసేది ఏమిటంటే :
- అరటితొక్కవలచి, అదే చేత్తో పండుతుంపి ఇస్తారు.
- కమలాఫలం తోలు వలచి, అదే చేతులతో తొనలు తీసి ఇస్తారు. పండ్ల తొక్క, తోలు మీద ఈగలు ముసిరి ఉంటాయి, అందువలన క్రిముల సోకుడు సంభవించి ఉంటుంది. కాబట్టి తొక్క, తోలు వలచిన తర్వాత చేతులు కడుక్కని పండుభాగం, తొనలు ముట్టుకొని తినాలి లేదా ఇంకొకరికి ఇవ్వాలి. అరటిపండు తొక్కను పక్కనే పడేయకూడదు: దాని మీద పాదం పడితే జారుదు ప్రమాదం కాబట్టి చెత్తకుండీలో పడేయ్యాలి.
- త్రాగేనీటిని, తినేతిండిని మూతపెట్టి ఉంచాలి. ఫ్రిజ్‌లో కూడా మూత

**ఇన్‌ఫ్లూయన్‌జా, విషపడిసం :** హెచ్ఐఎన్ఐ వైరస్ శోధం : అంతర్గత కాలం: 1 నుండి 3 రోజులు
లక్షణాలు: అకస్మాత్తుగా చలి, వణుకు, జ్వరం దగ్గు, అమిత శక్తిపాతం, ఒళ్ళు నొప్పులు, దయనేచ్ఛ, వాంతులు, అవసాదం, కండరాల తీపు మహామారిగా సంభవిస్తుంది.

పక్షలకు సంబంధించిన ఇన్‌ఫ్లూయాన్‌జా, హెచ్5 ఎన్1 వైరస్ వలన మనిషికి గూడ సంభవిస్తుంది.
వరాహ విషపడిసెం/సూకర విషపడిసెం ఎ(హెచ్ఐఎన్ఐ) వైరస్ ద్వారా సంక్రమిస్తుంది.

**న్యుమోనియా :** ఊపిరితిత్తుల శోథం ఊపిరితిత్తుల ప్రదాహం/శోథం
**ఎ. బాక్టీరియా వలన, బి. వైరస్ వలన**
**ఆయత్తపరచే అంశాలు :** చలిగాలి, తంబాకునమలుట, గుట్కా, పాన్‌మసాలా, చుట్ట, బిడి, సిగరెట్ వాడుక, నశ్యం పనీల్చుట, హుక్కా పీల్చుట, మధ్యపానం, హెచ్ఐవి సంపర్గం, వాతావరణ కాలుష్యం.

**డిఫ్తీరియా:** కంఠవాతం, విషగొంతునొప్పి, పిల్లల్లో బహు తీవ్రమైన అంటువ్యాధి, చలికాలంలో ఎక్కువగా ప్రబలుతుంది.
**లక్షణాలు:** టాన్సిల్స్ మీద, గొంతులో బూడిదరంగు అకుపచ్చపొర కనబడుతుంది.
**దుష్పరిణామములు :** 1. హృదయ కుద్యశోథం.
**నివారణ :..** . శరీరం చలికి బలికాకుండా వెచ్చటి



దుస్తులు ధరించడం.

- పిల్లలకు డిపిటి టీకాలు ఇప్పించడం.
- రోగిని వివిక్తతలో ఉంచటం, ఇతరులను రోగిదగ్గరకు రానీయకుండా జాగ్రత్త తీసుకోవడం.

**చర్మ శోథం...** శీతల ప్రదేశాల్లో బురద, రొచ్చు ఉన్నచోట పనిచేసే కారణంగా శరీర భాగాలు తడికి చలికి గురయ్యై, ముఖ్యంగా పాదాలు పాసిపోతాయి.

**డా. ఒ.ఎ.శర్మ**

# రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయురాలు..

**శ్రావ్యమైన సంగీతానికి రాళ్లైనా కరుగుత యంటారు. పాటలు మనసుకు ఆహ్లాదాన్ని పంచడమే కాదు..పలు అంశాలపై అందరిలో అవగాహనా పెంచుతాయి. అలాంటి ఓ చక్కటి సందేశాత్మక పాటకు కర్త, కర్మ, క్రియ, అన్నీ తానై ప్రధాని మోదీ మన్నన లందుకున్నారు. ఇండియన్ -అమెరికన్ గాయని ఫల్గుణీ షా. ఈ ఏడాదిని ఐక్యరాజ్యసమి ' అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో..**

ప్రధాని కోరిక మేరకు ఆమె తన భర్త గౌరవ్ షాతో కలిసి మిల్లెట్స్‌పై ఓ పాట రాసి పాడారు. ఈ పాటలో మోదీజీ కూడా గీత రచనతోపాటు గాత్ర సహకారాన్నీ అందించడం విశేషం. చిన్నారుల్లో స్ఫూర్తి నింపే పాటలు రాస్తూ, పాడుతూ.. ఇప్పటికే రెండు గ్రామీ పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకున్న ఫల్గుణి.. భారతీయ సంగీత శైలికి ఆధునిక శైలిని జత చేస్తూ ఆల్బమ్స్ రూపొందించడంలో దిట్ట. మరి తాను ప్రధానితో కలిసి రాసి, పాడిన మిల్లెట్స్‌పాట తాజాగా విడుదలైన నేపథ్యంలో ఈ పాటల పూదోట సంగీత ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

**మిల్లెట్స్‌పాట.. ఆలోచన అలా ! ....** వివిధ అంశాలపై సందేశాత్మక పాటలు రాస్తూ, చిన్నారుల్లో స్ఫూర్తి నింపేలా పాటలు పాడుతూ.. సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు ఫల్గుణి. గతేడాది రెండో గ్రామీ అవార్డును అందుకొని.. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్రకెక్కిన ఆమె. తాజాగా మరో సందేశాత్మక పాటతో మన ముందుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆకలి సమస్యను నిర్మూలించేందుకు.. ఐక్యరాజ్య సమితి ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన సంగతి తెలిసిందే? ఈ నేపథ్యంలోనే చిరుధాన్యాల ప్రాముఖ్యం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను బాణీలుగా సమకూర్చుకొని ఓ చక్కటి పాట రాశారు ఫల్గుణి. ఇందులో తన భర్త గౌరవ్‌షాతో పాటు ప్రధాని మోదీ సహకారం కూడా ఉందంటున్నారామె.

గ్రామీ అవార్డు గెలుచుకున్నాక కొన్నాళ్లకు ముంబయి వచ్చాను. అదే సమయంలో ఢిల్లీకి వెళ్లి మోదీజీని కలిశా. అప్పుడు మిల్లెట్స్‌పై ఓ పాట రాయమని ఆయన సూచించారు. ఈ క్రమంలో ఆయన్నీ సహకరించాల్సిందిగా కోరాను. అందుకు మోడిజీ ఒప్పుకోవడంతో నేను మావారు, మోదీజీ ముగ్గుర కలిసి ఈ పాటను రాశాం. ఈ క్రమంలో కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా.అయితే తాజాగా విడుదలైన ఈ పాట కోసం మోదీజీ తన గాత్రాన్ని కూడా అరువిచ్చారు. పాట మధ్యలో ఆయన బాణీలు, గాత్రాన్ని, మీరు వినచ్చు. ప్రస్తుతం హిందీ,ఇంగ్లిష్, ఈ రెండు భాషల్లోనే అందుబాటులో ఉన్న ఈ పాటను త్వరలోనే ఇతర ప్రాంతీయ భాషల్లోకీ అనువదించి.. ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాల ప్రాముఖ్యాన్ని తెలియజేయాలనుకుంటున్నా. అంటూ చెప్పుకొచ్చారు ఫల్గుణి.. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు మోదీ.. ఫల్గుణి దంపతులతో కలిసి ఈ పాటను ఆవిష్కరించారు. ఫల్గుణి సొంతూరు ముంబయి. ఆమె కుటుంబంలో అందరూ సంగీతంలో ప్రవేశం ఉన్న వారే! తన తల్లి, బామ్మ.. ఇద్దరూ సంగీత కళాకారులు కావడం, సోదరుడు తబలా వాయిద్యకారుడు కావడంతో.. వాళ్ల స్ఫూర్తితో ఫల్గుణి కూడా పాటపై ప్రేమ పెంచుకుంది. ఇలా మూడేళ్ల వయసు నుంచే సంగీతంలో ఓనమాలు నేర్చుకోవడం ప్రారంభించిందామె. ఈ క్రమంగానే జైపూర్ ఘరానా సంగీత సంప్రదాయాన్ని ఒంటబట్టించుకుంది. ఇందులో భాగంగానే రోజుకు 16 గంటలు సాధన చేసేది. ఆపై దిగ్గజ సారంగి విద్వాంసుడు ఉస్తాద్ సుల్తాన్ ఖాన్ దగ్గర శిక్షణ తీసుకుంది. బనారసీ స్టైల్ టుమ్రి అనే భారతీయ సంగీత స్వరశైలిలో ఆమె దిట్ట. ఇలా స్వదేశంలో సంగీతాన్ని అవపోసన పట్టిన ఫల్గణి 2000లో అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడింది.

**పిల్లల కోసంప్రత్యేక ఆల్బమ్స్...** 2007లో ఆగ్నేయాసియా జానపదాలతో పాశ్చాత్య సంగీతాన్ని మేళవించి.. తన సొంత పేరుతో సోలో ఆల్బమ్‌ను రూపొందించారు ఫల్గుణి. ఇది అంతర్జాతీయంగా ఆమెకు బోలెంత పేరు తీసుకొచ్చింది. తన సంగీతంతో ఎక్కువగా పిల్లల్లో స్ఫూర్తి నింపేలా ఆల్బమ్స్



రూపొందిస్తుంటారామె. పిల్లలు పాటల రూపంలో చాలా విషయాలు నేర్చుకుంటారు. భాష, జంతువులు, ఆహార పదార్థాలు, వంటకాలు, వివిధ దేశాల సంస్కృతులు-సంప్రదాయాలు, ట్రాఫిక్ సిగ్నల్స్.. ఇవన్నీ వాళ్లకు సరళంగా



అర్థం కావాలంటే అందుకు పాటే వారిధి. దీంతో వాళ్లు అటు సంగీతాన్ని ఎంజాయ్ చేస్తూనే ఇటు వివిధ విషయాల్ని ఒంటబట్టించుకుంటారు. అంటారు ఫల్గుణి. ఆల్బమ్స్‌తో పాటు పలు సంగీత ప్రాజెక్టులు, లైవ్ షోలలో భాగమవుతూ బిజీగా గడిపే ఆమె. 2009లో అప్పటి యూఎస్ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతుల సమక్షంలో ఎఆర్ రెహమాన్‌తో కలిసి సంగీత ప్రదర్శన ఇచ్చారు. రెహమాన్‌ని తన స్ఫూర్తిగా భావించే ఆమె. ఆయనతోనే కలిసి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడం జీవితంలోనే మర్చిపోలేని అనుభూతి అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

**రెండుసార్లు దక్కిన 'గ్రామీ' !...** అంతర్జాతీయంగా సంగీత ప్రతిభకు పట్టం కట్టే ప్రతిష్టాత్మక గ్రామీ పురస్కారం గెలుచుకోవడం సంగీత కళాకారులకు ఓ స్వప్నం లాంటిది. తన అద్భుతమైన గాత్రం, ప్రతిభతో అలాంటి అరుదైన ఘనతను ఒకటి కాదు. రెండుసార్లు సాధించారు. ఫల్గుణి. 2018లో ఫాలూస్ బజార్ పేరుతో ఆమె రూపొందించిన ఆల్బమ్ గ్రామీలో మొదటిసారి పోటీపడింది. తన నాలుగేళ్ల కొడుకు నిషాద్ స్ఫూర్తితో భారతీయ సంప్రదాయాలు, ఇండియన్ నేటివిటీ రంగరించి.. 12 పాటలతో హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ భాషల్లో విడుదల చేసిన ఈ ఆల్బమ్ 2019లో తొలి గ్రామీ పురస్కారం దక్కింది. ఇక గతేడాది. 'ఎ కలర్‌ఫుల్ వరల్డ్' పేరుతో ఆమె రూపొందించిన పిల్లల ఆల్బమ్‌కి గాను (ఉత్తమ పిల్లల మ్యూజిక్ ఆల్బమ్' విభాగంలో రెండో గ్రామీ గెలుచుకున్నారు ఫల్గుణి. ఇలా రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయరాలిగా చరిత్రకెక్కారీ ముంబయి సింగర్. ❑


# చిట్కాలు పిల్లలకూ చెప్పండి..

**టీనేజీ అమ్మాయిలు సౌందర్య పోషణ మీద ఎక్కువగా దృష్టి పెడతారు. చిన్నవాటినే భూతద్దంలో చూస్తుంటారు. ఒత్తిడికి గురవుతారు. ఇలాంటి సమయంలో తల్లి తన అనుభవాలు పంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదుదర్కొందీ, ఏ పరిష్కార మార్గాలను అనుసరించిందీ వివరిస్తే పిల్లలకు సాంత్వన కలుగుతుందంటున్నారు.**



- ఈ వయసులో అమ్మాయిలు ఎక్కువగా మొటిమలు, మెడ వెనుక భాగం నల్లగా మారడం, అవాంఛిత రోమాలు, జుట్టురాలడం వంటి సమస్యలతో బాధ పడుతుంటారు. వాటిని చూసి భయపడుతుంటారు. ఏవేవో క్రీములను, నూనెలు ప్రయత్ని స్తూంటారు. సఫలమైతే పర్లేదు, విఫలమైతే తమలో ఏదో లోపం ఉందని భావిస్తుంటారు. అలాంటి సమయాల్లో తల్లి తనకూ ఇలానే జరిగిందని కొన్ని ఉదాహరణలు చెప్తే వారి మనసు కాస్త కుదుటపడుతుంది.
- వాటిలో కొన్ని వారసత్వంగా, కొన్ని హార్మోన్ల మార్పుల వల్ల వస్తాయని వివరించండి. కొద్ది రోజుల తర్వాత వాటంతట అవే పోతాయని తెలపండి.
- వయసులో ఉన్నప్పుడు మీరు పాటించిన చిట్కాలను వారికీ చెప్పండి. విశ్వాసం కలుగుతుంది.
- పక్కనున్న పిల్లలతో పోల్చుకుంటూ తాము అలా లేమని బాధ పడుతుంటారు. బరువు, ఎత్తు, శరీరాకృతి విషయాల్లో వారికి వారే బాడీ షేమింగ్ చేసుకోకుండా జాగ్రత్త పడండి.
- ఆరోగ్యమైన జీవనశైలిని పరిచయం చేయండి. నీళ్ల, ఆహారం, వ్యాయామం వంటి విషయాల్లో మంచి అలవాట్లు చేయండి. దీనివల్ల మీ బంధం కూడా బలపడుతుంది. సమస్య మరీ తీవ్రంగా ఉంటే నిపుణుల సాయం తీసుకోండి. ❑

## చెలిచిట్కా



క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది.

# వెన్న మురుకులు

**కావలసినవి :**
బియ్యప్పిండి- అరకేజీ, శనగపిండి- పావు కేజీ, వెన్న -పావు కేజి ఉప్పు- 2 టీస్పూన్‌లు లేదా రుచికి తగినంత , జీలకర్రపొడి- టీస్పూన్, వేడినీరు- అరలీటరు, నూనె-అరకేజీ.

**తయారీ :**
- బియ్య పిండి, శనగపిండిని కలిపి జల్లించాలి.
- ఇందులో వెన్న వేసి సమంగా కలిసే వరకు వేళ్లతో మర్దన చేస్తూ కలపాలి.
- ఇప్పుడు ఉప్పు, జీలకర్ర పొడి, ఇందువ వేసి మరోసారి కలపాలి.
- . ఇందులో వేడినీటిని పోసి ముద్దగా కలుపుకోవాలి.



- మురుకుల గొట్టంలో వేసి ఒకసారి వత్తుకుని చూసుకోవాలి.
- .తీగసరిగ్గా పడకుండా మధ్యలో విరిగిపోతుంటే పిండి మీది కొద్దిగా నీటిని చిలకరించి కలుపుకోవాలి.
- . బాణలిలో నూనె వేడి చేసి పిండిని మురుకుల గొట్టంలో వేసుకుని నూనెలోకి వత్తుకోవాలి.
- దోరగా కాలిన తరవాత చిల్లు గరిటెతో తీసుకోవాలి. పిండినంతటినీ ఇలాగే చేసుకోవాలి.
- ఈ మురుకులు రెండు వారాల వరకు తాజాగా ఉంటాయి.

❑

# బ్యాగు మన్నికలో జాగ్రత్తలు

బ్యాగు బాగుండటం అంటే. అందంగానో, ఫ్యాషన్‌గానో ఉండటం కాదు అది మన్నికగా, సౌకర్యంగా ఉండాలి. అందుకోసమే ఈ జాగ్రత్తలు.

- హ్యాండ్‌బ్యాగుల్లో కనిపించిన వస్తువులన్నీ పెట్టి నింపేస్తుంటాం. అవసరమైనప్పుడు చిల్లరో, ఐడి కార్డో చేతికి చిక్కాలంటే బోలెడు కష్టపడాలి. అలాకాకుండా ఉండాలంటే వస్తువులకు ఆర్గనైజర్లు ఉన్నట్లే దీనికి కావాలి. ఇందుకోసం జిప్‌లాక్ కవర్లూ, ట్రాన్స్‌పరెంట్ బ్యాగులూ, చిన్న చిన్న పర్సులు వంటి వాటిని వాడుకో వచ్చు.



- బ్యాగుల్ని ఎన్నిరోజుకోసారి శుభ్రం చేస్తారు. గుర్తొచిన ప్పుడు మాత్రం అని సమాధానం చెప్పకండి. కచ్చితంగా వారానికోసారి సామాన్లన్నింటినీ బయటకు తీసి గాలికి ఆరనివ్వండి. ఒకవేళ మేకప్ సామగ్రి, ఇతరత్రా వస్తువుల తాలూకు మరకలేవైనా పడితే మాత్రం అరకప్పు నీళ్లల్లో చెంచా చొప్పున వంటసోడా, వెనిగర్‌లు తీసుకుని అందులో ముంచిన దూదితో శుభ్రం చేయండి. అప్పుడు క్రిములు చేరవు. దుర్వాసనా రాదు.
- ఒకటికి మించి బ్యాగలున్నప్పుడు కొందరికి వాటిని రోజూ వాడే అవసరం ఉండకపోవచ్చు. ఇలాంటప్పుడు వాటిని అలానే వదిలేయొద్దు. న్యూస్‌పేపర్‌ని ఉండలుగా చుట్టి..అందులో నింపి భద్రపరచండి. అలాకాకుండా ఎక్కువ రోజులు వాడం అన్నప్పుడు ఇలా పెట్టిన బ్యాగుని ఓ కవర్‌లో పెట్టి దాయండి. ❑

# పెదాలు మెరవాలంటే..

**చర్మం తేమను కోల్పవడం వల్ల ఆ ప్రభావం పెదాలపై కూడా పడుతుంది. తద్వారా పెదాలు పొడి బారిపోయి నిర్జీవమైపోతాయి. అలాంటప్పుడు ఈ న్యాచురల్ లిప్ స్క్రబ్స్‌ని ఉపయోగిస్తే పెదాలు తిరిగి మెరుపు సంతరించుకుంటాయి.**



- అర టీస్పూన్ చొప్పున దాల్చిన చెక్క పొడి,తేనె, ఆలివ్ నూనె తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై రాసి మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకొని లిప్ బామ్ రాసుకుంటే సరిపోతుంది.
- రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున కమలాఫలం తొక్కల పొడి, బ్రౌన్ షుగర్ తీసుకొని అందులో కొన్ని చుక్కల బాదం నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో 30 సెకన్లపాటు పెదాలపై మర్దన చేసుకొని కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది.
- తేనె, బ్రౌన్ షుగర్, వీటిని టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల లావెండర్ నూనె కలిపి పెదాలపై రాసుకోవాలి. రెండు నిమిషాల పాటు నెమ్మదిగా మర్దన చేసి ఆపై కడిగేసుకుంటే పెదాలు మృదువుగా మారతాయి.
- జరకగా ఉన్న కాఫీ పొడి, తేనె.. ఈ రెండింటినీ టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై నెమ్మదిగా మర్దన చేసుకొని రెండు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే పొడి బారిన పెదాలు మెరుపును సంతరించుకుంటా. కొన్ని గులాబీ రేకల్లో కొన్ని పచ్చిపాలు పోస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. పెదాలపై కాసేపు మృదువుగా రుద్దుకొని కడిగేసుకుంటే ఇటు పెదాలు తేమను తిరిగి పొందడంతోపాటు అటు మంచి రంగులోకి వస్తాయి. ❑




# వివేకవంతుల విద్యుక్త ధర్మం

ఆధ్యాత్మికం

రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలు చదువుతున్నప్పుడు ఆ గ్రంథ్రాలను రచించిన మహర్షులు కొండల్లో, గుట్టల్లో, గుహల్లో వేల ఏండ్లు తపస్సు చేసి, గడ్డాలు, మీసాలు పెంచి రచించిన వారిని, వారు సర్వజ్ఞులని, మనం వారు చెప్పిన దాన్నంతా గుడ్డిగా నమ్మాలని అనుకోరాదు. భగవంతుడు మనకు ప్రసాదించిన వివేకాన్ని వినియోగించాలి వారికంటే మనం అల్పజ్ఞులమని ఆత్మ న్యూనతా భావానికి లోనుకారాదు. అత్యంత జాగ్రత్తగా ప్రతి వాక్యాన్నీ పరిశీలించి, చాలా మంది, మేము మంచిని గ్రహించి చెడుని విస్మరిస్తాం అని అంటుంటారు. అది కేవలం వారి స్వార్థాన్ని వారు చూసుకోవటమే అవుతుంది. వివేకవంతులు, విద్యా వంతులు అంతటితో తృప్తి పడరాదు. ఎంతో కృషి చేసి వారు గ్రహించిన మంచిని మంచిగా, చెడును చెడుగా, సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా స్పష్టంగా తమ స్వజనులకు, బంధు మిత్రులకు ఎత్తి చూపివారిలో ఆలోచనలను రగుల్కొల్పి వివేకజ్యోతిని వెలిగించాలి. అలా చేయటం ప్రతి విద్యావంతుని, వివేక వంతుని విద్యుక్త ధర్మం అలా చేస్తేనే సంఘంలోని మూఢనమ్మకాలు, మూర్ఖ ఆచారాలు రూపుమాసిపోయేది మామట్టుకు మేం మంచిని గ్రహించి మా జీవితాలను బాగుచేసుకొంటాం, ఇతరులు ఏమైతే మాకేమి? ఇతరుల తలనొప్పి తమకు ఎందుకు? అని మహర్షి దయానందసరస్వతి, వివేకానంద స్వామి లాంటి మహనీయులు అనుకొని ఉండింటే ఈ సమాజం ఎంత హీనస్థితిలో ఉండేదో ఊహించలేము. ఈ మహనీయులు నిస్వార్థత, ప్రేమ, జ్ఞానం, పరోపకార గుణాలు కల్గి ఉండటంలో ఏ పురాతన మహర్షికన్నా తక్కువవారు కారు. వారు అన్ని ముఖ్య గ్రంథాలను విశ్లేషించి అందలి మంచి చెడులను నిర్భయంగా నిర్మొహమాటంగా చాటిచెప్పి అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న జాతిని జాగృత పరిచారు. మనకర్తవ్యమూ అదే. ఆ సత్కార్యాన్ని సక్రమంగా నెరవేర్చుటకు భగవంతుడు మనకు ధైర్యాన్ని జ్ఞానాన్ని పుష్కలంగా ఇచ్చుగాక, ఆయన ఆశీస్సులు సదా మనపై ఉండుగాక.

**- రాచమడుగు శ్రీనివాసులు**



## సిక్స్‌ప్యాక్‌లో అర్జున్ టెండూల్కర్, నెట్టింట వైరల్

**ముంబయి:** సెలబ్రిటీ పిల్లలంటే అందరికీ ఆసక్తే. వాళ్లకు సంబంధించిన చిన్న విషయం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్. ఈ క్రమంలో ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నెట్టింట వైరల్‌గా మారాడు. ముంబయి ఇండియన్స్ తరఫున ఆడాడు. ఈ 23 ఏళ్ల పేసర్ దేవ్‌ధర్ ట్రోఫీలో సౌత్ జోన్ జట్టు తరఫున ఆడుతున్నాడు. తన ఆటను మెరుగుపరుచుకుంటూనే అర్జున్ ఫిట్‌నెస్‌పైనా దృష్టిపెట్టాడు. దీనికోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుతం అర్జున్ చొక్కా లేకుండా సిక్స్ ప్యాక్ ఫొటోను మిర్రర్ సెల్ఫీగా ఇన్‌స్టాలో పంచుకున్నాడు. దీంతో ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, శుభ్‌మన్‌గిల్ కూడా సిక్స్‌ప్యాక్ సంబంధించిన ఫొటోలు గతంలో పంచుకున్నారు. ఇప్పుడు అర్జున్ కూడా వారి అడుగుజాడల్లో సిక్స్‌ప్యాక్‌తో అనుసరిస్తున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

## జొకోవిచ్ తండ్రి సంచలన వ్యాఖ్యలు

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ:** సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ ఈ యేడాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ యేడాది జనవరిలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన జకోవిచ్ 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో మెరిశాడు. అయితే ఇటీవల వింబుల్డన్ ఫైనల్‌లో అల్కారాజ్ చేతిలో అనూహ్యంగా ఓడినప్పటికీ మరిన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ కొల్లే సత్తా జకో విచ్‌కు ఇంకా ఉంది. ఇప్పటికే 23 టైటిల్స్‌తో పురుషుల టెన్నిస్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ఆటగాడిగా జకోవిచ్ చరిత్రకెక్కాడు. ఆగస్టులో యూఎస్ ఓపెన్ జరగనున్న నేపథ్యంలో జకోవిచ్ దానికి సంబంధించిన ప్రిపరేషన్‌ను ఇప్పటికే మొదలు పెట్టాడు. తాజాగా జకోవిచ్ తండ్రి శ్రజన్ జకోవిచ్ అతని కొడుకు రిటైర్మెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వచ్చే యేడాది జకోవిచ్ టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పే అవకాశముందని తెలిపాడు. టెన్నిస్ ఆట అనేది శరీరంగా, మానసికంగా ఎంతో సవాల్‌తో కూడినది. అందుకోసం చాలా కష్టపడాల్సి ఉంటుంది. దాంతో, జీవితంలో ఇతర పనులు చేసేందుకు అతడికి సమయం ఉండడం లేదు. టెన్నిస్ అనేది జకోవిచ్ జీవితంలో ఓ భాగం. అంతేకానీ అదే జీవితం కాదు అని పేర్కొన్నాడు. జకోవిచ్ ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడనే వార్తతో అతడి అభిమానుల్లో ఒకింత ఆందోళన మొదలైంది.

## కోహ్లి డాన్స్ మూమెంట్స్

### షాక్ తిన్న హార్దిక్ పాండ్యా

**ముంబయి:** టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ఇటీవలే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. విండీస్‌తో జరిగిన రెండో టెస్టు ద్వారా 500వ మ్యాచ్ మైలురాయిని అందుకున్న కోహ్లి సెంచరీతో మెరిసి మ్యాచ్‌ను మధురానుభూతిగా మలచుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 76వ శతకం సాధించి మరో రికార్డు నెలకొల్పాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. దాంతో, టీమిండియా టెస్టు సిరీస్‌ను 1,0తో చేజిక్కించుకుంది. అలా టెస్టు సిరీస్ ముగియగానే వన్డే సిరీస్‌కు టీమిండియా సన్నాహకాలు మొదలుపెట్టింది. గురువారం తొలి వన్డే ప్రారంభానికి ముందు నెట్ ప్రాక్టీస్‌లో కోహ్లి చేసిన పనికి నవ్వులు పూయించింది. విషయంలోకి వెళితే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సాధన చేసిన కోహ్లి ఒక బంతికి చక్కటి షాట్ ఆడి తనదైన శైలిలో సంబురాలు చేసుకున్నాడు. మంచి బంతి వేస్తే ఇలా కొట్టావేంటి? అన్నట్టు పాండ్యా చూస్తూంటే కోహ్లి మాత్రం ఈ బంతి బౌండ్రీ దాటడం పక్కా అన్నట్లు డ్యాన్స్ చేశాడు. సాధారణంగా ఫీల్డ్ అంపైర్లు ఫోర్ సిగ్నల్ ఇస్తున్నట్లు తనదైన డ్యాన్సింగ్ స్టైల్లో చేతులు ఊపుతూ విచిత్ర హావభావాలు పలికించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## తొలి వన్డేలో సంజూ శాంసన్‌కు దక్కని చోటు



**బ్రిడ్జిటౌన్:** టీమిండియా సీనియర్ వికెట్‌కీపర్ సంజూ శాంసన్‌కు మరో సారి అన్యాయమే జరిగింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ కేరళ ఆటగాడికి చోటు దక్కలేదు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్‌కే అవకాశం ఇచ్చింది. దాంతో చాలా రోజుల తర్వాత టీమిం డియా పిలుపును అందు కున్న సం జూశాంసన్‌కు మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు టీమిండియా వికెట్ కీపర్‌గా తొలి ఆప్షన్ సంజూశాంసనే దక్కుతుందని, అంతా భావించారు. టాపార్డర్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో రాణించలేడని, సంజూ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం టాప్ 5 బ్యాటర్లలో లెఫ్టాండర్ లోటు ఉంటుందని ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించింది. అలాగే టీ20 నెంబర్ వన్ బ్యాటర్ అయిన సూర్య కుమార్ యాదవ్ కోసం సంజూ శాంసన్‌పై వేటు వేసింది. ఈ నిర్ణయంపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ కావాలనుకున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టి సంజూను ఆడించాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ముంబై క్రికెటర్ల లాబీయింగ్‌తో సంజూ శాంసన్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల కోసం శాంసన్ కెరీర్‌ను నాశనం చేస్తున్నాడని మండిపడుతున్నారు. ఇంత మాత్రానికి అతన్ని జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ అతన్నిజట్టులోకి తీసుకుని ఇలానే బెంచ్‌కే కుర్చోబెట్టారని, ఏదో ఒక మ్యాచ్‌లో ఆడించి పక్కన పెట్టారని గుర్తు చేస్తున్నారు. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని మండిపడుతున్నారు. నెంబర్ 4లో సీనియర్ బ్యాటర్‌గా సంజూశాంసన్ సరిపోయేవాడని, వరల్డ్ కప్‌కు కూడా పరిశీలించాలని సూచిస్తున్నారు. ఈ మ్యాచ్‌తో ముకేష్‌కుమార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా ఉమ్రాన్ మాలిక్ రీఎంట్రీ ఇచ్చాడు. మూడో పేసర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టులోకి రాగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.



## ఒడిఐ డబ్ల్యుసి 2023 : వారిద్దరిపైనే భారత్ ఆధారపడదు

### -శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్

**న్యూఢిల్లీ:** స్వదేశం వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫేవరెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకిదే చివరి వన్డే ప్రపంచకప్ అనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో వారి నుంచి అత్యుత్తమ ఆటతీరు రావడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో ఉంది. వీరిద్దరే కీలకమవుతారని అంతా భావిస్తున్న తరుణంలో శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్ కప్‌లో ఫేవరెట్ జట్లలో టీమిండియా ముందుంటుంది. కేవలం విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉన్నారని అలా చెప్పడం లేదు. వారు కీలక ఆటగాళ్లని తెలుసు. అయితే భారత్ మాత్రం వీరిద్దరిపైనే ఆధారపడి ఉండదని భావిస్తున్నా. ఆ జట్టులో కీలకమైన ఆటగాళ్ల జాబితా పెద్దదే. అందులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్, యశస్వి జైస్వాల్, గిల్ వంటి స్టార్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ మ్యాచ్ విజేతలే. బ్యాటింగ్ విషయానికొస్తే రోహిత్, విరాట్ మీదనే ఆధారపడదు. వీరిద్దరూ రాణిస్తే మాత్రం భారత్ సునాయాసంగా విజయం సాధిస్తుంది. విఫలమైనప్పటికీ యువకులు ఆదుకోగలరు. ఇక గాయం నుంచి కోలుకుని బుమ్రా వరల్డ్ కప్‌లో ఆడటం అంత సులవేం కాదు. అయితే బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ బౌలర్. నిలకడగా రాణించగల ఆటగాడు. అతడు లేకుండానే భారత్ ఏడాదిపాటు ఆడేసింది. ఈసారి మాత్రం బుమ్రాను బరిలోకి దింపాలని యోచిస్తోంది. గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఫిట్‌నెస్ సాధించడానికి ట్రైన్, టీమ్ ఫిజియో విపరీతంగా కష్టపడాలి. అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధిస్తే వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు భారీగా ప్రయోజనం కలుగుతుంది అని చమిందా వ్యాఖ్యానించాడు.




## మెరిసిన ఇషాన్ కిషన్

### తొలి వన్డేలో టీమిండియాదే విజయం

**బ్రిడ్జిటౌన్:** బ్రిడ్జిటౌన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియానే విజయం సాధించింది. తొలుత వెస్టిండీస్‌ను 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా ఆ తర్వాత 22.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది. కెన్సింగ్ టన్ ఓవల్ మైదానంలో టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అర్ధసెంచరీతో మెరిశాడు. కిషన్ 46 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 52 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ విఫలమయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ 19 పరుగులుచేశాడు. హార్దిక్‌పాండ్యా 5 పరుగులు చేసి రనౌట్ కాగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క పరుగుకే ఔటయ్యాడు. రవీంద్రజడేజా , కెప్టెన్ రోహిత్ శర్మ లాంఛనాన్ని పూర్తి చేశారు. రోహిత్ శర్మ రొటీన్‌కు భిన్నంగా ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. రోహిత్ ఇన్నింగ్స్ పాట్‌గా ఫోర్ కొట్టడంతో మ్యాచ్‌పూర్తయింది. విండీస్ బౌలర్లలో గుడాకేశ్ మోతీ 2 వికెట్లు, జేడన్ సీల్స్ 1, యానిక్ కరియా 1 వికెట్ తీశారు. ఈ విజయంతో టీమిండియా మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య రెండో వన్డే జులై 29నబ్రిడ్జ్‌టౌన్‌లోనే జరగనుంది.

## స్విగ్గీ షేర్లు బైబ్యాక్



**ముంబై, జులై 27:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చొప్పించడం ద్వారా ఫుడ్ డెలివరీ బిజినెస్‌ను మరింత వృద్ధిలోకి తీసుకురావాలని స్విగ్గీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నిధుల కొరతతో ఇండియన్ స్టార్టప్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో స్విగ్గీ తీసు కుంటున్న నిర్ణయం ఆసక్తిగా మారింది. తన అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా షేర్లు బైబ్యాక్ చేయాలని స్విగ్గీ భావిస్తోంది. ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఇఎస్ఓపి) కింద జారీచేసిన షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని చూస్తోంది. వీటి విలువ 50 మిలియన్ డాలర్లు ఉంటుందని తెలుస్తోంది. కంపెనీ ఇలా చేయడం ఇది ఐదోసారి కావడం విశేషం. కంపెనీ లిక్విడేషన్ ప్రాక్టీస్‌లో భాగంగా స్విగ్గీ ఇప్పటి వరకు 4 సార్లు ఇఎస్ఓపిలను బై చేసింది. 2018లో స్విగ్గీ తన ఉద్యోగుల నుంచి 4 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసింది. 2020లో 9 మిలియన్ డాలర్లు, 2022లో 23 మిలియన్ డాలర్ల ఇఎస్ఓపిల తిరిగి కొనుగోలు కోసం ఖర్చుచేసింది. ఇక ఎఐ ప్రణాళిక విషయానికి వస్తే న్యూరల్ సెర్చ్ ద్వారా వినియోగదారులకు మరింత చేరువకావడానికి స్విగ్గీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలతో నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ప్లాట్‌ఫారమ్‌లో సిఫార్సులు చేసేలా మార్పులు చేయనుంది. తద్వారా యూజర్స్ వెతుకుతున్న ఐటమ్స్ పొందడం సులభతరం చేయడమే తమ లక్ష్యమని కంపెనీ సిఇఒ తెలిపారు.

## బియ్యం ఎగుమతుల్లో భారత్ నంబర్ వన్

**న్యూఢిల్లీ, జులై 27:** నాన్ బాస్మతీ బియ్యం ఎగుమతు లను నిషేధిస్తూ భారత్ తీసు కున్న నిర్ణ యం ప్రపంచ వ్యాప్తంగా కలకలా నికి దారి తీసింది. అంతర్జాతీ యంగా ఆహార ధరలు పెరుగుతా యన్న ఆందో ళన వ్యక్తమవుతోం ది. నిషేధం గురించి తెలిసిన వెంటనే విదేశాల్లో అనేక మంది బియ్యం బస్తాలను భారీ స్థాయిలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కలకలం రేపుతున్నాయి. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు ఇందులో సగానికిపైగా నాన్



బాస్మతీ బియ్యమే. ఇక 2022లో భారత్ 22.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతిచేసింది. భారత్ తర్వాతి స్థానాల్లో వరుసగా థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్తాన్, అమెరికాలు న్నాయి. గతేడాది థాయ్‌లాండ్ 8.5 మిలియన్ టన్నుల బియ్యం ఎగుమతి చేయగా, వియత్నాం 7.5 మిలియన్ టన్నులు, పాకిస్తాన్ 3.6 మిలియన్ టన్నులు, అమెరికా 2.1 మిలియన్ టన్నుల మేర బియ్యాన్ని ఎగుమతిచేశాయి. మిలిగిన దేశాలన్నీ కలిపి మరో 11.5 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశాయి. గతేడాది భారత్ ఎగుమతుల్లో నాన్ బాస్మతీ తెల్ల బియ్యం వాటా 45శాతం. బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు ఆఫ్రికా దేశాలు భారత్ నుంచి అత్యధికంగా బాస్మతీయేతర బియ్యాన్ని దిగుమతి చేసుకుం టున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి బాస్మతీ బియ్యాన్ని అధికమొత్తంలో దిగుమతి చేసుకున్నాయి. దేశంలో రైతులు తీరుతెన్నులతో ఆధారం పరిస్థితులు నెలకొన్నా యని భారత్ పేర్కొంది. నైరుతి రాకలో ఆలస్యం కారణంగా దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలతో తొలుత ధరలకు రెక్కలొచ్చాయి. ఆ తర్వాత కురుస్తున్న భారీ వర్షాలతో అనేక రాష్ట్రాల్లో వరి పంటకు నష్టం వాటిల్లుతోంది.

## వరుసగా 11వ యేడాది పార్లేకు అరుదైన ఘనత




**న్యూఢిల్లీ, జులై 27:** దేశీయ ఎఫ్ఎంసిజి రం గంలో బిస్కెట్ల తయారీ సంస్థ పార్లే ఇండియా 'అత్యంత ఎక్కువ ఇష్టపడే' ఇన్‌హోమ్ బ్రాండ్‌గా నిలిచిందని ఓ నివేదిక వెల్లడించింది. వరుసగా 11వ యేడాది పార్లే ఈ ఘనతను సాధించడం విశేషం. 2023 యేడాదికి సంబంధించిన నివేదిక ప్రకారం బ్రిటానియా, అమూల్, క్లినిక్ ప్లస్, టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అలాగే నందిని, కోల్గేట్, సర్ఫ్‌ఎక్సెల్, ఆవిన్, సన్‌ఫీస్ట్ బ్రాండ్లు దేశవ్యాప్తంగా ఎక్కువమంది ఎంచుకున్న బ్రాండ్ల జాబితాలో ఉన్నా యి. వినియోగదారులు చేసిన వాస్తవ కొనుగోలు, కేలండర్ యేడాదిలో కొను గోళ్లు చేసిన ఫ్రీక్వెన్సీని బట్టి జాబితాను రూపొందించారు. గత 5 సంవత్సరాలలో ఈ జాబితాలో చేరిన బ్రాండ్ల సంఖ్య 16 నుంచి 28కి పెరిగిం ది. ఫుడ్ అండ్ బేవరేజెస్ విభాగంలో ఎక్కువ బ్రాండ్లు ఉండగా, డైరీ బ్రాండ్లు తక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

## వాణిజ్యం

## రిలయన్స్ రిటైల్‌లో ఖతార్ పెట్టుబడులు!

**ముంబై, జులై 27:** ముఖేష్ అంబానీ నేతృత్వం లోని రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఖతార్‌కు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ముందుకొచ్చింది. కంపెనీలో చిన్న వాటా ను కొనుగోలు చేసేందుకు ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఇప్పటికే చర్చలు జరుపుతోన్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ రిటైల్ ఆదాయం 20శాతం పెరిగి రూ.69,948 కోట్లకు చేరుకున్న విషయం విదితమే. దేశవ్యాప్తంగా 555 స్టోర్లు ప్రారం భించి ఇది రిలయన్స్ సామ్రాజ్యాన్ని పటిష్టంతో కాపాడింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ రిటైల్‌లో




ముఖేష్ అంబానీ షేర్ల విక్రయం పెట్టుబడులను ఆకర్షిస్తుందా అనేది ప్రధాన ప్రశ్న. రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ (ఒ2సి) సెగ్మెంట్ సేల్ పనితీరు కనబరుస్తున్న తరుణంలో ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పెట్టుబడిని ఒ2సికి మళ్లించాలని ముఖేష్ అంబానీ యోచిస్తున్నారు. ఇదే క్రమంలో సౌదీ ఆరామ్‌కో భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. దీనికి తోడు ఇటీవల రిలయన్స్ తన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వ్యాపారాన్ని డీమెర్జ్ చేసింది. అందు బాటులో ఉన్న సమాచారం ప్రకారం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లో సుమారు ఒక బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టవచ్చని తెలుస్తోంది. దీంతో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు పెరగనుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది కిరాణా, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్‌లో రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ కింద అజియో, జియోమార్ట్ మాత్రమే కాకుండా వివిధ దుస్తుల బ్రాండ్లు, సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్లు కూడా ఉన్నాయి.

## నెట్‌వెబ్ టెక్నాలజీ ఐపిఒ భేష్



**ముంబై, జులై 27:** నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా ఐపిఒ గురువారం స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ సమయంలో దూసుకెళ్లింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. బిఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్లు రూ.942.50 వద్ద లిస్ట్ చేయబడ్డాయి. ఎన్ఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్ రూ.947 ధర వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 88.50శాతం ప్రీమియంతో లిస్ట్‌అయ్యాయి. ఐపిఒలో డబ్బు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.442.50 లాభాన్ని పొందారు. విజయవంతంగా లిస్ట్ అయిన ఐపిఒను పరిశీలిస్తే, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఐపిఒ 90.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ కోటా 19.48రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టి ట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 220.69 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. ఐపిఒలో నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 83.,21 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోటా 55.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఒ ప్రారంభం నాటి నుండే గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లకు బలమైన స్పందన లభించింది. లిస్టింగ్ ముందురోజు గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లు రూ.400 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. కంపెనీ ఐపిఒ జులై 17న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. జులై 19న ఐపిఒ ముగిసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారంతో ముగియనున్న జులై సిరీస్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్ కాంట్రాక్టుల గడువు ముగింపు ఇందుకు కారణం. అనుకున్నట్లుగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో అంతర్జా తీయ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్‌ను ఆరం భించాయి. దేశీయ సూచీలు అందుకు అనుగుణంగా లాభాలతో ట్రేడింగ్‌ను ప్రారంభిం చాయి. చివరికి సెన్సెక్స్ 440.38 పాయింట్లు క్షీణించి 66,266.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 118.40 పాయింట్లు క్షీణించి 19,659.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం లో రూపాయివిలువ రూ.81.93 గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టాటా మోటార్స్, భారతి ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి.



## అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల పెంపు

**వాషింగ్టన్, జులై 27:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు మేర పెంచింది. దీంతో ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న ఫెడరల్ ఫండ్స్ రేటు 5.50 శాతా నికి చేరింది. 2001 నుంచి అంటే గత 22 యేళ్లలో వడ్డీరేటు ఈ స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. పెరుగు తున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు 2022 నుంచి అమెరికా ఫెడ్ చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 2022 మార్చి నుంచి ఇప్పటి వరకు రేట్లను 11వ సారి పెంచింది. ఇక ఈ యేడాది వడ్డీరేట్లను మరోసారి కూడా పెంచాల్సి రావొచ్చని ఫెడ్ రిజర్వ్ అధికారులు అంచనా వేస్తున్నారు. కన్ని నెలలుగా ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతుండడం అమెరికా వ్యాపార వర్గాలను, వినియోగదారులను ప్రోత్సాహపరిచే ఉంది. మరోవైపు ఫెడ్



రిజర్వ్ మాత్రం మరో అంచనాతో ఉంది. ద్రవ్యోల్బణ పెరుగుదల కొనసాగుతోందని, అందుకే మరోసారి వడ్డీరేట్ల పెంపు తప్పదని ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.